ఆంధ్రసచిత్రవార
పత్రిక



23-4-65
30 పైసలు



"తేనెమనసులు"లో ఒక దృశ్యం.

తేనెమనసులు


బాబూమూవీస్ వారి
ఈస్ట్‌మన్ కలర్
చిత్రం

నీతినియమాలను, పెంచినవారిని
సమాజాన్ని ఎదిరించడానికి సాహసించినా
ఒక్క ఆడదాని అలుకకు
భయపడి మంచిదారికి
వచ్చాడు ఒకే
నవయువకుడు



తండ్రి ఎదుట
నోరెత్తడానికి
భయపడినా
పీటల మీద పెళ్లి కాలదన్ని
ఒక ఆడపిల్ల బ్రతుకు
అధ్వాన్నం
చెయ్యడానికి
సాహసించాడు
ఒక నవయువకుడు

దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు
నిర్మాత సి. సుందరం
కో-డైరెక్టర్ కె. విశ్వనాథ్
సంగీతం మహదేవన్
పాక్స్‌కో సమర్పణ
శ్రీ ఫిలింస్ విడుదల



NVKR

చెమటకాయలనుండి వెంటనే ఉపశమనము పొందుటకు

జాన్సన్స్
ప్రిక్లీ హీట్
సబ్బు మరియు పౌడరు

జాన్సన్స్ ప్రిక్లీ హీట్ సబ్బు:
రోగ క్రిములను అర్థును. చెమటకాయల వలన కలుగు బాధకు
కారణమైన చర్మముమీది సూక్ష్మ రంధ్రములు మూసుకొని పోవుటను అర్థును.
దీనిని వాడితే మీరు చల్లగా, సౌఖ్యముగా, ఉత్సాహముగా ఉంటారు!

జాన్సన్స్ ప్రిక్లీ హీట్ పౌడరు:
సౌమ్యమైనది. నిశ్చయముగా గుణము కలిగిస్తుంది. తేలికైన సువాసనగలది.
చెమటకాయలనుండి వెంటనే ఉపశమనము కలిగిస్తుంది, ఎండలలో
మీరు చల్లగా, హాయిగా ఉండేలా చేస్తుంది!

ట్రేడ్ మార్క్



జాన్సన్ అండ్ జాన్సన్
ఆఫ్ ఇండియా లిమిటెడ్
30, ఫోర్జెట్ స్ట్రీట్, బొంబాయి-26

JWT-JJ-3701

బాలట్ ఫలితాలు :
అక్కినేని కృతజ్ఞతలు

"నన్ను ఉత్తమ నటునిగా ఎన్నుకున్న పాఠకులకి నా కృతజ్ఞతలు తెలుపాలని అనుకుంటున్నాను. నాకు లభించిన ఈ గౌరవాన్ని నిలబెట్టుకునేందు, ఇంకా ఎన్నో సంవత్సరాలు నా శక్తి కొద్ది కృషి చెయ్యగలనని హామీగా ఇస్తున్నాను . వారు చూపిన వాత్సల్యానికి పాఠకులందరికీ మళ్ళీ నా ధన్యవాదాలు "

అక్కినేని నాగేశ్వరరావు,
(హైదరాబాదు)

కథలు

శ్రీ 'రాంబాబు' 9—4—65 పత్రికలో వర్ణించిన 'విజ్ఞుడు' వంటి విజ్ఞులు మన ప్రజానీకంలో కనీసం నూటికి 10 మంది ఉంటారు నా లెక్కల ప్రకారం అట్టివాళ్ల శాతం చదువుకున్న వాళ్లలో ఎక్కువగా ఉంటుంది—20 వరకూ ఆడవాళ్ళలోకంటే మగవాళ్లలో ఎక్కువ లావుపాటి వాళ్లలోకంటే సన్న శరీరాల్తో, ఎక్కువ పల్లెటూళ్లలోకంటే

అట్టి వాణ్ణి గురించే వర్ణిస్తూ అబ్రహాం లింకన్ అన్నాడు "అతను బహు చిన్న విషయాన్ని అత్యధికమైన మాటల్తో, వర్ణించి చెప్పగలడు" అని ఆమధ్య మహావీర్ త్యాగి అన్నాడు "నీకున్న భావాలన్నీ పైవాళ్ల కిచ్చేసి, వాళ్ల దగ్గర తిరిగి ఏమీ పుచ్చుకోకపోతే నీవద్ద కొన్నాళ్లకి మైనస్ బాలన్స్ ఆఫ్ ఐడియాస్ ఉంటుంది" అని

నాకు ఇటువంటి విజ్ఞులని 4 గురిని తెలును ఒకతను మనుష్యులందరూ అందవిహీనులని ఋజువు చెయ్యగలడు 2 వ వాడు 2 × 2=5 అని ప్రూవ్ చెయ్యగలడు 3 వ వాడు నన్నయ భారతాన్ని ఆంగ్లీకరించి మన భాషకి బహు నష్టం చేకూర్చేడని ఈజీగా తేల్చెయ్యగలడు. 4 వ వాడు దేవుడు లేడని మొదట మన చేత ఒప్పించి, మళ్ళీ మన చేతే దేవుడున్నాడని చెప్పించగలడు అయితే ఈ 4 గురిలో ఏ ఒక్కరయినా మాట్లాడుతున్నప్పుడు మనం మవునంగా ఉండాలి ఈ 4 గురూ ఒకేసారి కలిసినప్పుడు (సరియైన జవాబు చెప్పిన వారికి పారితోషిక మివ్వబడును)

బైబిల్‌లో ఇటువంటి శుష్కవాదనలన్నీ 'ఫిల్తీ రాగ్స్' అన్నాడు శంకరాచార్యులు, 'నహి నహి రక్షతి డుక్రుం కరణే' అంటే

అసలు ఈ అతివాదన థైరాయిడ్ గ్రంధి మానవ శరీరంలో అతిగా పని చేసినప్పుడు కలిగే జబ్బు అని ఒక డాక్టర్ ఉవాచ

ఇంతకీ నే నెవరో గ్రహించేరా, పాఠక మహాశయులారా?

'నడిమింటి' (నాగపట్నం)

పన్నులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయేతర భూములపై పన్ను విధించుతూ 1963 లో ఒక శాసనం చేసింది ఇది ఏవిధంగానూ సబబైనది కాదు అసలు గ్రామ కంఠంలో ఉన్న ఇండ్లకు రెవిన్యూ పన్ను విధింపకూడదని ఇదివరలో శాసనం అమలులో ఉండి, ఆ తరువాత హాల్దేరులో జరిగిన ఆంధ్ర శాసన సభా సమావేశంలో గ్రామ కంఠాన్ని ఆనుకొని ఉన్న భూములమీద పన్ను వేయకూడదని

ఉత్తరాలు

ప్రభుత్వాన్ని కోరుతూ అనధికార తీర్మానం ప్యాసు అయింది అందుపై ప్రభుత్వం హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత ఒక జి వో జారీ చేశారు వీటన్నింటికి వ్యతిరేకంగా 1961 లోనే ఈ శాసనం తేవలెనని ఆశించి శాసనసభ రద్దు కావడంతో ఆగిపోయింది అటు తర్వాత 1963 లో ఈ శాసనం చేయబడింది దీనిని ఈ సంవత్సరం నుండి అమలు జరుపుటకు మదింపు చేస్తున్నారు

ఈ శాసనాన్ని అనుసరించి వ్యవసాయేతర పనులకుపయోగించే భూములపై పన్ను విధించుటకు నిశ్చయింపబడింది 1. వ్యవసాయభూమి, 2 వ్యాపారానికి వాడే భూమి. 3 పరిశ్రమలకు వాడే భూమి ఈ పన్ను వసూలుచేసిన భూములపై భూమి శిస్తు కాని, గ్రౌండు రెంటు ఇతర రెవిన్యూ పన్నులు ఏవీ వసూలు చేయకూడదు ఇతర రెవిన్యూ శిస్తులకన్నా ఈ వ్యవసాయేతర పన్ను మదింపు తక్కువగా ఉంటే భూములపై ఇదివరకున్న భూమి శిస్తు లేక గ్రౌండు రెంటు వగైరాలు వసూలు చేయబడుతవి ఈ పన్ను మానివేయబడుతుంది

ఈ పన్ను మదింపు రెవిన్యూ ఇన్‌స్పెక్టరు చేస్తాడు అందుపై 30 రోజులలోగా తహసీలు దారుకు ఒక రూపాయి కాపీ స్టాంపుతో అప్పీలు చేసుకోవచ్చు రివిన్యూ డివిజనల్ ఆఫీసరు తనకై తాను స్వయంగా గాని, అప్పీలుపై గాని ఈ మదింపును పునరాలోచన చేయవచ్చు ఎవరు నష్టపడతారో వారికి తెలియజేసే వారికి తమ వాదనను చెప్పుకొనుటకు అవకాశం కలిగించిన తర్వాతనే అమలుకు వస్తుంది ఏ సందర్భంలో నైనా ఈ వ్యవసాయేతర పన్నుకు రిమిషన్ ఇవ్వవచ్చు ఈ పన్నును భూమిశిస్తు వసూలు చట్టం ప్రకారం వసూలు చేయవచ్చును హైదరాబాద్ కార్పొరేషన్‌లోను రివిన్యూ లెక్కలలో గ్రామంగా పరిగణింపబడిన అన్ని స్థానిక ప్రాంతాలలోను ఈ శాసనము అమలు జరుపబడుతుంది

ఈ శాసనం క్రింద చదరపు గజానికి ఎన్ని పైసలు వసూలు చేయవలెనో ఆ పన్నుల రేట్ను ఈవిధంగా నిర్ణయించెంరు వ్యవసాయేతర పన్నులలో గృహాలు, నివాసాలు కూడా ఉన్నవి ఒక్క గడ్డివాము, గొడ్ల కొట్టాలు మాత్రం మినహాయింపబడినవి

పన్ను మదింపు

స్థానిక ప్రాంతం	పరిశ్రమ	వ్యాపారం	వ్యవసాయేతర
10,000ల జనాభాకు	2	—	
10,000 మించిన 15,000 మించని	2	1	—
15,000 మించిన 50,000 మించని	2	2	½
2 లక్షలకు మించని	3	3	1
2 లక్షలకు మించిన	4	4	1

ఈ టేబిల్ను ప్రకారంగా జరుగవలెనంటే అసలు భూమిని నిర్ణయించేటప్పుడు పన్ను విధించేటప్పుడు ఆ ప్రాంతం జనాభా ఎంత ఉంది అనేది ప్రథమంగా యోచన చేయవలసి ఉంది 10 వేలు జనాభా గల గ్రామాలకు లేక పట్నణాలకు పరిశ్రమలపై తప అసలు పన్నే లేదు అది పరిశ్రమలకు చదరపు గజానికి రెండు పైసలు. అదే పద్ధతిగా అన్ని పట్టణాల విషయంలో ప్రథమంగా ఆలోచించాలి 50,000 జనాభాగల బస్తీలకు ఏ లెక్క క్రింద కూడా చదరపు గజానికి ఒక పైసాకు మించకూడదు పరిశ్రమలకు, వ్యాపారాలకు నాలుగు పైసలు మించకూడదు ఈ పన్ను విధించితే 3 వ సెక్షను ప్రకారం మరో పన్ను వేయకూడదు ఇప్పటికే రెవిన్యూ పన్నులు అధికంగా ఉంటే అవి వసూలు చేయవలసిందే కాని, అదీ, ఇదీ వసూలు చేయడం తగదు ఇప్పుడిప్పుడే అధికారులు గ్రామాలలో, పట్టణాలలో ప్రజానీకానికి నోటీసులు యిచ్చి భయంకొల్పి తారుమారు చేస్తామని బెదిరిస్తున్నట్లు తెలుస్తున్నది అందువలన ఈ నిబంధనలు, రేట్లు అపీలు అవకాశాలు తెలుసుకొని తమరు చెల్లించవలసిన దానికన్నా అదనంగా మదింపు జరుగుతే యిప్పటి కిప్పుడే తగు జాగ్రత్తలుపడి అప్పీళ్లచేసి సబబగు రేట్లపై నిర్ణయాలు తీసికో గోరుతున్నాను

వావిలాల గోపాలకృష్ణయ్య ఎం ఎల్ ఎ,(సత్తెనపల్లి) ★



నా కాలికి ఎంతబలం ఉందో తెలుసా!
కేరళలో వామపక్ష కమ్యూనిస్టులు
తిరుగుబాటు బెదిరింపులు
నేను ఓ పెద్ద అబద్ధాన్ని తెలేకుండా ప్రచారం చేశాము కదా. అది ఎలా సమసి పోయింది?
పచ్చి అబద్ధాలు
మురార్జీ
లోక్‌సభలో వాదనలు
ఆడించే చెయ్యి చాలా బలమైనది
అబ్దుల్లా ప్రతిభ
ఎక్కడ౦త పోతుందో!

కాంగ్రెసులో క్రమశిక్షణారాహిత్యం!

న్యూ ఢిల్లీ లేఖ!

ఎన్నికలు త్వరగా దగ్గర పడుతున్నాయి. కాంగ్రెసులో అనైక్యత త్వరత్వరగా పెరిగిపోతున్నది. ఒకదశలో బ్రిటిష్‌వారిని సైతం వణికించి, గజగజ లాడించిన కాంగ్రెసు సంస్థ ఈనాడు క్రమశిక్షణా రాహిత్యానికి, ముఠా రాజకీయాలకు మారుపేరయి కూర్చున్నది. అయినప్పటికీ, దేశం కాంగ్రెసువైపే మొగ్గుతున్నది. ఎటొచ్చీ, సంస్థ పట్ల అనురాగంగాని, ఆదరణగాని లేనిది కాంగ్రెసు వాదులకే!

ఈ వ్యాధి ఇప్పటిదికాదు పదవులకు వ్యక్తుల ప్రాముఖ్యతకు బదులు వ్యక్తులకు పదవుల ప్రాముఖ్యత హెచ్చటమే దీనికి మూల కారణం అందువల్లనే కాబోలు, సంతోషంతో పదవీ విరమణ చేసే కాంగ్రెసు నాయకులు ఒక్కరైనా కనిపించరు మనకు ఒకప్పుడు 'సంఘంలో' పెద్దలుగా చలామణీ అయిన కొందరు ఈనాడు నామమాత్రంగానయినా కనిపించరు బలవంతాన బయటికి పంపివేయటమో, లేదా పరువు ప్రతిష్ఠలు గంగపాలు చేయటంవల్లనో, చాలామంది పదవులకు వెలుపలనున్నారు అందువల్లనే ఇంటికిపోయే ముందైనా కాస్త 'మంచి' అనిపించుకొనే నాయకులు భవిష్యత్తులోనైనా రావాలి

ఈ అంశాన్ని విపులీకరించాలంటే, డాక్టర్ కైలాస్‌నాథ్ కట్జూ ఉదాహరణ చాలు వయసు ముదిరినా, ఆరోగ్యం మందగించినా ఇంకా పదవుల నీడనే జీవయాత్ర సాగించాలని కట్జూ తహతహలాడుతున్నారు కీర్తిశేషులు జవహర్‌లాల్ నెహ్రూ కూడా అంతే తొలినుంచి తన బరువు భారాల్లో కొంత గాకపోయినా కొంతవరకు అయినా తన సహచరులకు ఆయన అప్పగించి ఉంటే శ్రీ నెహ్రూ మరికొంత కాలం జీవించేవారు ప్రతిదానికీ బాధ్యతను నెత్తిన వేసికోవటం వల్లనే శ్రీ నెహ్రూ ఆరోగ్యం సగం క్షీణించిపోయింది

మన కాంగ్రెసువాదులందరూ విచిత్రమైన తత్వం కలిగినవారు ఎవరికి వారే గొప్ప తనంతటి మహావ్యక్తి లేకపోతే ఈ సంస్థ ఏమవుతుందోనని ఆత్మవంచన చేసికొనేవారు కొందరు వీరికితోడు "ఏదో ఆ బతికిన నాలుగు నాళ్ళు అధికారాలలో జీవిద్దాం" అనుకునేవారు మరికొందరు ఇక కాంగ్రెస్ సంస్థలో కొత్తనీరు, కొత్త వాతావరణం ఎలా ప్రవేశిస్తుంది?

ఇది ఒక వైపు కథ మాత్రమే ప్లేటు రెండో వైపు త్రిప్పితే ఉత్తరప్రదేశ్, పంజాబ్‌లాంటి రాష్ట్రాలు కనిపిస్తాయి ముఖ్యంగా కాంగ్రెసు విశేషంగా గౌరవింపబడే రోజుల్లోనే ఉత్తరప్రదేశ్‌లో పండిట్ పంత్ వర్గం అనీ, రఫీ కిద్వాయ్ పార్టీ అనీ రెండు ఉండేవి కేవలం ఇవి పేరుకు పార్టీలే.

52 వ పేజీ చూడండి



శ్రీ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు
27-వ పుణ్యవర్థంతి :
చైత్ర శుద్ధ ద్వాదశీ సోమవారం 12-4-65.

హవాయి: అలోహా!...

ఇ. కె. దుర్గ

[చక్కెర హవాయి ముఖ్య పరిశ్రమలలో ఒకటి, అని ఈ వ్యాస రచయిత్రి వ్రాశారు. ఇందులో ఒక రకమయిన 'న్యాయం' లేకపోలేదు! చాలా కాలం క్రితం ఆస్ట్రిలాయిడ్ అనే తెగ మనుష్యులు మధ్యధరా సముద్ర ప్రాంతాల దగ్గర నుంచి భారతదేశం మీదుగా ఆగ్నేయ ఆసియా ప్రాంతాలకీ, అక్కడినుంచి పసిఫిక్ సముద్ర ద్వీపాలకీ వలస వెళ్లారని చరిత్రకారులు చెప్తారు; భారతదేశం 'నాగరికత' మీద ఈ తెగవారి ప్రభావం చాలా ఉండెట. చక్కెర తయారు చెయ్యటం, వరి పండించటం, వస్త్రాలు నెయ్యటం- ఇటువంటి విద్యలు కాక హైందవ మతంలోని ఎన్నో అంశాలకి వీరే కారకులుట! దశావతారాలలో తాబేటి అవతారం, పూజలలో పసుపు కుంకుమల వాడకం, కొన్ని నక్షత్రాలని ప్రత్యేకంగా చూడటం, ఎన్నో పురాణ కథల వస్తువులు—ఇవన్నీ ఈ ఆస్ట్రిలాయిడ్ వారి ఊహాలనుంచి పుట్టినవేనని కొందరు పండితుల నమ్మకం.

హవాయిలో పువ్వుకి 'పూ' అంటారు, మాల కి 'లై' (అరవంలో 'మాలై'ని సగం కోసేస్తే!) అంటారు ఫ్రాయిడ్ ప్రచారంలోకి తెచ్చిన 'టాబూ' (మన 'తప్పు') ఈ ప్రాంతాలలోని మాటే! ఇక్కడి ద్వీపాల మనుష్యులని పాలినేషియన్లు, మైక్రోనేషియన్లు అంటారు. వీరంతా ఆస్ట్రిలాయిడ్ తెగలకి చెందినవారేట- అందుకనే పంచదార పరిశ్రమ బాగుపడిందేమో!]



హవాయి అమెరికన్ రాష్ట్రాలలో ఒకటయినప్పుడు అక్కడి అమ్మాయిలు కొందరు 'హులా' డాన్సు చేస్తున్నప్పటి దృశ్యం.

అమెరికాలో ప్రకృతిసిద్ధంగా అందమైన ఫ్లోరిడా, కాలిఫోర్నియాలలాగానే హవాయి కూడా చెప్పుకో వలసిన రాష్ట్రం కాలిఫోర్నియాకి పడమటి వైపున, పసిఫిక్ మహాసముద్రంలో రెండువేల మైళ్ల దూరంలో ఉన్న ఎనిమిది దీవులని హవాయి దీవులంటారు ఇది 1959 - సంవత్సరంలో అమెరికాలో కలిసిన 50 వ రాష్ట్రం ఇది చాల చిన్న రాష్ట్రం దీని రాజధాని 'హొనొలూలూ' జనాభా $6\frac{1}{2}$ లక్షలు హవాయి అన్నపేరు అక్కడ ఉన్న 'పోలినేషియన్' తెగవారి భాషనుండి వచ్చింది దీనిని అలోహా రాష్ట్రం అని కూడా పిలుస్తారు అలోహా అంటే హవాయన్ భాషలో స్వాగతం (లేక వీడ్కోలు) అని అర్థం ఈ దేశంలో ప్రతి రాష్ట్రానికి ఒక పువ్వు గుర్తుగా ఉంటుంది హవాయికి మందార పువ్వు

ఇక్కడ శీతోష్ణస్థితి చాలా బాగుంటుంది ఎప్పుడూ 80 డిగ్రీలపైన ఉండదు వర్షం రోజూ జల్లులుగా పడుతూ ఆగుతూ ఉంటుంది ఇంద్రధనస్సు కనపడని రోజే లేదు ఇక్కడి ఫుట్‌బాల్ టీమ్‌ని 'రెయిన్‌బోస్' అంటారు నిత్యం వసంత ఋతువు లాగానే ఉంటుంది ఎప్పుడూ పచ్చనిచెట్లు పూలతో, పండ్లతో నిండి ఉంటాయి ఇక్కడ మన దేశంలో దొరికే పూలు, పళ్లు, కూరలు అన్నీ ఉంటాయి అనేక రంగులలో మందార, దేవగన్నేరు, మామూలు గన్నేరు విశేషంగా ఉంటాయి అనాస, కొబ్బరి, బొప్పాయి, మామిడి చాల ఎక్కువ మల్లె పూలు, చింతకాయ, ములక్కాడలు కూడా ఉన్నాయి ఇవి అమెరికాలో ఇంకెక్కడా లేవు. అనాస, చెఱుకు పంటలవల్ల హవాయికి చాలా ఆదాయం వస్తుంది ప్రతి ఇంటిముందర చక్కని తోటలుంటాయి ఇక్కడ ఇన్ని చెట్లు ఉన్నా ఒక్క పాము కూడా చూడము పూలని చక్కగా దండలుగా కట్టి క్రొత్తగా వచ్చిన వారికి స్వాగతం (లేక వీడ్కోలు) చెప్తూ, సభలలోను, ఈ దండలను వేస్తారు హొనొలూలూ విమానాశ్రయంలో గాని, ఓడరేవులో గాని ఎవరైనా దిగగానే హవాయి దుస్తులలో ఉన్న అమ్మాయిలు వచ్చి వారి మెడలో పూలదండ వేసి, అనాసపండ్ల రసం యిచ్చి, బుగ్గ మీద ముద్దుపెట్టుకుంటారు ఇలాగే ఇక్కడి నుండి వెళ్లేటప్పుడు కూడా చేస్తారు ఇది ఒక ఆచారం ఇక్కడ చాలా అగ్నిపర్వతాలున్నాయి. హొనొలూలూలో ఉన్న 'డైమండ్‌హెడ్' అనేది చాలా రోజుల క్రితం 'లావా' తో ఉండేదిట 'హవాయ్' అనే దీవిలో ఇవి చాల ఎక్కువ. లావాలు ప్రవహిస్తున్నప్పుడు చూడ్డానికి చాల మంది వెళ్తుంటారు

ఇక్కడ ప్రజలు అనేక తెగలకి చెందినవారు. ముఖ్యంగా పోలినేషియనులు, ఆసియానుండి వచ్చిన వివిధ దేశస్థులు. భారతదేశంనుండి కొంత

మంది వలసవచ్చి స్థిరపడ్డారని కూడా అంటారు. మాటికి డెబ్భయిఐదుమంది ఆసియావారే యూరోపియన్‌లను 'హవులి' లు అని అంటారు కాని వీరందరు, చాలవరకు అమెరికన్ పౌరులే వీరి సంస్కృతి, నాగరికతలలో అన్ని దేశాల ప్రభావం కన్పిస్తుంది ఇళ్ళు కట్టడంలో జపానువారి పద్ధతి, అలాగే చైనావారి బిగువైన గౌనులు, వారి భోజనం, హవాయనుల దుస్తులు, భాష, తక్కిన అమెరికనుల అలవాట్లు అన్ని కలిసి ఉంటాయి.

హవాయిలో ఎనిమిది దీవులున్నాయి. ఒక దీవి నుండి ఇంకొక దీవికి విమానంమీద వెళ్తుంటారు ఈ దీవులలో 'హవాయి' అనే దీవిని 'పెద్ద దీవి' అని కూడ అంటారు 'ఒవాహొ' అనే దీవిలోనే హొనోలులూ ఉంది చాలావరకు జనాభా ఇక్కడ ఉంది. హొనోలులూ పెద్ద టూరిస్ట్ సెంటర్. అన్ని కాలాలలోనూ యాత్రికులు వస్తూనే ఉంటారు. ఇక్కడ వోడరేవు చాల పెద్దది రెండవ ప్రపంచ యుద్ధంలో ప్రముఖస్థానం వహించిన 'పెరల్ హార్బరు' ఇక్కడకు 10 మైళ్ళలో ఉంది ఈ నగరంలోనే హవాయి యూనివర్సిటీ ఉంది ఈ యూనివర్సిటీలో 1960 లో అమెరికన్ ప్రభుత్వంవారు 'ఈస్ట్ వెస్ట్ సెంటర్' అనే సంస్థని ప్రారంభించేరు ఈ సంస్థద్వారా అమెరికా, ఆసియాలు పరస్పరం తమ సంస్కృతిని పెంపొందించుకోవాలని ఆశయం ఆసియాలో అనేక దేశాల నుండి విద్యార్థులు స్కాలర్‌షిప్ మీద వచ్చి, యూనివర్సిటీ ఆవరణలో ఉన్న హాస్టల్సులో అమెరికన్‌లతో కలిసి ఉండి చదువుకుంటున్నారు హవాయి అన్నివిధాలుగా తగిన ప్రదేశంగా చెప్పవచ్చును. ఒవాహో దగ్గరలో చాల పగడాల దిబ్బలున్నాయి.

హవాయి దీవులలో చిన్నదైనది నిహాహు పూర్వం హవాయిని పాలించిన రాజవంశస్థులు ఇప్పటికీ అక్కడ ఉన్నారు అక్కడకు ఇతరులు ఎవ్వరూ వెళ్లకూడదట వాళ్ళు బైటకు రారు. హవాయను భాష మాట్లాడుతారు ఇప్పటి నాగరికత ఏమీ అక్కడ లేదు. పోలీసులుండరు వాళ్ళ ముఖ్య వృత్తి పశువులని పెంచడం నీటికోసం వర్షంమీద, చిన్నచిన్న కోనేళ్లమీద ఆధారపడతారు ఆధునిక ప్రపంచంయొక్క ప్రభావం పడకుండా హవాయనుల నాగరికత, సంస్కృతి నిలబెట్టుకోవాలని వాళ్ల ఆశయంట

హవాయిలో అమెరికాలో జరిపే పండుగలు, ఉత్సవాలే కాకుండా 'లెయ్ డే' (లెయ్ అంటే పూలదండ), 'కమేహమే హాడే (కమేకమేహ అనువారి వంశస్థులు పూర్వం హవాయిని పాలించేవారు) చైనా, జపాను దేశపు పండుగలు, బుద్ధుని పుట్టినరోజు మొదలైనవి చాలా ఆర్భాటంగా జరుపుతారు హొనోలులూ లోని 'వైకికీ' బీచ్ చాలా బాగుంటుంది ఈతకి, సర్ఫింగ్‌కి చాలా తగినది అన్ని రోజులలో జనంతో నిండి ఉంటుంది. హవాయిలో ఉన్న ఆకర్షణలలో హులాడ్యాన్స్ ఒకటి చెట్ల ఆకులతో చేసిన హులా పరికిణీ కట్టుకొని, తలలో, మెడలో పూలతో, అక్కడి ప్రత్యేకమైన వాద్యముల సహాయంతో ఈ డ్యాన్స్ చేస్తారు. వారి సంగీతం మన సంగీతంతో కొంచెం కలుస్తుంది ప్రకృతిలాగనే ఆ సంగీతం కూడా మనస్సుకి ఎంతో హాయిగా ఉంటుంది. పూర్వం పళ్ళు, పంది మాంసాన్ని భూమిని తవ్వి, అందులో దాన్ని పెట్టి, మట్టి, రాళ్ళతో కప్పి, కాల్చి తినేవారుట. దానిని లువావు అంటారు ఇప్పుడు కూడా ఒక్కొక్కప్పుడు పది మంది కలిసి సరదాగా ఈ రకంగా వండుకొని తింటూంటారు ఇలాగ వారి ఆచార వ్యవహారాలు, భోజనపు పద్ధతులు మనకు కనపడుతూనే ఉంటాయి ముఖ్యంగా ఇక్కడకు వచ్చే టూరిస్టులు చూసేందుకు ప్రత్యేక స్థలాలలో వారి దుస్తులు, పనిముట్లు, ఆభరణాలు, ఇళ్ళు, సంగీత నృత్యములు, ఇంకా వారి సంస్కృతి, నాగరికతలకు సంబంధించినవి ఎన్నో ప్రదర్శింపబడుతాయి

ఇది కూడా అమెరికాలో ఒక రాష్ట్రం కనుక అందరిలాగానే ఇక్కడివాళ్లు అన్ని రకాల సౌకర్యాలు అనుభవిస్తున్నారు విద్యా విధానం మామూలే అందరూ ఇంగ్లీషు మాట్లాడుతారు చాలవరకు అందరు పాశ్చాత్య దుస్తులే వేసుకుంటారు. భోజనం, సంఘం కట్టుబాట్లు, అతిథి సత్కారాలు మొదలయినవి మామూలే కాని అప్పుడప్పుడు హవాయనుల ప్రత్యేకత కన్పిస్తూనే ఉంటుంది హవాయను స్త్రీలు వేసి కొని వాడుగయిన ఫ్రాకులాంటి దానిని 'మూమూ' అంటారు ఆ మూమూ వేసికొని, చెవిలో, మెడలో పూలు పెట్టుకొన్న అమ్మాయిలని యూనివర్సిటీలో మనం చూస్తాం వాళ్ళు మాట్లాడే ఇంగ్లీషులో హవాయను పదాలు దొర్లుతూ ఉంటాయి (హవాయను భాషలో పది అక్షరాలున్నాయి దానికి లిపి లేదు ఇప్పుడు దానిని మాట్లాడేవారు కొన్ని వందలు మాత్రం ఉంటారు.) అలోహా, లనాయ్ (పోర్టికో) లెయ్ లాంటివి పువలానీ (పువ్ అంటే పువ్వు, లానీ అంటే స్వర్గం) లెయ్‌లానీ అనే పేర్లు వినపడతాయి ఇలాగ పాత కొత్తలు, వివిధ రకాల సంస్కృతి, నాగరికతలు హవాయికి ప్రత్యేక అందం ఇచ్చాయి టూరిస్టుల కోసం హోటళ్ళు, ఇంకా అనేక రకాలయిన ఆధునికమైన ఏర్పాట్లవల్ల హవాయికి గల ప్రకృతి సౌందర్యం ఇంతవరకు మరుగుపడుతోందనే చెప్పాలి ఏమయినా హవాయి వెళ్లడమంటే అమెరికన్లే గర్వపడుతూంటారు సెలవులకి, హనీమూన్‌కి అక్కడికి వెళ్తారు పసిఫిక్‌లోని 'పారడయిజ్' అని పిలవబడే హవాయి గురించి ప్రాయాలంటే ఎంతయినా ఉంది. ★

వనితా వాణి

స్త్రీ

'స్త్రీ' వ్యాసం చాల బాగుంది ఈనాడు అవివాహితలు ఉద్యోగాలు చేస్తూ, వారు పడే అపనిందలు అంతా ఇంతా గాదు

యద్దనపూడి సుకన్య (గుంటూరు)

*　　*　　*

'స్త్రీ' వ్యాసము చదివాను "వేషం వ్యక్తిగతమైనది దాన్ని విమర్శించే హక్కు ఎవ్వరికీ లేదు" అని విశాఖగారు వ్రాశారు బహుశ ఆమె పొరపాటుపడిఉంటారు విమర్శ అనేదే లేకపోతే ఈలోకం అధోగతిపాలయ్యేది విమర్శించకపోతే నాలుగు నైలాను దారాలు మీద వేసుకుని ఇవే నా బట్టలు అనే రోజులు వస్తాయి అంటే నాగరికత మించిపోయి అనాగరికత మళ్ళీ రావచ్చు. అది విశాఖగారు గుర్తిస్తారని ఆశిస్తూ...

అన్ని కృష్ణకుమారి (విజయవాడ)

*　　*　　*

శ్రీమతి విశాఖగారు నేటి సమాజంలో స్త్రీలు ఎదుర్కొనే సమస్యలను చక్కగా వివరించినారు. ఈ వ్యాసం చదివైనా అటువంటివారు అర్థం చేసుకొంటారని తలుస్తాను. ఇలాగే మునుముందు శ్రీమతి విశాఖగారు ఇలాంటి వ్యాసాలను వ్రాస్తారని ఆశిస్తాను.

జ్యోతి (వెల్లూరు)

*　　*　　*

జవా భార్యాత్వం విషయంలో రచయిత్రితో పూర్తిగా నేనూ ఏకీభవిస్తున్నాను. ఇక కొన్ని విపరీత విషయాలు .... "ఆడపిల్లని ఎదుటిస్తే పాడవుతారనే"ది దురభిప్రాయమని ఆమె అన్నారు కాని యథార్థానికి అది సదభిప్రాయమే. "కన్నె మనసు కోమలము మానసిక సంఘర్షణలకి లోనయ్యే అవకాశముంది భర్తల గురించి కలలు కంటూంటారని" వారే చెప్పారు కలలలో తేలియాడే కన్నెల కన్నులు వారిమీదా వీరిమీదా పడటంకంటె యుక్తవయస్సులో వివాహం చేయడం మంచిదికదా! పసిపాప నెత్తుకొని తిరుగవలసిన వయస్సులో పుస్తకాల దొంతరలు గుండెకు హత్తుకొని వెళ్తుంటే, చూచే వారికెలా ఉంటుంది? నలుగురితో మాట్లాడటం నేరం కాకపోయినా చనువుగా ఉండటం అనర్థాలకి దారితీయదూ, తల్లినీ—అక్క చెల్లెళ్ళనూ తప్ప, ఏ స్త్రీనైనా పురుషుడు "స్త్రీ" గానే చూస్తాడని గ్రహించిననాడే స్త్రీలకు సుఖం

ఇక వేషధారణ పాశ్చాత్య నాగరికతా ప్రభావం వలన నీతికి స్థాయి కొంచెం తగ్గిందనే అనిపిస్తుంది వేష భాషలవలన వ్యక్తిత్వాన్ని సులభంగా గుర్తింప గలుగుతాము నైలాను చీర జిలుగుతో స్లీవ్‌లెస్ జాకెట్ సొంపులతో ఉండే సొగసులాడిని చూచినపుడు చక్కని చీర, చక్కని రవిక కట్టిన యువతిని చూచినపుడు ఏ ఏ భావాలు కలుగుతాయో వూహించుకోవచ్చు

ఎవరి అభిరుచి, అలంకరణ వారి దైతే పదిమందిలో వేషం ప్రదర్శించవలసిన అవసరం ఎంతవరకూ అని కూడా ఆలోచించాలి అంతగా అయితే ఇంట్లో ప్రత్యేక సమయాల్లో ఉపయోగించుకోవచ్చుకదా! శ్రీమతి విశాఖ ఇల్లాంటి విషయాల్ని అంతగా ఆలోచించలేదనిపిస్తోంది

ఇంతకీ ఒక్క ముక్కలో చెప్పాలంటే యుక్తవయసులోనే మన ఆడబిడ్డల నొక ఇంటివారిగా చెయ్యాలని, చేలిక భావాలని కలిగించే విధంగా వేషధారణ ఉండకూడదని నా అభిప్రాయం

కనకదుర్గ (రాజమండ్రి)

అమ్మాయి నడిపిన నాటకం

నార్మన్ రోథామ్

ఒక కంటికి అద్దపు బిళ్ల వేసుకున్న ఆజానబాహు డైన ఓ ఆంగ్లేయుడు తటాలున పారిస్ హోటల్ పడకగది తలుపుల్ని తెరిచాడు.

ఆ గదిలో అతనిక్కనిపించిన దృశ్యాన్ని చూసి ఖుసలుకొడ్తూ "ఇప్పుడు నా క్కావలసిన సాక్ష్యం దొరికింది . ఇక నే వెళ్తొస్తాను" అంటూ అంత ర్ధాన మయ్యాడు

కాబోయే కాశ్మీర్ మహారాజైన ఆ యువరాజు కానీ అతనితోబాటు ఆ గదిలో ఉన్న శ్రీమతి మాడ్ రాబిన్‌సన్‌గానీ తలుపుల్ని గట్టిగా మూస్తూ వెళ్లి పోయిన ఆ వ్యక్తిని ఆపలేకపోయారు విచిత్రమైన ఓ బ్లాక్ మెయిల్ నాటకానికిది ముఖ్యమైన కథా వస్తువు 1918 సంధి వార్షికోత్సవ సంద ర్భంలో ఆల్‌బర్ట్ హాల్‌లో జరిగిన ఓ నాట్యంలో దీనికి నాంది ప్రస్తావనలు జరిగినయి.

అందచందాలతోబాటు అంతస్తు కూడా ఉన్న ఈ యువరాజుకి అక్కడ యిద్దరు ఆంగ్ల యువతుల పరిచయం కలిగింది అందులో ఒకామె శ్రీమతి లిల్లియన్ బెవన్ అనే విధవ, రెండో ఆమె ఓ బుక్‌పబ్లిషర్ భార్య శ్రీమతి రాబిన్‌సన్ విందులు వినోదాల్తో ప్రారంభమైన శ్రీమతి రాబిన్‌సన్ యువరాజుల స్నేహలత కొద్దికాలానికే విదేశాలకి విహారాలకు వెళ్లేంత గాఢంగా పెనవేసు కుంది

ఇలా దినదినాభివృద్ధి చెందిన వీళ్ల స్నేహం రాబిన్‌సన్ స్నేహితుడైన మాంటేగ్ నోయెల్ న్యూటన్ని బాగా ఆకర్షించింది న్యూటన్ కూడా తక్కువవాడేమీ కాదు ఫోర్జరీలో అందె వేసిన చెయ్యి. జూదరి, మోసగాడు మొదట్నించీ వాళ్ల చర్యల్నతడు గమనిస్తూనే ఉన్నా చూసీ చూడనట్టు వూరుకున్నాడు శృతిమించి రాగాన పడేదాకా.

యువరాజు, కాబోయే కాశ్మీర్ రాజు, వివాహిత యైన ఓ స్త్రీతో అక్రమ సంబంధాన్ని పెంపొం దించుకోడం న్యూటన్ బ్లాక్‌మెయిల్ వ్యాపారం భారీ యెత్తున సాగటానికి మేలురకం పరుకులాంటిది. కానీ దీనిద్వారా డబ్బు చేసుకోడాని కతని కింకా కొన్ని ఆధారాలు కావాలి. అవి కాప్టెన్ ఛార్లెస్ ఆర్థర్ వద్దా, విలియం కూపర్ హాబ్స్ వద్దా లభించే అవకాశాలున్నయి గాని అందులో మొదటి వ్యక్తి యువరాజుకు సహా యంగా ఉండటానికి ప్రభుత్వంచేత భారతదేశా న్నించి పంపబడ్డవాడూ, రెండో వ్యక్తి స్కాట్ లెండ్ యార్డ్‌కి అంతర్జాతీయ కుతంత్రాలను గురించి న్యాయసంబంధమైన విషయాల్లో సలహా దారుగా ముప్ఫయి సంవత్సరాల అనుభవం ఉన్న వాడు కావటంతో మాంటేగ్ న్యూటన్ పారిస్ హోటల్‌పై అంతస్థులో ఉన్న పడకగది కెగ్రబాకక తప్పలేదు

ఈ సంఘటన జరగ్గానే యువరాజు ఊహకి అతను శ్రీమతి రాబిన్‌సన్ భర్త అని తోచింది తన వూహని సహాయకునికి తెలియజేశాడు యువ రాజు.

యువరాజు చెప్పింది విని కాప్టెన్ ఆర్థర్ ముఖం గంభీరమైంది

"మీరు దాన్ని బహిరంగపరచకుండా ఉండటం ఎంతైనా ముఖ్యం" అని నమ్రతగా విన్నవించు కున్నాడు.

రాబిన్‌సన్ తన భార్యకు విడాకులిచ్చే ప్రయ త్నంలో ఉన్నాడనీ, యువరాజుపై ఇటువంటి అప వాదులు పత్రికల ద్వారా ప్రపంచమంతటికీ వెళ్లడై పోయి అతన్ని సింహాసనానికి అనర్హునిగా చేస్తా యని ఆర్థర్ గట్టిగా నమ్మాడు.

యువరాజు హరిసింగ్ ఇది నిజ మనుకున్నాడు రాబిన్‌సన్‌ని వెదికి పట్టుకొని, డబ్బుతో అతన్ని లోబరుచుకొనటానికి నిశ్చయించుకున్నాడు వెంటనే 150,000 పౌన్ల చెక్కు నొకదాన్నిచ్చి ఆర్థర్‌ని రాబిన్‌సన్ సలహాదారుల వద్దకి పంపాడు విడా కుల్ని రద్దు చేసుకుంటే రాబిన్‌సన్‌కి ఆ డబ్బు ముడ్తుందని చెప్పాడు.

ఇది జరిగేలోగా రాబిన్‌సన్ భార్యకి యువరాజుకి ఉన్న సంబంధాన్ని న్యూటన్ రాబిన్‌సన్ చెవిని వేశాడు. ఆదే సమయంలో హాబ్స్ కూడా రంగం లోకి వచ్చాడు అతను సొలిసిటర్స్ ఫరమ్‌లో మేనేజింగ్ క్లర్క్‌గా ఉన్నాడు. ఆతడు విడాకుల వ్యవహారంలో రాబిన్‌సన్ తరఫున పనిచేయటానికి మొదట ఒప్పుకొని తర్వాత యువరాజు యిస్తా నన్న 150,000 పౌన్లను గురించి చెప్పాడు రాబిన్‌సన్, అతని భార్య ఈ మొత్తానికి తమ అంగీకారాన్ని సూచించారు వెంటనే హాబ్స్ తన ఫీజ్ కింద 4,000 పౌన్లను తీసుకున్నాడు

అదే రోజున రాబిన్‌సన్ భార్య వద్దకి న్యూటన్ వెళ్లి ఆమె హాబ్స్ నుంచి తెచ్చిన 21,000 పౌన్లలో బలవంతంగా 10,000 పౌన్లు తీసు కున్నాడు.

ప్రతిఫలంగా రాబిన్‌సన్ 21,000 పౌన్లకి ఓ రసీదుపై సంతకంచేసి ఈ ప్రయత్నంలో సహా యకులైన వాళ్ల కిచ్చిన మొత్తాలను బ్యాంక్‌లోని తన పేర ఉన్న 150,000 పౌన్లలో నుంచి తీసుకునే ఏర్పాటు చేశాడు.

ప్రశాంతంగా కొన్ని నెలలు గడిచిపోయాయి. తనకు ఆకస్మికంగా ఓనాడు తెల్సిన విషయాన్ని విని స్థాణువైపోయాడు రాబిన్‌సన్ లంచంగా యిచ్చిన 150,000 పౌన్లూ బ్యాంక్‌నుంచి తీసుకోబడ్డాయని ఆర్థర్ అతనితో చెప్పాడు. దీనికి తోడు యింకో 150,000 పౌన్లచెక్ రాబోయే తేదీతో ఉన్నదని కూడా అతను తెలియజేశాడు.

రాబిన్‌సన్ గబగబ బ్యాంక్‌కి పరుగెత్తాడు తన సంతకం ఉన్న ఓ చెక్కును తీసుకువచ్చిన వ్యక్తికి 150,000 యివ్వటం జరిగిందని తెల్సుకున్నాడు.

దొంగసంతకం పెట్టిన వేరొకనికి తనపేర ఉన్న డబ్బును యిచ్చినందుకు బాంక్ వాళ్లపై ఆరోపణ చేశాడు రాబిన్‌సన్ ఈ అభియోగ విచా రణలో యువరాజు 'మిస్టర్ ఏ' గా వ్యవహరింప బడ్డాడు

హాబ్స్ ఆ చెక్కుపై సాక్షి సంతకం చేశాడని న్యూటన్ ప్రమాణపూర్వకంగా కోర్టువారికి చెప్పాడు. అతని కథనాన్నిబట్టి—శ్రీమతి రాబిన్‌సన్ తన భర్తకి ఓ సమాజ స్త్రీ భర్త కుండాల్సిన లక్షణాలు తక్కువగా ఉండటంచేత అతన్ని తన భర్తగా నటిం చేందుకు ప్రోత్సహించింది


అసలు కుట్రకి రాబిన్‌సన్‌లు కారకులు కారనీ హాబ్స్, న్యూటన్, ఆర్థర్ల పన్నాగమనీ జ్యూరీ గ్రహించింది బాంక్‌లో వేసిన వ్యక్తి యిష్టప్రకారమే బ్యాంక్ డబ్బును యిచ్చేసిందనీ జ్యూరీ చెప్పటంతో రాబిన్‌సన్ ఓడిపోయాడు రాటర్ డామ్‌కి ప్రయాణమైన హాబ్స్ గ్రేవ్‌సెండ్‌లో పట్టు బడ్డాడు మళ్లీ న్యూటన్ అతనికి ప్రతిపక్ష సాక్షిగా తయారయ్యాడు. ప్రాసిక్యూటింగ్ కౌన్సిల్ మాత్రం అతని ఆటల్ని సాగనీయలేదు సర్ ట్రావర్స్ హంఫ్రీస్ అతన్ని మొదటే నోరు మెదప టాని కవకాశం లేకుండా చేశాడు

"సర్ హరిసింగ్‌ని మోసం చేయటానికి కుట్ర చేయలేదనే నా నీ అభియోగం ?" అని ప్రశ్నిం చాడు హంఫ్రీస్ బాగా ఆలోచించి సొలిసిటర్ ఉత్త రాల్లో కూడా న్యూటనే శ్రీమతి రాబిన్‌సన్ భర్త అని వ్రాశాడని చెప్పాడు.

హాబ్స్‌ని గురించి జూరీ అంతగా అనుమానించ లేదు. అతనికి రెండేళ్ల కఠినశిక్షని విధించింది. అతని ఆరోగ్యం సరిగా ఉన్న పక్షంలో ఆ శిక్ష తీవ్రతరం చేయబడుతుందనీ చెప్పింది జూరీ.


న్యూటన్‌ని గురించి రాజు చెప్పిన సాక్ష్యాన్ని వ్యాఖ్యానిస్తూ న్యాయమూర్తి "నిజాయితీ ముసు గులో దాగిఉన్న నంగ వంచకునితో వ్యవహరించటం కంటే దుర్గా [illegible] ఒప్పుకునే దుర్మార్గునితో వ్యవహారం చాలా సులభం" అంటూ ఎత్తి పొడిచాడు.

(సశేషం)



పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కం పౌడర్

తాజా హాయికీ, చెమట పీల్చడానికీ, కమ్మని పరిమళానికీ ఉత్తమమైనది




స్నానం చేసిన తరవాత పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కం పౌడరు ఒంటనిండా జల్లుకొని చాలాసేపు నిలిచే తాజాతనాన్నీ, సువాసననూ పొందండి...అతి నాజూకైన సువాసనతో కూడిన యీ టాల్కం పౌడరు క్షణంలో చెమటను పీల్చి, ఏ వాతావరణంలోనైనా, రోజంతా ఆహ్లాదకరమైన చల్లదనాన్నీ, తాజాతనాన్నీ చేకూరుస్తుంది. ఇంటిల్లిపాదికీ యీ పౌడరు ఎంతో ఆదర్శమైనది.

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్
(పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో స్థాపితము)

ప్రతి కుటుంబానికీ అందుబాటులో ఉండే అపురూప టాల్క్

JWT-P.3216

కృష్ణాపురం శిల్పసంపద



అందంగా నగలతో అలంకరించుకున్న ఈ స్త్రీ విగ్రహాన్ని కొందరు 'సింహళ సుందరి' అని పిలుస్తారు.

ఫొటోలు, వ్యాసం: ఎన్. రామకృష్ణ



గాండీవం, పాశుపతాస్త్రాలను చేబూనిన అర్జునుడు సన్యాసి వేషంలో కన్పించే దృశ్యం.

బేలూర్, హాలెబెడ్, సోమనాథపూర్ గుళ్లలో శిల్పం, వాస్తు శాస్త్రం అత్యున్నత స్థాయిలను అందుకున్నాయని సుప్రసిద్ధ రచయిత ఫెర్గుసన్ వ్రాశాడు. కాని ఆయన తిరునల్వేలి జిల్లాలోని కృష్ణాపురం గనక వెళ్లిఉంటే అక్కడి దేవాలయ నిర్మాతని ఎంత మెచ్చుకునేవాడో!

బేలూర్ శిల్పాలు

బేలూర్ మొదలయిన దేవాలయాలు నేనూ చూశాను. వాటి బయట అంతా చెక్కడాలు ఉంటాయి తమిళ దేశంలో ఆలయాల బయట శిల్పాలు అరుదుగా కనిపిస్తాయి. అందుకనే బేలూర్-సోమనాథపూర్ వెళ్లిన వారికి అక్కడి చెక్కడాలు కళ్లకి కొట్టి వట్లు కనిపిస్తాయి...


కృష్ణాపురం

కృష్ణాపురం ఒక చిన్న గ్రామం తిరునల్వేలి—తిరుచెందూర్ రోడ్డుమీద ఉంది అక్కడ గుడిలోని దేవుడు శ్రీ వేంకటాచలపతి శ్రీదేవి, భూదేవి మూర్తులు కూడా లోపల ఉంటాయి. ఆలయం వైశాల్యం 15 ఎకరాలు!

దీనిని 16 వ శతాబ్దంలో కృష్ణప్పనాయకర్ కట్టించాడని కొందరంటారు కాని, మైలరం పెరుమాళ్ మొదలియార్ దీని నిర్మాత అనేవారు కూడా ఉన్నారు లోపల శాసనాలు 1485 సంబంధించినవి కనిపిస్తాయి కాబట్టి అది నాయకర్ కట్టించినదేనేమో అనే అనుమానం వస్తుంది.

రకరకాల శిల్పాలు

ఆలయంలోని శిల్పాలు నిజంగా అందంగా ఉంటాయి లోపలికి వెళ్లగానే మనల్ని ఆకర్షించేది 'వీరప్పనాయకర్ మంటపం' ఇందులో 9 స్తంభాలు ఉంటాయి ఈ తొమ్మిదింటిలో అద్భుత శిల్ప వైభవాన్ని ప్రదర్శిస్తాయి ఒకదాని మీద నృత్యభంగిమలో స్త్రీ ఉంటుంది మరో దానిమీద భుజాలమీద ఒక రాజకుమారుని మోసే 'కురతి' విగ్రహం చూడవచ్చు ఈ దృశ్యానికి సంబంధించిన ఒక కథలోని ఇతర సంఘటనలు కూడా ఈ స్తంభంమీద చెక్కి ఉంటాయి పక్క స్తంభంమీద గడ్డంగల అర్జునుడి బొమ్మ కనిపిస్తుంది— చేతిలో గాండీవం, పాశుపతాస్త్రం కూడా చూడవచ్చు సన్యాసి వేషంలో ఉన్నప్పటికీ



వృషభమత్తేభాలు ఒకేరాతిలో మలచబడిన దృశ్యం.

అర్జునుడి చుట్టూ ఎందరో అమ్మాయిలు కనిపిస్తారు నాల్గవ స్తంభంమీద విగ్రహం కర్ణుడిది

అయిదవ స్తంభం శిల్పాలు చాలా ప్రసిద్ధి చెందాయి దానిమీద ఒక రాజకుమారిని ఎత్తుకుని పోతున్న కురవన్ విగ్రహం కనిపిస్తుంది కురవన్ కుడి చేతిలో కత్తి ఉంటుంది ముఖంమీద భారం మోస్తున్న కవళిక స్పష్టంగా తెలుస్తుంది పక్కలో తగిలిన దెబ్బ అతన్ని కుంగతీసినట్లు చూపరులు భావిస్తారు—రక్తస్రావం,ఎముకలగూడు చాకచక్యంతో సూచించాడు శిల్పి రక్తం కారినట్లు ఉన్నచోట మాత్రం రాయి ఎర్రగా ఉంటుంది మిగతా భాగాలు నల్లగానే ఉంటాయి ...

నాట్యకత్తె సొంపులు


చివరి స్తంభం విగ్రహం నాట్యకత్తెది ఈమె ఒకచేతిలో పూబంతి మరొకచేతిలో దానిమ్మపండొకటి పట్టుకుని ఉంటుంది.

గుడిముందు 'అరంగమంటపం' వేరే ఉంటుంది ఇది పాతకాలంలో కచేరీలకి ఉపయోగించే వారను కుంటాను .

ఈ మంటపంలో ఒక స్తంభంమీద చెక్కిన వీరభద్రుని విగ్రహం చాలా బాగుంటుంది తక్కిన స్తంభాలమీద ఇతర పురాణపురుషుల బొమ్మలు ఎన్నో కనిపిస్తాయి .

వృషభ మత్తేభాల సంయుక్తశిల్పం ఒకటి ఉంది దాని బొమ్మ ఈ వ్యాసంతో ప్రచురిస్తున్నాము. ఒకవైపునుంచి చూస్తే ఏనుగలాగ, మరొక వైపునుంచి చూస్తే ఎద్దులాగ ఉండే ఈ చెక్కడం నిజంగా ప్రశంసనీయమయినది కదా !

కొన్ని ముఖ్యాకర్షణాలు వివరించాను. ఇక్కడి శిల్పవైభవం కళ్లారా చూసినవారికిగాని తెలియదు ! ★



శచీ దేవి



కురువన్, రాజకుమారి...

పాడు పాశం

ఏ. రమాపతిరావు



రైలు, స్టేషన్‌లో సిద్ధంగా ఉంది దూరంనుంచి — ఎప్పుడు కదులుతుందో అన్న ఆందోళన కలగ జేస్తున్నది.

స్టేషను సమీపిస్తున్నకొద్దీ రమణ మనస్సులో ఆశా, ఆందోళన, తొందరపాటుతనం, పెనవైచుకుని పోతున్నాయి. చిన్న సంచీ చేత పట్టుకుని, త్వర త్వరగా నడుస్తున్నాడు రోడ్డుమీది లెవెల్ క్రాసింగ్ దాటి, స్టేషను ఆవరణలోని వేప చెట్లను సమీపించేప్పటికి, గంట కొట్టటం వినిపించింది. రమణ మనస్సులో ఎంతో దుఃఖం కలిగింది రైలు కదిలిపోతున్నట్లే బాధపడ్డాడు, దేవుళ్ళందరికీ మ్రొక్కుకున్నాడు బుకింగ్ కౌంటర్ వద్ద మనుష్యులు క్యూలో నిలుచుని టిక్కెట్లు తీసుకుంటున్నారు నలుగు రైదుగురున్నారు వాళ్ల వెనక నిలుచోటానికి దుఃఖం కలిగింది రమణకు ఒక్కొక్కరు కదిలిపోవటానికి గంట ఆలస్యం జరుగుతున్నట్లున్నది ప్రాణానికి ఎవరో బుకింగ్ క్లర్క్‌ను ప్రాధేయపడుతున్నారు 'రైలు కదిలిపోతుందేమో త్వరగా టిక్కెట్టివ్వమని అవతల ఆ క్లర్క్ విసుక్కుంటున్నాడు చిల్లర లేదని నతాయిస్తున్నాడు. రమణకు ఏడుపు వచ్చినంత పనైంది మనుషులందరియెడలా అసహనము, అసహ్యము ముంచుకొని వచ్చాయి ఇంతకీ ఇంకో గంట కూడా వినపడింది. బుకింగ్ క్లర్క్ కనపడుతున్న విండోలోంచి, గార్డు కాబోలు, టోపీ పెట్టుకుని, జెండాలు పట్టుకుని వెళుతున్నాడు. రమణ తాను రైలందక ఇంటికి తిరిగి వెళుతున్నట్లే బాధపడ్డాడు ఇంట్లో రైలందలేదని చెప్పినప్పుడు తల్లి ముఖం చిన్నపుచ్చుకున్నట్లు వూహించుకుంటున్నాడు చెమటలు పట్టిపోతున్నాయి తన అదృష్టం ఎప్పుడూ ఎందుకిలాగు ఉంటుంది ! తానెప్పుడు ప్రయాణం చేస్తున్నా, ఈ చికాకు తప్పటంలేదు ఎప్పుడూ, జాగ్రత్త పడదామనుకుంటున్నాడు ఒక్కోసారి మూడు గంటలు లేటవుతుంది తాను వచ్చినప్పుడు. ఒక్కోసారి ముందే వెళ్లిపోతుంది ఇంకోసారి పైన బెర్త్‌ని పట్టుకుని వేళ్లాడవలసి వస్తుంది తన ఖర్మ ఏమో ఇది

తనముందు ముగ్గురూ కదిలిపోయారు రమణ ఆత్రంగా టికెట్ తీసుకున్నాడు. టికెట్‌కలెక్టరు తనకు రైలు అందకుండా చేయాలని, వంచన చేస్తున్నట్లుగా అనిపించింది కాసేపటిలో! ఎవరికీ తనమీద లక్ష్యంలేదు తనని హీనపరచి, బాధ పెట్టటానికి చూసేవాళ్లే అందరూ. వాళ్లందరికీ పొగరు, అహంభావం, అతిశయం ఏం ! వీళ్లంత తాను చదువుకోలేదా ? తనకు మాత్రం ఉద్యోగం లేదా ? అయితే మరి వీళ్లందరూ దర్పంగా, చొక్కా కాలర్లు పైకి తీసుకొని ఎవరన్నా లక్ష్యం లేనట్లు బ్రతుకుతుంటారు. తనకెందు కింత భయం తానెందు కింత వొదిగి వొదిగి ఉంటాడు ?

టికెట్ తీసుకుని పరిగెత్తుతూ ఎదురుగా ఉన్న పెట్టెలోకి ఎక్కాడు ఎవరో రైతు తనని ఆపి ఏమిటయ్యా ఆ ఆత్రం, అని నవ్వు మొహంతో చేతికి చుట్టతీసుకొని, పక్కనున్న తలుపుకి కొట్టి కొడి రాల్చుతూ అడుగుతున్నాడు వీడు తనకు మర్యాదా, సరియైన ప్రవర్తనా నేర్పబోతున్నాడు! రైలుపెట్టెలో ఉమ్మివేయకూడదని కూడా తెలీనివాడు. దొంగలంతా పెద్దమనుషులైనారు. మూర్ఖులంతా జయించుకొని పోతున్నారు రమణ తల కుంగిపోయింది "ఏమిటయ్యోయ్ ! 'ఇసింట మనుష్యులు కూడా కనపడటంలేదే నీ తొందరే నీది గాని" రమణ అనునయంగా "చూడలేదు రైలు కదిలిపోతుందేమోనని తొందరపడ్డాను" అని చెప్పాడు తుపుక్కున ప్లాట్‌ఫారంమీదికి ఉమ్మివేసి "ఇదెక్కడ కదిలి చస్తది ఇంకా గంటకు కదిలినా నయమే !!" అన్నాడాతడు తనను చూసి అందరూ పకపక నవ్వుతున్నట్లనిపించింది హృదయంలో దైన్యమంతా సుడులు సుడులుగా తిరిగి తనను నిలవనీయటంలేదు తనను చూసి అతడేమనుకుంటున్నాడో ! రమణకా పెట్టెదిగి ఇంకో పెట్టెలోకి వెళ్లి కూచుందా మనిపించింది. మనస్సు బలంగా దిగిపొమ్మంటున్నది కాళ్ళూ, చేతులూ మొండికేస్తున్నాయి కొంచెంసేపటి తరువాత దిగుదామని శరీరం ముందుకు కదలగా, మనస్సు నీరు కారిపోయింది ఇప్పుడు దిగిపోతే, ఎదుట సీటుమీద ఉన్న పెరుగు తట్టల ఆడమనిషి, ఈ వేపున కూచున్న బట్టల కొట్టు వ్యాపారస్థుడు

ఆమూల కూచున్న కిళ్ళీకొట్టు పెద్దమనిషి, తలుపు
దగ్గర నిలుచున్న, యీ రైతు, ఆ గ్లాస్కో పంచె
కట్టుకుని కళ్ళ కూలింగ్ గ్లాసెస్‌తో, చార్‌మినార్
సిగరెట్టు తాగుతూ, ఫోర్సుఫారం మూడుసార్లు
తప్పి, పంచాయితీబోర్డు మెంబరుగా ఉంటున్న
ఆ పెద్దమనిషి వీళ్ళంతా, తానీ పెట్టి దిగీ దిగ
గానే, వీపుమీద పకపక నవ్వుతారు కాబోలు వీళ్ళంతా
తననే చూస్తున్నారు తరువాత తనని గురించే
చెప్పుకుంటారు. మధ్యమధ్య వెధవ తెలివితేటలు
చూపించుకుంటూ, తలా ఒకమాట అనుకుంటూ
నవ్వుకుంటారు ఈ కాలంలో చదువుకున్నవాళ్ల
కన్నా, మనకే లోకజ్ఞానం ఎక్కువ, అని సిద్ధాంతీక
రిస్తారు అపుడు తన నెంతమంది ఆమాట అన
లేదు ఎంతమంది ముందు తాను అవమానం
పొందలేదు ఎక్కడినుంచో మిడత వచ్చి తమమీద
వాలితే, దాన్ని లీసి అవతల పారేసినట్లు ఎంతమంది
తనను విదిలించలేదు తృణీకరించలేదు నవ్వలేదు

ఈ రైలు ఇంకా కదలలేదు ! మనస్సులో ఇది
కూడా ఒక పెద్ద దు ఖకారణమే అయింది రమ
ణకు తాను ఎక్కిన వెంటనే కదిలిఉంటే, తా
నిందరిముందు పరిహాసపాత్రుడు కావలసి వచ్చేది
కాదు ఇలానే ఎవరైనా తలగుడ్డ చుట్టుకు
నోట్లో చుట్ట పెట్టుకుని ఒకపక్క చొంగ
కారుతూ, పంచె ఎగదోపుకుంటూ, ఒకచేతికి
తట్టా, మరొక చేతికి బుట్టా పట్టుకుని, ఎవ
రైనా వచ్చిపడినా, వీళ్లకు విడ్డూర మనిపించదు
నవ్వులాటగా ఉండదు తనని చూసి, సర్కస్‌లో
ఏదో ఫీట్ చూసి వినోద పడుతున్నట్లుగా
వీళ్ళంతా నవ్వుకుంటున్నారు ఇవాళ పొద్దున లేచి
చక్కగా, నున్నగా, పాలరాయి తళుక్కు మంటు
న్నట్లుగా గడ్డం గీచుకున్నాడు కాఫీ త్రాగుతూ,
పెదవులమీద చిరునవ్వులు కురిపించాడు ఇంత
బాగా కాఫీ కలపగలవని అనుకోలేదమ్మా అని
అమ్మను పొగిడాడు "నాదేముంది నాయనా, పెద్ద
దానై పోయాను రేపు నీ పెళ్ళాం వస్తే కాని"
అని ఆమె తియ్యగా మాట్లాడింది. అలా అని
పించుకుందామనే రమణ ఉబలాటం

ఒళ్ళంతా అరగదీసి స్నానం చేశాడు తనకున్న
మాంచి బట్టల జతను, పదిహేను రోజులనుంచీ
అవసరం వద్దా, దాచిపెట్టుకున్న దాన్ని తీసి ధరిం
చాడు ఆఫీసర్‌గారింటికి వెళ్ళి, దేవుడికి పెట్టే
దానికన్నా భక్తిగా, వినయంగా, భయంగా, దండం
పెట్టి, యీశుక్రవారం వక్కరోజా శెలవు ఇప్పిస్తే
రేపు సెకండ్‌సాటర్‌డే కాబట్టిన్నీ ఆపైన అది
వారమున్నూ కనుక, సోమవారంనాడు తప్పక పొక
గంటముందే ఆఫీసుకు హాజరవుతానని మనవి చేసు
కున్నాడు ఆ ఆఫీసరుగారు చేదు చిరునవ్వు నవ్వి, 'సరే'
నంటే, ఎంతమంచివాడని, ఆయన్ను మనసులో
మెచ్చుకుని, ఒక్కఅంగలో ఇంటికి వచ్చేశాడు
చిన్నహేండ్ బాగ్‌కి, ఒకపంచె, ఇంకోజత బట్టలూ,
బనీను, రెండు టవల్సు, మైసూర్‌శాండల్ సోపూ,
బ్రహ్మాండంగా సిగ్గుపడుతూ లవండర్ సీసా,
భద్రపరచాడు. ఇవాళ ఆకలికూడా కాదు. అమ్మకు
చెప్పాడు 'పన్నెండుగంటల బండికి గుంటూరు
వెళుతున్నాను' అని ఆమెకు చాలా సంతోషమైంది.
పాత వారపత్రిక లీసికొని, పేజీలు తిర
గేస్తుంటే, గడియారంముళ్ళు మారాంచేసినట్లుగా,
చోద్యం చూస్తున్నట్లు, సూర్యుడు ఒకచోట
నిలచినట్లు, కాలం బొత్తిగా ముందుకు సాగనట్లు
గానూ అనిపించింది తాను ఒంటరిగా కూచో
లేననిపించింది ఆపత్రిక నక్కడేపడేసి, వీధివాకిలి
దాటుతుంటే, అమ్మమాటలు వినిపించాయి "నా
యనా, త్వరగా వచ్చేసెయ్‌రా పదకొండుకల్లా
ఇంటికి రా ఇప్పుడే వంట చేసేస్తున్నాను"
రమణ ఉల్లాసంగా వెళ్ళిపోయాడు పక్కవీధి
లోనే కోక్లర్కు వీరభద్రం వాళ్ళింటికెళ్ళి, కాసేపు
హస్కు వేసిరావచ్చునని వెళ్ళాడు వీరభద్రం వీధి
వాకిట్లో తోటకూరబేరం చేస్తున్నాడు అణాకు
ఏడుకన్నా, నువుచచ్చినా ఇవ్వనంటున్నదా అమ్మి.
తల్లీ తల్లీ నీకు పుణ్యం వుంటుంది, ఎనిమిదివ్వ
మంటున్నాడు వీరభద్రం రమణకు అసహ్యమే
సింది వీరభద్రాన్ని చూస్తే వాళ్ళ పాపను బుజం
మీద పడుకోబెట్టుకుని, వాకిట్లో నిల్చుని బేరం
చేస్తున్నాడు ఆపాప ముక్కుతుడుద్దామన్న
శ్రద్ధకూడా లేకపోయింది అతడికి తోటకూర
అమ్మకునేఅమ్మి, కలెక్టరుకన్నాహోదాతో,'ఏమిటయ్యా
నీ బేరం' అని కసురుకుంటున్నది ఏడుస్తూ ఏడు
తీసుకుని, ఆ అమ్మిని పంపించాడు వీరభద్రం
"ఏం రమణా, ఏమిటి ఇవాళ వెళుతున్నావా ?"
అని అడిగాడు రమణ తల వూపి, ఆలోచించాడు
సినిమాలో లీలోద్యానంలో ప్రేమికుల జంట
డ్యూయట్ పాడి, కౌగిలి నడల్చి, ఎవరి దిక్కున
వారు పోగా, ప్రక్కనే సెట్టింగ్ బేతాళ మాంత్రి
కుడు, రాజకుమారుణ్ణి బంధించి దేవికి బలి ఇవ్వ
బోతున్నట్లూ, అందమైన కల కాస్తా చెదిరి
పోయినట్లూ వీరభద్రం దరిద్రం, రమణ మన
స్సుని ఆక్రమించింది రేపు తనూ, వల్లీ కూడా
ఇలానే నా సంసారయాత్రను సాగించటం. చీమిడి
ముక్కు పిల్లలు, చీడపట్టిన తోటకూర ఇంకొక్క
కట్ట ఎక్కువ వస్తే బావుండునన్న తాపత్రయం,
మాసిపోయిన వాయిల్ చీర, దండెంమీద కనులకు
విందు చేయటం, రమణ ఆలోచించలేకపోయాడు.
బంగారుబొమ్మ కింద పడిపోయి మట్టి అంటు
కున్నట్లనిపించింది వల్లిని తలుచుకోగానే కళ్ళు
తడి అయిపోయినయ్ చక్రాల్లాంటి గుండ్రటి
కళ్ళు, గులాబి మొగ్గ బుగ్గలు, చప్పట్లు చరుస్తూ
కిలకిలా నవ్వే ఉల్లాసం, రెండు చేతులూ పెట్టి
క్రాఫ్ చెరిపేసి, చిందరవందరచేసి, వొళ్ళో ఉన్న
అద్దాన్ని లాక్కుని, గదిలోకి తుర్రున పారిపోయే
ఉత్సాహం, వేసవికాలపు తెల్లవారుఝామున, విరి
పోయిన మల్లెపూల వాసనలాగా ఉంటుంది, వల్లిని
గూర్చిన ఆలోచన తనకు అటువంటి వల్లిని,
రెండు గదుల అద్దె ఇంట్లో తనతో బ్రతుకును
పంచుకోమనటం ఎట్లా ? రమణకు మనసులో
చాలా అసంతృప్తి కలిగింది వల్లి సంపెంగపూవైతే
తాను తొడిమ కూడా కావటానికి అర్హుడుకాడు
అయినా ఎట్లా వల్లి తనది కాకపోతే, ఈ ఉద్యో
గము ఎందుకు ఈ బ్రతుకెందుకు ఈ ప్రయా
ణాలెందుకు కార్లూ, రైళ్ళూ, తిరగకపోతే మాత్ర
మేం వెంటనే కామరూప శక్తి ఉంటే గుంటూర్లో
వెళ్లి వాలేవాడే

రమణ ఏవేవో ఆలోచనలలో ఉండగానే, వీర
భద్రం కాఫీ తెచ్చి యిచ్చాడు ఇప్పుడు కాఫీ ఎందు
కోయ్ ! అన్నాడు రమణ. "నే నింకా తాగ
లేదులే అందుకని తెచ్చాను" అన్నాడు వీరభద్రం
కాలిపోతున్న ఇత్తడిగ్లాసు రమణచేతి కందిస్తూ,
రమణ అయిష్టంగానే తీసుకున్నాడు వర్షం కురు
స్తుండగా, పత్తికల్మె పందిరిమీద నుంచి, పడు
తున్న చూరు నీళ్లు వెచ్చబెట్టినట్లుగా ఉన్నదా
కాఫీ రుచీ, పచీ లేదు, వేడి తప్ప పోనీ, తియని వేడి
నీళ్లలాగా కూడా లేవు పంచదార కావాలా ?
అని మర్యాదకైనా అడుగుతాడేమోనని ఎదురు
చూశాడు రమణ. ఆవేపునుంచి ఆ సూచనలేమీ
కనిపించలేదు అమ్మ, పంచదార అయిపోయిం
దంటే, నిన్న బజారంతా తిరిగి, ఒక కిలో తాను
సంపాదించుకొని రావటం, కళ్లముందు కనిపిం
చింది చిన్నప్పుడు, ఆస్పత్రికి వెళ్ళి చేసేదిలేక
భయంతో కాంపౌండరు నోట్లో గుక్క గుక్క
పోస్తుంటే మందు మింగినట్లు మింగాడు
రమణ గ్లాసు క్రింద పెట్టాడు. అక్కడ ఉండ
బుద్ధిపుట్టలేదు చంటిపిల్ల ఇంట్లోంచి ఏడు
స్తున్నది. వీరభద్రం, చొక్కాకు గుండీ కుట్టు
కుంటూ వచ్చాడు.

"ఏంలేదు ఈపూట గుంటూరు వెడుతున్నాను.
మళ్లీ సోమవారం ఆఫీస్‌టైముకు వస్తాను కాస్త
నా టేబిల్‌మీద ఫైలు ఈపూట చూడు "

వీరభద్రం నవ్వాడు "ఈసారన్నా కాస్త మీ
మామయ్యను ఇంప్రెస్‌చేసి రావోయ్ శ్రావణంలో
నన్నా మాకింత, పప్పూ, అన్నం పెట్టించు"

రమణ అయిష్టంగా నవ్వాడు "మళ్లీ సోమ
వారం కలుద్దాం" అంటూ బయటకు వచ్చేశాడు.
ఎక్కడకు పోవాలో తోచలేదు పది గంటలు కూడా
కాలేదు. ఇంటికి పోవటానికి ఇష్టం కలగలేదు.
లైబ్రరీకి వెళ్లాడు ఎవరో పదిమంది అక్కడ
చేరి దినపత్రికలు చూస్తున్నారు. రమణ ఏదో
పత్రిక చూస్తూ కూచున్నాడు ప్రభుత్వో
ద్యోగులలో జాప్యం—మంత్రిగారి మందలింపు',
'ఉపాధ్యాయులు అన్నం తినటంలేదా ?! మహా
నాయకుని సూటిప్రశ్న!', 'విద్యార్థులలో క్రమశిక్షణా
రాహిత్యం—ప్రముఖ విద్యావేత్త సంతాపం', 'లక్ష
మంది శరణార్థుల రాక', 'రైలు ప్రమాదం—
పందొమ్మిదిమంది మృతి', 'ఐదు రూపాయలు
కరువుభత్యం పెంచాలి' మనస్సంతా వినుగుతో
నిండిపోయింది కల్లరులూ, కపటులూ, దేశో
ద్ధారకులైనారు ఎక్కడ చూసినా ధర్మ ప్రవచనం
గాలు చేస్తున్నారు అందరూ మానవజీవితం
రెండు వందల సంవత్సరాల ప్రమాణానికి పెరిగిం
దనీ, కొందరు ఆ కష్టాంత స్థాయిలో బ్రతుకుతా
మని చస్తున్నారు పొగరుబట్టి, కన్నకు కానరం
కప్పి చెలిమి మోసానికి, కలిమి పాపానికీ, మనిసి
పాలిటి మురికికీ అబద్ధం ప్రయోజకత్వానికీ,
ఆలంబనమైపోయాయి రమణ, మనస్సు చిన్న
పుచ్చుకుని ఇంటికి వచ్చాడు అమ్మ, పప్పువారులో
తిరుగమాత పెడుతున్నది రమణ మనస్సంతా
రైల్వేస్టేషన్‌లోనే ఉంది తాను వెళ్లేటప్పటికి
వల్లి, ఫాన్ పెట్టుకుని, ఒకవేపు రేడియోట్యూన్
చేసి, వారపత్రికేదో చదువుకుంటూ కూచుని
ఉంటుంది. తనని చూడగానే వచ్చే సంతోషాన్ని
పెదవులమీద బలవంతంగా ఆపుకుంటుంది.
నవ్వుకీ, పెదవులకీ యుద్ధం జరుగుతుంది. దురా
క్రమణదారుడిలా నవ్వే, సరిహద్దులను దాటు

తుంది. కళ్ళు పెద్దవై పోతవి. అవి కూడా నవ్వు తవి. శరీరంలో తొట్రుపాటు వస్తుంది. కుర్చీ లోంచి త్వరత్వరగా లేచేప్పుడు చూడాలి, వల్లి అందం. ఆ అడుగుల తడబాటు, కూజాలోంచి చల్లని మంచినీళ్ళు తెచ్చి, దగ్గరగా వచ్చి చేతి కందిస్తూ ఉంటే సిగ్గో, సంతోషమో, పార వశ్యమో మాట పెగిలి రాదు 'అత్తయ్య విందుకు రాలేదు' అని అడుగుతుంది. 'నేను వచ్చానుగా' అంటాడు తాను, ఏమనాలో తోచక 'దేవుడి దయవల్ల నాకు కళ్ళజోడు పెట్టుకోక పోయినా మనుషులు కనిపిస్తారు' అంటుంది వల్లి. తన కళ్ళజోడు తీసి, హేండ్ కర్చీఫ్‌తో తుడుచు కుంటూ, వల్లి సమయస్ఫూర్తికి, పరిహాసానికి పొంగిపోతాడు. తన కళ్ళజోడును గూర్చి వేళా కోళం, అల్లరిపిల్ల, ఎంత బాగా మాట్లాడు తుందో. ఈ వల్లి తనది కాకపోతే ! ఆలోచన వస్తే, మార్కండేయులవారిని యముడు పాశం వేసి లాక్కుని పోతున్నట్లు, తానే మార్కండేయు డైనట్లు వణుకు పుడుతుంది కళ్ళు తడి అయి పోతవి. తన నెవరో ఎక్కడికో బలవంతంగా లాక్కొని పోతున్నట్లు బాధ రమణకు ఇల్లంతా వల్లే కనవడుతున్నది కుక్కి మలకమంచం హంస తూలికాతల్పంగానూ, పెంకుటిల్లు దివ్య హర్మ్యం గానూ కనపడుతున్నాయి ఈసరికి రైలు వచ్చి ఉంటుంది. పన్నెండూ ఇరవైకి తిరిగి పోతుంది

పీట వేసి, కంచం పెట్టి అమ్మ పిలిస్తే పోయి కూచున్నాడు రమణ తన తొందరపాటు తనం తనకే నవ్వు తెప్పిస్తున్నది ఆకలి కావటం లేదు. రోజూ పది గంటలకల్లా అన్నం తిని ఆఫీ సుకుపోయే తనకు ఇవాళ పదకొండున్నర అయినా ఆకలే కావటంలేదు అమ్మకు మనస్సులో తనతో ఎన్నో విషయాలు మాట్లాడాలని ఉన్నదని, తనకు

సాధుపారం

తెలుస్తూనే ఉంది ఆమె కళ్ళలో తాను చందమామ లాగా కనవడటం కనిపిస్తూనే ఉంది తన నెంత కళ్లలో నింపుకొని చూస్తున్నదో ! రమణ, ఆ చూపుకు, కరిగిపోయాడు. తాను చిన్న పసి పాప అయిపోతున్నట్లుగా భావించుకుంటున్నాడు అమ్మ ఏమీ మాట్లాడదు తాను ఒక్కో ముద్ద ఎంతో ప్రయత్నంమీద మింగుతున్నాడు. తల్లి కూర వడ్డించబోయింది. చేయి అడ్డంపెట్టి వద్దన్నాడు

'దానికీ కూర ఇష్టం' అంది అమ్మ.

అమ్మవేపు చూడలేకపోయాడు నవ్వూ వచ్చింది.


"ఓ పొట్లం కట్టి ఇవ్వరాదూ"

తల్లి దేవాలయంలో గంటలు మోగినట్లు పగలబడి నవ్వింది తాను కూడా నవ్వొచ్చేట్లు మాట్లాడగలడు కాబోలు, రమణకు గర్వం కలి గింది తనకూ నవ్వొచ్చింది ముసిముసి నవ్వులతో తల వంచుకున్నాడు అమ్మకు దేవత లందరూ తన ఎదుట నిలిచి తనను అనుగ్రహించినట్లు అనిపిం చింది

పులుసు పోస్తూ 'ఓవేళ అత్తయ్య ముఖం చిన్నపుచ్చుకున్నా దాంతో నీవేమైనా అనేవు సుమా నీతోపాటు నాకూ రావాలని ఉందిరా మావయ్యతో చెప్పు ఈ నెలలో అమ్మ వస్తుం దనీ, శ్రావణం, దగ్గర పడుతున్నదని, నీతో చెప్ప మన్నదని చెప్పు నీకేమో నోట్లో నాలుకలేదు అందుకే వల్లి, నీకు పెళ్లామైతే, నాకు నీ గురించి ఏ దిగులూ ఉండదు కొంచెం చాయ తక్కువ గాని, లక్ష్మీదేవి కూడా అలా ఉండదు

రమణ నవ్వాడు.

"లక్ష్మీదేవి ఇంతకన్నా ఛాయ తక్కువా ?"



తల్లి, ప్రేమగా నవ్వింది.

"వల్లి, నీకన్నా ఎరుపే."

"పోనీనే, నేనలా ఉంటేనేం . "

"అవునురా. మగవాడు ఎట్లా ఉన్నా దొరే. కోడలు నలుపైతే కులమంతా నలుపే "

రమణ చేయి కడిగేసుకున్నాడు

"కంచంలో ఇంకెన్నాళ్లు చెయి కడుగుతావులే" అంటున్నది అమ్మ.

ఆ మాటలు ఎంతో మధురంగా ఉన్నాయి రమణకు.

అమ్మ, వల్లి కొంచెం ఛాయ తక్కువంటుంది కాని, తనకు మొగలిపొత్తులానూ, గులాబి మొగ్గ గానూ, సంపెంగపువ్వులాగా, రాజహంసలాగానూ కన్పిస్తుంది. అసలు వల్లిని గురించిన ఆలోచనే తనకింత మధురంగానూ, ఆశగానూ, తృప్తి గాను, హాయిగాను ఉంటుందేమిటి !

తను పంచీ తీసుకుని బయలుదేరుతుంటే అమ్మ చెప్పింది.

"దాని మనసు మెత్తన మామయ్య తొందర వాడు. అత్తయ్యకు తగని గర్వం ఎవరి మనసూ నొప్పించవద్దు. రెండురోజులుండి, మనవాళ్ళందరినీ చూసి, మామయ్యచేత ఔననిపించుకొనిరానాయనా" అన్నది.

రమణ తల వూపి వీధిలోకి వచ్చాడు.

కొంత దూరం నడిచిన తరువాత, అప్ర యత్నంగా ఎవరింట్లోనో గోడ గడియారం పన్నెండు అయిందని చెపుతూ కన్పించింది. రిక్షాకోసం చూసినా వెంటనే కనిపించలేదు త్వర త్వరగా పరిగెత్తుతున్నట్లుగా నడక సాగించాడు. రైలుస్టేషన్‌ను చేరుకున్నాడు రైలు ఏ నిముషాన కదులుతుందోనని అంతులేని ఆందోళన. ప్రక్క లైనుమీద గూడ్సుబండి కూతపెట్టినా, నీళ్ళు నింపుకుంటున్న ఇంకో ఇంజను గుప్పు గుప్పున పొగ వదలి కదలినా, రమణ మనస్సంతా ఆరాట పడి పోతున్నది ఎట్లా అయితేనేం, తన ఎట్టి ఎదుటగా కన్పించిన పెట్టెలోకి ఒక్కసారిగా ఎగిరి దూకినట్లుగా పోయి, జొరబడ్డాడు. అతని తొందరపాటుకు, విభ్రమానికి, ఆయాసానికీ, అక్కడున్నవాళ్ళకు నవ్వూ వచ్చింది బండి ఆ స్టేషన్ నుండే బయలుదేరుతుంది కనుక కొంచెం నిదానించి, చోటు ఉన్నదీ లేనిదీ చూచు కొనే పెట్టెలోకి ఎక్కవచ్చును కాని దానికి వ్యతి రేకంగా ఇతడు మనుష్యులను నెట్టుకుంటూ, ఆ పెట్టెలోకి ఎక్కినందుకే, వాళకు చోద్యం గానూ, పరిహాసంగానూ ఉంది పైగా అతడను కున్నట్లుగా రైలు వెంటనే బయలుదేరనూ లేదు. అట్లా బయలుదేరి ఉంటే తన తొందరకు కొంత అర్థముండేది పోనీ దిగిపోదామనీ అనిపించ లేదు ఒకపక్క ఒదిగి నిలుచున్నాడు ఆ పంచా యితీబోర్డు మెంబరు తన క్లాస్‌మేటే. అతడు ఫోర్తుఫారం మూడవ సంవత్సరం చదువు తుండగా ఆయేడు తాను ఫోర్తుఫారంలోకి వచ్చాడు తమ ఊరికి దగ్గర ఉన్న చిన్న పల్లె టూరి నుంచి వచ్చేవాడు అతడు పెద్ద ఆస్తి పరుడని మేష్టర్లందరూ ఏమీ అనేవాళ్లు కారు. తాను ఫోర్తుఫారం ప్యాసై, ఫిఫ్తుఫారంలోకి

వచ్చాడు ఆయేడు అతను తప్పి, ఇక స్కూలుకు రావటం మానుకున్నాడు అటు తరువాత మెట్రిక్ చదువుతున్నానంటూ నాలుగైదేళ్ళు గడిపాడు. అటు తరువాత నాలుగైదేళ్ళు తాను కాలేజి చదువులు పూర్తిచేసుకుని, అతని విషయమే మరచిపోయాడు మళ్ళీ ఉద్యోగంలో చేరిన తరువాత, ఎవరి నోటంటనో అతడు పంచాయతీబోర్డు మెంబరు కావటమూ, రాజకీయాలలో గూడా ప్రసిద్ధుడు కావటమూ, అనేకమంది అతణ్ణి ఆశ్రయించటం, విన్నాడు. చూశాడు ఈవల కూచునిఉన్న బట్టలషాపు యజమాని కూడా కొంచెం పరిచయమే! పావుగంట గడిచిపోయింది. రైలు కదిలే సూచన కనిపించలేదు. రమణకు ఒకనాటి సంఘటన గుర్తు వచ్చింది.

గుంటూరు వెళ్ళి మామయ్యగారింటి నుంచి తిరుగు ప్రయాణం చేస్తున్నాడు. వల్లి కూడా వస్తున్నది తనతోపాటే వల్లి కప్పుడు తొమ్మిదోఏడు తనకు పదిహేనో, పదహారో ఉండవచ్చును. ఇంటర్‌మీడియట్‌లో చేరిన రోజులు మామయ్యగారింటికి వెళ్ళి రెండురోజులుండి తిరిగి వచ్చేస్తుంటే, వల్లి తానూ వస్తానని పట్టుపట్టింది తల్లీ దండ్రీ ఎంత నచ్చచెప్పినా వినలేదు అయినా అప్పటికి అత్తయ్యకు గాని, మామయ్యకుగాని తమ ఎడల వైమనస్యము ఏమీ లేదు వల్లిని తన పెళ్ళామంటూ ఉండేవాళ్ళు. వారంరోజు లుంచుకొని మళ్ళీ తానే వచ్చి దిగబెట్టిపోతా నన్నాడు రమణ మామయ్యా, అత్తయ్యా ఒప్పుకున్నారు వల్లి తనతో వచ్చింది ఆరోజు తనకెంత సంతోషం కలిగిందో. స్టేషనుకు వచ్చిన తరువాత, 'ఏమైనా తిందామా ? వల్లి' అని అడిగాడు తను వల్లి ససేమిరా తానేమీ తిననంది

'నేను కాఫీ తాగివస్తా నన్నాడు'

చొక్కా పట్టుకుని 'వద్దు బావా! నే నొక్కత్తినీ ఉండటం కష్టం' అంది వల్లి

ఇప్పుడే వస్తాను అని చెప్పి, రమణ ప్లాటుఫారంమీద రెస్టరెంట్‌లోకి వెళ్ళాడు ఏదో కొంచెం టిఫిన్ తిని కాఫీ తాగుతున్నాడు. కాఫీ భరించలేనంత వేడిగా ఉంది ఎంత ఆరబోసినా ఇంకా వేడిగానె ఉంది ఇంతలో అవతల ప్లాట్‌ఫారంమిద ఉన్న రైలు చెవులు చిల్లులు పడేలా కూతపెట్టింది తమ రైలే కదిలిపోతున్నదనుకుని, ఆ తొందరలో ఏమీ తోచక, గబగబా గ్లాసు ఎత్తి ఒక గుక్క కాఫీ నోట్లో పోసుకుని పటుక్కున మింగాడు గొంతంతా ఒకేవిధంగా మండిపోయింది అక్కడక్కడే పడిపోతానేమో ననిపించింది కళ్ళ వెంబడి గిర్రున నీళ్ళు తిరిగాయి గుండెలు కూడా మండిపోతున్నాయి ఆగ్లాసక్కడే వదిలేసి ప్లాట్‌ఫారంమీద పరిగెత్తాడు నాలికంతా చురచుర మండి బొబ్బలెత్తి పోయింది తీరా చూస్తే కూత పెట్టింది తమ రైలు కాదు ఆవేపున బెజవాడ పోయే రైలు అది రమణ వెళ్ళి వల్లి పక్కనే కూచున్నాడు బెర్తుమీద. "అదేమిటి బావా, కళ్ళు ఎర్రగా ఉన్నాయి ముఖమంతా అదోలా ఉంది" అని అడిగింది వల్లి రమణ జరిగిందంతా చెప్పాడు వల్లి కళ్ళనీళ్ళు పెట్టుకుంది సుతారమైన తన నన్నని వేళ్ళతో గొంతును, గుండెనూ నిమిరింది.

"ఏమంత తొందర! ఒకవేళ రైలు కదిలిపోతే నే నొక్కదాన్ని వెళ్ళలే ననుకున్నావా ? మీ నరసారావుపేట ఒక మహాపట్నమా ? మీ ఇల్లు నేను కనుక్కోలేక పోయేదాన్నా" అని మందలించింది రమణ ఏమీ మాట్లాడలేదు. గుంటూరునుండి నరసారావుపేట చేరేసరికి వందమాట్లు అడిగింది 'బావా, గొంతు ఎలా ఉంది! ఇంకా నొప్పిగానే ఉందా.' వల్లికి ఎంత దిగులైందో అవాళ ముద్దబంతిలాగా ఉండే ముఖం కాస్తా చిన్నపోయింది పూలపూల పరికిణీ వేసుకుని, చుక్కలగౌను తొడుక్కుని, చిన్న చిన్న రెండు జడలలో మల్లెపూలు పెట్టుకుని, అమిత సంతోషంగా తనతో బయలుదేరిన వల్లి, ప్రయాణంలో అంతా దిగులుగా, దుఃఖంగా, ముఖం చిన్నపుచ్చుకుని కూచుంది. ఇంట్లోకి వెళ్ళగానే, అమ్మ వల్లిని రెండు చేతులా గుండెకు పొదువుకుని ముద్దు పెట్టుకుని, అమిత ఆనందం పొందింది అవాళ అమ్మ అడుగుతున్న క్షేమ వార్తలకు సమాధానమేమీ చెప్పకుండా బావకు గొంతుకాస్తా వేడివేడి కాఫీతో కాలిపోయిన ఉదంతాన్ని చెప్పుకుంటూ వచ్చింది వల్లి ఆవారం

తండ్రి : ఒరే రామూ! నా జేబులో డబ్బు తీశావా ?

రాము : అబ్బే! నేను చూడ లేదు నాన్నా.

తండ్రి : నే నిందులో పాతిక రూపాయ లుంచితే పదిహేనే ఉన్నాయే?

రాము : లేదు నాన్నా అందులో ఇరవయ్యే ఉన్నాయి!

గుడివాడ అప్పలనాయుడు (విజయవాడ)

రోజులూ, వల్లిని, చిన్నపాపనుచేసి, అడుగు కింద పెడితే కందిపోతుందేమో నన్నట్లు చూసింది తల్లి జడవెయ్యటం, నీళ్ళుపోయటం, కొత్తగౌన్లు పరికిణీలూ కట్టించటం, ఇరవైనాలుగ్గంటలూ, ఆపిల్ల పోషణా, ఆపిల్లను గురించి శ్రద్ధా తప్ప, ఇంకేవి పట్టించుకునేది కాదు తమ ఇద్దరికీ ఒకేసారి అన్నం పెట్టేది ఇద్దరితోనూ కబుర్లు చెప్తూతూ కూచునేది అట్లా ఆ రోజులు, మధురంగా గడిచిపోయినవి సెలవులు వచ్చినప్పుడల్లా తాను గుంటూరు వెళ్ళేవాడు వల్లితో కబుర్లు చెబుతూ, ఆడుతూ పాడుతూ కాలక్షేపం చేసేవాడు వల్లి పెరిగి పెద్దదవుతున్నకొద్దీ అల్లరి కూడా ఎక్కువ నేర్చుకుంటూ వచ్చింది ఎప్పుడూ "కాఫీ చల్లార్చి తాగు బావా! ఒక్కసారిగా గొంతులో పోసుకోకు నేను చల్లారబోసి ఇస్తా ఉండు" అంటూ వేళాకోళం చేస్తూ ఉండేది వల్లి రోజురోజుకూ ఇంకా ఇంకా అందంగా తయారవుతూ వచ్చింది తాను బి ఏ ప్యాసైనాడు మామయ్యగారింటికి ఇదివరకటంత తరుచుగా రాకపోకలు లేవు తామిద్దరూ పెద్దవాళ్ళయినారు.

కాని, ఆ తలపులు ఇరువురకు మనోహరంగా ఉండక పోవు కాని, ఇటీవలగా ఎందుకో మామయ్య, తన యెడల కొంత ముభావం చూపిస్తూ ఉండటం, అత్తయ్య నిరసన కనపరుస్తూ ఉండటమూ రమణ గ్రహించకపోలేదు వల్లికి ఇద్దరు తమ్ము ళ్ళున్నారు వాళ్ళు బాగా చిన్నవాళ్ళు. ఎనిమిదేళ్ళవా డొక్కడు, ఐదేళ్ళవాడొకడు. ఇప్పుడు మళ్ళీ ఆడపిల్ల అత్తయ్యకు ఆ పిల్లలందరూ తన దగ్గ రికి చనువుగా రారు. మామయ్యకూడా ఎవరో దగ్గర చుట్టం ఇంటికి వచ్చినట్లుగా మెసిలేవాడు తనను చూసి అత్తయ్య సరేసరి మరోమారు, తాను వాళ్ళింటికి వెళ్ళకుండా ఉండటానికి అవసరమైన జాగ్రత్తలన్నీ తీసుకునేది తనను చూడగానె వల్లి, తల్లిని చీదరించుకునేది కాని తాను పెద్దదై పోయినందువల్ల చనువునూ, స్నేహాన్ని ఇంకా ఎక్కువ ఎలా చూపగలదు!

రమణకు తండ్రి ఎన్నెండో యేటే చనిపోయాడు. ఇద్దరు అక్కయ్య లున్నారు వాళ్ళిద్దరికీ తండ్రి పెళ్ళిచేసే పోయాడు తమ్ము డొకడు ఉంటే, వాడు పినతండ్రి దగ్గర స్కూల్లో చదువుకుంటూ సెలవు లిచ్చినప్పుడు వచ్చిపోతూ ఉంటాడు తండ్రి చనిపోగానే మామయ్య తన కుటుంబాన్ని ఎంతో అప్యాయంగా చేరదీశాడు ఒకటి రెండేళ్ళు తన దగ్గరే ఉంచుకున్నాడు కూడా తరువాత అమ్మే గుంటూరునుండి వచ్చేసి, తన పిల్లవాడిని స్కూల్లో చేర్పించి చదువు చెప్పించి ప్రయోజకుణ్ణి చేసింది. అక్కయ్య వాళ్ళు రాజమండ్రిలో ఉంటే, నాలుగేళ్ళ కాలేజీ చదువు అక్కడే పూర్తి చేసుకున్నాడు రమణ ఈ నాలుగేళ్ళలో ఏ రెండు మూడు మార్లు వెళ్ళాడో మామయ్యగారింటికి బి ఇడి చదువుదా మనుకున్నాడు కాని, అవసరం లేకుండానే, కోఆపరేటివ్ డిపార్టుమెంటులో ఉద్యోగం వచ్చింది. ఉన్న వూళ్ళోనే ఉంటున్నాడు రెండేళ్ళనుంచీ మామయ్య పిల్ల నిస్తానని వస్తాడేమో! ఆ శుభముహూర్తం ఎప్పుడు వస్తుందా, అని ఎదురు చూస్తున్నారు. కాని, మామయ్య జాప్యం చేస్తున్నాడు ఎవరో బంధువులు, ఇంకేమీ పనిలేనివాళ్ళు, వాళ్ళ పిల్లకు మామయ్య వేరే సంబంధాలు చూస్తున్నాడనీ, మీ అబ్బాయికి ఫలాని వాళ్ళు పిల్లనిస్తామంటున్నారని, నాలుగువేలు కట్నం కూడ యిస్తామంటున్నారని అప్పుడప్పుడు అటు పోతూ, ఇటు వస్తూ అమ్మ చెవిని ఏవేవో వింతలు, విశేషాలు విని పించిపోతూ ఉండేవాళ్ళు అమ్మకు ఒళ్ళంతా ముళ్ళు గీరుకొని పోతున్నట్లుండేది ఆ మాటలు వింటుంటే. వీళ్ళందరికీ ఏమిటీ కసి! అసూయ ? తన బ్రతుకంతా ఇలా బండలై పోవటం కాకుండా, మనుషుల దుశ్చింత, స్వార్థం చూచుకొని ఆమె క్రుంగిపోయి కళ్ళనీళ్ళు పెట్టుకునేది తల్లి పోతే మేనమామ అండను చేరమని సామెత అటువంటిది తన తమ్ముడు, తన యెడలా, మేనల్లుడి యెడలా ఇటువంటి వైముఖ్యమూ, వైమనస్యము చూపటం దేనికి ఆ ప్రేమలూ, అభిమానాలు ఎటు పోయాయి తాను చదువు చెప్పించమనీ, సంసారాన్ని ఆదుకోమని, తన బరువునూ, బాధ్యతను తమ్ముడుమీద ఎం వేయలేదే తమ్ము డెందు కిలా మారిపోయినాడని విలవిలలాడి పోతుండేది. ఈమధ్య

స్వప్నంలో ...

విరబూసిన విరజాజులు
వెదజల్లెను సౌరభాలు
ఎదనింపెను మధురమైన
అనుభూతులు అలవోకగ.

నిదురించిన యెదమేల్కొని
పరుగులెత్తె పావురమై
విహరించెను వినువీధుల
అలనల్లన మెలమెల్లగ

అంబరాన చందమామ
తారను గని పరవశించి
జంటలేని నన్ను చూసి
వొంటరివని పరిహసించె.

వికసించే చెలివయసును
మదినించెను కోర్కెలేవో
మురిపించే కాంతసొగసు
కవ్వించును నన్నెంతో—

బాసలెన్నో చేసిన చెలి
తరుణమైన రాదేలనో
జిలిబిలి నా చెలి సుధకై
నిరీక్షిస్తు నిశీథిలో—

వలపుల పువ్వుల రాణిని
కలవరిస్తు నిదురింపగ
కరుణించిన నా ప్రేయసి
కనిపించెను స్వప్నంలో.

ఆరతి

సాధుపాఠం

ఒకటి రెండు సార్లు వెళ్లినా కొడుకు పెళ్లి విషయము ప్రస్తావించినప్పుడు, తమ్ముడు ముఖావం చూపటం, ఆడపడుచు విరసంగా మాట్లాడటము, తల్లి వాళ్ల ప్రవర్తనను తలచుకొని, తనతో చెప్పలేక ముఖం చిన్నపుచ్చుకుని, మనసులోనే దిగమింగుకోవటమూ, రమణ మనస్సులో ఒకదాని వెనుక ఒకటి అన్ని సంఘటనలూ తిరిగాయి.

రైలు ఇప్పటికి కదిలింది రమణ మనస్సుకు కొంత శాంతి కలిగింది. తలుపు దగ్గర ఉన్న రైతు వెళ్లి బెర్తుమీద ఉన్న మనుషులను సర్ది, దబాయించి, చోటుచేసుకుని కూచున్నాడు రమణ తాను వెళ్లి కూచోలేకపోయాను కదా అనుకున్నాడు. తనను కూచోమని కూడా ఎవరూ అడగలేదు రెండోవైపు బెర్తులో తనలాంటి అతనే ఒకతను కూచున్నాడు ఇంగ్లీషు దినపత్రికను దేనినో చూస్తూ మొదటి స్టేషను రాగానే పెరుగు తట్ట మనిషి, రైతూ దిగిపోయారు రమణ వెళ్లి, అతని పక్కన కూచున్నాడు అతడు తన చేతిలోని పేపరును ముడిచి, పేపరు చూస్తారా అని యిచ్చాడు రమణ పేపరు తీసుకొని మర్యాదకు హెడ్డింగ్స్ అన్నీ వోసారి చూశాడు ఏం చదువుతున్నా మనస్సు లగ్నం కావటంలేదు. ఏదో చదివేస్తున్నాడు మనస్సంతా వల్లి నిండిపోయింది ఎప్పు డెప్పుడు వెళ్లి వల్లిని చూస్తానా అని మనస్సు ఉరకలు వేస్తున్నది కళ్లలో, వల్లి గుండ్రని ముఖమూ, చిరునవ్వు చిందులాడే పెదవులూ, చక్రాల్లాంటి కళ్ళూ, మాత్రమే కనపడుతున్నాయి అన్ని ఆలోచనల మధ్యా వల్లిదే ప్రధాన స్థానం

మామయ్యా ఇదివరలో చాలా అభిమానంగా వుండేవాడు అటువంటిది ఎందుకో ఇప్పుడు ఔదాసీన్యం చూపుతున్నాడు రెండేళ్ళక్రిందట మామయ్యకు పెళ్ళాంతరఫున కొంత ఆస్తివచ్చి పడింది దాంతో మామయ్య ప్రవృత్తి కాస్త మారిపోయింది అత్తయ్యకు మేనత్త యెవరో సంతానం లేకుండా చనిపోతే ఆవిడ తాలూకు లక్ష రూపాయల ఆస్తి రావటంతో, వాళ్ళ అభిరుచులు, ఆలోచనలు, ఆదర్శాలు, ఆభిజాత్యంకూడా పూర్తిగా మారిపోయినయ్ ఇప్పుడు ఆకాశంమీదనే వాళ్ళ చూపు భూమిమీద యేమాత్రమూ నిలవటం లేదు బంధువులయెడ, తమయెడ తృణీకారం మెండైంది

వల్లిని తనకివ్వటం, అత్తయ్యకు బొత్తిగా ఇష్టంలేదు. తనకు కాబోయే అల్లుడు లక్షాధికారి కావాలని, లేకపోతే కనీసం ఏ కలెక్టరో, ఇంజనీరో కావాలని, లేదా యాభై అరవై యెకరాల మాగాణి వుండాలని, ఇంకా లేదా రోజూ ఓవంద లాభం తెచ్చే యేదేనా వ్యాపారం చేస్తూవుండాలని, అభిలాష పడుతున్నట్లు, వీరూవారూ చూచాయగా గ్రహించకపోవటంలేదు అట్లా గ్రహించినవారు ఊరుకుంటే సరిపోను యథాశక్తి ప్రచారంకూడా చేస్తున్నారు కర్ణాకర్ణిగావచ్చి, యీతల్లికొడుకులను ఖేదపరచటంలో విచిత్రంకూడా యేమీలేదు అలాయెవరైనావచ్చి, మామయ్య యేమన్నదీ, అత్తయ్యఉద్దేశాలెటువంటివైనవీ, ప్రసంగించేవాళ్ళు. అంతటితోపోకుండా, ఇవతలి వెపువాళ్ళ అభిప్రాయాలు, వ్యాఖ్యానాలు, చింతలూ, చీకులూ కూడా వినాలని ఆశించేవాళ్ళు ఒకసారియెప్పుడో ఉండబట్టలేక అమ్మ అన్నది

"ఏం మేమెంత హీనస్థితిలోవున్నా, వాడికికూడా అలుసైపోయామా! మేమేం, తిరిపెమెత్తుకుని బ్రతకటంలేదు మాఅబ్బాయి చదువుసంధ్య లెరుగని మూర్ఖుడూగాడు ఏదో ఉద్యోగం, సద్యోగం, వుంది మాబ్రతుకు మేము బ్రతుకు తున్నాము. తండ్రిలేడనేకదా వాడికి అలుసు తండ్రివుంటే వాడిట్లా అనివుంటే వాడేనా! మేనరికమైనా చూడవద్దా మేనరికమంటే యేమనుకుంటున్నాడోవాడు నలుగురూ లోకులు ఏమనుకుంటారోనన్న ఇంగితమైన వుండవద్దా. ఎట్లా తన కూతురును మేనల్లుడికివ్వడో నేనూ చూస్తాను. మాబాబాయిని, మా మామయ్యను, అత్తయ్యను, అందర్నీ తీసుకవెళ్ళి వాడికి బుద్ధి చెప్పిస్తాను"

ఈచిన్న తాటాకు టపాకాయను పదిలంగా తీసుకవెళ్ళి, శ్రేయోభిలాషులు మామయ్య చెవిని అత్తయ్యా యీాన్ యీక్వలూ అత్తయ్య (ప్రస్తుతం కొన్నాళ్ళనుంచి) ముందు కాల్చారు. దాంతో ఆఇంట్లో గొప్పసంచలనమే బయలు దేరిందని మళ్ళీ అభిజ్ఞులు కొందరు వచ్చి ఇక్కడ చెప్పారు దాంతో అమ్మ భయపడిపోయి, తన బృందంతో పోయి చేద్దామనుకున్న సుహృద్భావ పర్యటననుండి విరమించుకుంది ఇంచుమించు యెవరికివారు, వాళ్ళవాళ్ళ హద్దుల్లో, అత్యంతిక పరిస్థితిని ప్రకటించుకున్నారు

కొన్నాళ్ళపాటు సమావేశాలను బహిష్కరించారు ఈ ఆలోచనలన్నీ రమణ మనస్సును కమ్ముకుంటున్నాయి లోకంలో ఏ సంఘటన ఎప్పుడెప్పుడు, ఏ యే పరిణామాలకు దారి తీస్తుందో ఎవరూ చెప్పలేరు నిజానికి వేదాంతం చెప్పుతున్నది కూడా అంతేనుగదా అత్తయ్య మేనత్త ఇంకా పదేళ్ళు కనీసం ఐదేళ్ళు బతికిఉన్నా ఈ విషమ సమస్య తాను ఎదుర్కొనవలసి వచ్చేది కాదు వల్లి అనే రామచిలుక ముక్కున తాను దొండపండుగానే చెలామణీ అయ్యేవాడు ఇప్పుడు తద్విరుద్ధంగాఉంది అత్తయ్య ఆలోచనను రమణ మనసులో కూడా మననం చేసుకోలేకపోయాడు ఎంత ప్రయత్నించినా, అస్పష్టంగానైనా, అత్తయ్య అంతరాంతరాలలోని 'కాకి ముక్కుకు' సామ్యం తన వూహకు అందకుండా ఉండక పోలేదు బలవంతాన అత్తయ్యకు తనను గూర్చి ఎట్టి అభిప్రాయాలున్నవో ఆలోచించటంనుండి తన మనస్సును మళ్లించుకున్నాడు రమణ

ఏది ఏమైనా వల్లి కూడా తనతో చనువుగ మాట్లాడటంలేదు ఈమధ్య తాను వల్లిని చూసి రెండు సంవత్సరాలకుపైగానే అయింది లేక అత్తయ్య ఆలోచనల తాకిడికి, అత్తయ్య వ్యక్తిత్వ ప్రభావానికి వల్లి కూడా లోబడిపోయిందేమో "మా అమ్మాయికి ఇప్పుడే పెళ్లి చెయ్యం కాలేజీలోచేరి చదువుకుంటుంది బి ఏ ప్యాసు కాందే పెళ్లేమిటి ఎన్నేళ్ళు ముంచుకుపోయాయి గనుక' అని అత్తయ్య అంటే దానికి మాత్రం వల్లి తీవ్రంగా తన అభ్యంతరాన్ని వెల్లడించిందట

"నాకు బి ఏ మీద ఇష్టంలేదు నేను ఉద్యోగం చెయ్యలేను. కావలిస్తే కొన్నాళ్ళపాటు సంగీతం నేర్చుకుంటాను అదీ వస్తే గిస్తే" అన్నదట వల్లి దానికి చాలా సంతోషించాడు రమణ వల్లి కూడా బి ఏ ప్యాసై కూచుంటే బావను చేసుకోనంటే ఇక ఆలోచించలేకపోయాడు మామయ్య ఇటీవల రాజకీయివేత్తలలాగా ఇంకో కొత్త ఎత్తు ఎత్తాడు "మేనరికం వదులుకోవాలని ఎవరు మాత్రం అంటు న్నారు మేనరికం ఇవ్వాలంటే వల్లినే ఇవ్వాలని మాత్రం ఎక్కడుంది మా చంటి పిల్లను చిన్న మేనల్లుడి కివ్వగూడదా ఏమిటి?"

ఈ మాటన్నప్పుడు అమ్మ కళ్ల నీళ్లు పెట్టు కుని "తల్లి చెవులు తెంపిన వాడికి పినతల్లి చెవులు బిర పువ్వులట రమణ కివ్వనివాడు, చిన్న వాడి కిస్తాడా? అయినా అప్పటికి నా ప్రాణ మొకటి చల్లగా ఉండవద్దా వాడు మేనరికం తప్పించా లన్న వూహతోనే ఇట్లా మాట్లాడుతున్నాడు" అన్నది

రమణ కాదృశ్యాలన్నీ గుర్తు వచ్చినాయి

తన చేతికిఉన్న పేపరును మడిచి, ఎదుటి బెర్తుమీద కూచున్న అతడికి ఇచ్చేశాడు అతడు తన కూలింగ్ గ్లాసెస్‌ను వోసారి తీసి, జేబురుమా లుతో తుడిచి మళ్లీ పెట్టుకుని పేంటు జేబులో నుండి ఖరీదైన సిగరెట్ పెట్టెను తీసి, సిగరెట్ వెలిగించుకొని ఒక సిగరెట్ రమణను కూడా తీసి కొమ్మని, రమణవేపు చేయి జాపాడు రమణ తన కలవాటు లేదని మర్యాదగా చెప్పి, అతడివేపు విచి త్రంగా చూస్తుంటే మనస్సులో నొచ్చుకున్నాడు ఆ ఖరీదైన బట్టలు, ఖరీదైన కూలింగ్ గ్లాసెస్, సిగరెట్లూ, అతడు థర్డ్ క్లాస్ కంపార్ట్‌మెంటులో ప్రయాణం చెయ్యటం విచిత్రం అనుకున్నాడు రమణ

ఎదుటి వ్యక్తే అడిగాడు "మీ రెక్కడికి వెళ్తు న్నారండీ?" అతడి గొంతూ, ఆ మాట్లాడుతున్న తీరూ చాలా, మర్యాదనూ సంస్కారాన్నీ వ్యక్తం చేస్తున్నాయి అటువంటి మనుషులంటే రమణకు ఇష్టం.

రమణ సమాధానం చెప్పాడు

"మీరు గుంటూరేనా అసలు" మళ్లీ అత డడి గాడు

రమణ క్లుప్తంగా తనను గురించి పరిచయం చేసుకున్నాడు

"ఆఫీసు పనిమీద వెళుతున్నారా?" అని అడి గాడు మళ్లీ అతగాడు

రమణ కాదని చెప్పాడు

ఇంతలో ఫిరంగిపురం స్టేషన్ వచ్చింది ఆ వేపునుంచి వచ్చే రైలు క్రాసింగ్‌కోసం ఆగి ఉంది స్టేషనులో

ఎవరోపాపం, ఇరవైఏళ్ళ అమ్మాయి పాపను ఎత్తుకుని త్వర త్వరగా కంపార్టుమెంటులోకి ఎక్కింది తమ్ముడు కాబోలు సూట్‌కేసు చేత పట్టుకుని "ఆడవాళ్ళ పెట్టె ఖాళీగానే ఉంద క్కయ్యా, అందులో ఎక్కుదువుగాని రారాదూ" అంటున్నాడు

"ఈ ఎండలో నేను తిరగలేనురా నాయనా, ఇక్కడే కూచుంటానులేస్తూ అరగంటలో వెళ్లి పోవచ్చును." అన్నది ఆ అమ్మాయి.

రమణలేచి ఆవిడకు తన సీటు ఇచ్చాడు. ఆవిడ కళ్ళతో కృతజ్ఞత ఉట్టిపడే చూపులతో కూచుంది ఎదుటి సీటులోఉన్న అతడు సర్దుకుని రమణను తన పక్కన కూచోమని కోరాడు రమణ సర్దు కుని కూచున్నాడు. ఆ స్టేషనులో బండి ఎక్కిన అమ్మాయి తమ్ముడు, అక్కయ్యకూతురుని పదే పదే ముద్దు పెట్టుకుని పలకరించి వెళ్ళిపోయాడు

"ఎండలో తిరక్కుండా ఇంటికి వెళ్ళరా" అంటు న్నది వాళ్ళక్కయ్య రమణకు తన అక్కయ్య గుర్తు వచ్చింది. ఆమె కూడా ఎప్పుడూ తనని గూర్చి అమితమైన శ్రద్ధ వహించేది.

రైలు కదిలింది ఎదుటి సీట్లోఉన్న పాప, వాళ్ళమ్మ వళ్లో కూచుని తన ఎదుట రమణ ప్రక్కనే కూచున్న వ్యక్తి, కూలింగ్ గ్లాసెస్ వేపు వింతగా చూస్తున్నది అతడు తన కళ్ళజోడు తీసేసి, పాపను పలకరించి నవ్వించాడు వాళ్ళమ్మ గర్వంగా పెదవులు బిగబట్టి, తన చూపు ఎటో మళ్ళించుకుంది

"గుంటూర్లో ఎక్కడ దిగుతారు మీరు" అని అడిగా డతడు రమణను.

"అరండల్‌పేట ఆరవ లైనులో ఉంటా నీ మూడు రోజులూ" అని చెప్పాడు రమణ

"ఓహో, అలాగా, నేను బ్రాడీపేట నాలుగో లైనుకు వెళ్ళాలిలెండి అయినా రేపు నేను మీ అరండల్‌పేట ఆరవ లైనుకు రావాలి" అన్నా డతడు నవ్వుతూ.

రమణకు ఉత్సుకత కలిగింది.

"ఎందుకు? ఎన్నాళ్ళుంటారు గుంటూరులో" అని అడిగాడు రమణ.

"ఎన్నాళ్లో ఎలా ఉండగలనండీ కర్నూల్లో పెద్ద మెడికల్ షాపుంది మాకు నంద్యాల్లో బ్రెస్సుంది. మార్కాపురంలో స్లేట్ ఫ్యాక్టరీ ఉంది ఒక్క క్షణం నేను లేకపోతే బిజినెస్ అంతా దెబ్బ తింటుంది


"ఈ రోజుల్లో ఎవరినీ నమ్మరాదండీ. ఎంతో జాగ్రత్తగా ప్రవర్తించాలి నరసరావుపేటలో మా అక్కయ్యఉంది. ఆవిడను చూసి చాలా రోజులైతే ఒకపూట చూసిపోదామని వచ్చాను గూంటూర్లో ఇంకో అక్కయ్యఉంది గూంటూర్లో బావగారికి కూడా మెడికల్ షాపే నే నొక్కణ్నే మా తల్లి దండ్రులకు మగపిల్లవాణ్ని. మా అమ్మా నాన్నా కర్నూల్లో ఉంటారు నాకు చిన్నప్పటినుంచీ సరిగా చదువబ్బ లేదండీ మెట్రిక్ ప్యాసై చదువు మానేశాను ఏదో బిజినెస్‌లోనే కలిసొస్తున్నది.

ఇక్కడికి వచ్చానా, మా అక్కయ్య ఒక పేటకం పెట్టింది మీకు తెలుసుగా ఈ రోజుల్లో పాతికేళ్ళ మగవాళ్ళు కనిపిస్తే సరి పెళ్ళి, పెళ్ళి అని వెంట బడతారు మా ఇద్దరక్కయ్యలూ కూడ బలు క్కుని నాకో పెళ్ళి సంబంధం చూశారు చూడట మేమిటి? ఇంచుమించుగా స్థిరపరచారు నిశ్చయం చేశారు. నే నా పిల్లను చేసుకోకపోతే తరువాత నేనే పిల్లను చేసుకున్నా చేసుకోకపోయినా వారికేమీ సంబంధం లేదట నాతో. ఒకవేళ నేను ఈ సంబంధం కాక వేరే సంబంధం చేసుకుంటే వాళ్ళు నా పెళ్ళికే రారట" రమణ మంత్ర ముగ్ధుడిలాగా వింటున్నాడు ఎదుటి బెర్తుమీద కూచునివున్న అమ్మాయి చిరునవ్వు ముఖంతో ఆసక్తిగా, చెవు లప్పగించి వింటున్నది పాపకు కూడా ఏమిటో అర్థమైనట్లు చూస్తున్నది

"అబ్బ! పెళ్ళి అనగానే మన స్వేచ్ఛ కాస్తా పోతుందండీ." మనస్సులో అతడి అభిప్రా యంతో ఏమాత్రమూ ఏకీభవించలేక పోటు న్నాడు రమణ ఎంత అందమైన బంధం, అది ఒక వేళ బంధమే అయినా, అనుకున్నాడు

"రేపు ఆ సంబందం చూసి, ఇంచుమించుగా ఏదో లాంఛనంగా చూడటమేననుకోండి మా అక్కయ్య వాళ్ళ ఎన్నికమీద నాకు చాలా నమ్మకము, గురీ, విశ్వాసమూ కూడా ఉన్నాయి రేపు సాయం కాలం బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌కు వెళ్ళిపోతాను. సాయంకాలం బ్రాడీపేట నాలుగవ లైను ఎంట్రెన్స్ దగ్గరకు రాండి దాన్నా అలా బజారుకి తిరిగి కబురు

45 వ పేజీ చూడండి



సంపెంగలూ సన్నజాజులూ

అవసరాల రామకృష్ణారావు



జరిగిన కథ

మంజుల వివాహం కోసం కట్నం తీసుకొని కొడుకు పెళ్ళి చేస్తాడు తండ్రి తర్వాత మంజుల వివాహం అవుతుంది సహృదయం గల అన్న చెల్లెల్ని చదువుకోమని సలహా యిస్తాడు ఆరేళ్ళు గడిచేప్పటికి బి య్యే. పట్టాతో బాటు నాలుగేళ్ళ మధురిమను కూడా పొందుతుంది మంజు ఎం ఏ పరీక్షకు బలవంతంచేసి భర్తని ఒప్పిస్తుంది కానీ ఆమె పాసవుతుంది, భర్త ఫెయిలవుతాడు తనకు చదువు మీద శ్రద్ధ లేదని చెప్తాడు. ఫైనల్ కి వెళ్ళా లనుకొన్న మంజుకు మొదట ఆశాభంగం కలిగినా తర్వాత ఉద్యోగం చేయుననే ఆమె షరతుకు వొప్పుకుని అంగీకరిస్తాడు భర్త. మంజు అన్నయ్య సంసారం కుంటుపడ్తుంది న్యాయం పేరుతో ఉద్యోగాన్ని వదులుకునే స్థితికి వస్తాడు ప్రసాదరావు భర్తకు తెలీకుండా తన నగను అమ్మి అన్నయ్య అప్పును తీరుస్తుంది ఇంటికి తిరిగి వచ్చిన మంజు, భర్త ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నట్లు, అప్పులు చేసినట్లు తెల్సుకుంటుంది అన్నయ్య సంసారం గురించి, ఆరోగ్యం గురించి విధమైన సమాచారం తెలియకపోవడంవల్ల ఆందోళన పడుతుంది మంజు అక్కడికి వెళ్ళిచూద్దామన్నా వీల్లేకపోతుంది తనకు తెలియకుండా నగ అమ్మిందని మంజు భర్త ఆమెపై కోపంచుకుంటాడు భార్యాభర్తల మధ్య మనస్పర్థలు చెలరేగుతాయి ఎం ఏ సెకండ్ క్లాస్ లో పాసవుతుంది మంజు హరిగోపాల్ తో చేరిన మంజుల భర్త ప్రవర్తన రోజురోజుకీ విపరీతంగా తయారౌతూ ఉంటుంది

18

పొద్దుటే మేడతుడిచిన రంగి 'అమ్మగోరూ బుల్లొడు సిగరెట్లు పీకలెత్తి పారబోస్తున్నాను రాత్రి తెల్లార్లూ జాగారంకూకుంటే బాబుగోరి ఆరోగ్యం దెబ్బతిన్దా? ఆరెలాగా తొందర మనుసులు తమరేనా సెప్పరేంటండీ సిత్రం!' అనేది సరళ కూడా బోత్తిగా ఊరుకునేదికాదు 'ఆ కామేశ్వరి వెళ్ళిపోయిందంటే ఈ హరిగోపాల్ ఎక్కడ దాపురించాడక్కా బావకు! చెరపడానికి చేటపెయ్యాలని, ఆవేళకి ఎవరో ఒకరు ఇంతకీ వినేవాళ్లుండాలి! ఏమైనా బావను నువ్వుయిలా వదిలెయ్యడం ఏం బాగులేదమ్మా' వీళ్లకు నేనేమని జవాబు చెప్పేది? రెండుపూట్లా భోజనానికి రావడం, గబగబా రెండు మెతుకులుకొరికి వెళ్లిపోడం, ఏదైనా మాటాడించబోతే ప్రతీమాటనూ తిప్పికొట్టడం, ఇంకా అక్కడే ఉంటే ఏ మధురిమతోనో మాటాడుతూ నామీదకే దెబ్బ తీయడం—నే ననుకున్నదీ ఒకటే ఒకటి ఇలా ఎన్నాళ్లు సాగుతుందో, కానియ్యి చూద్దాం కాలమే అన్నిటినీ క్రమంగా పరిష్కరిస్తుందంటారు అదేదో చూద్దాం ఇక నేను ప్రయత్నం చెయ్యడం ఆయన వినడం ఆస్టేజి దాటిపోయింది అదీగాక ఇంతకంటే ముఖ్యమైన ప్రశ్న నన్ను వేధించి నాకు దేని మీదా మనసులేకుండా చేస్తోంది అన్నయ్యకు ఎలాఉంది, ఎందుకు జవాబు రాయరు? మొదటిసారి నేను పరీక్ష ప్యాసైనపుడు నన్నంతగా అభినందించిన అన్నయ్య రిజల్ట్సు విని సంతోషించానని ఒక్కముక్క రాయడేం?

అన్నిటినీ మించి ఈ అనర్థాలన్నిటికీ మూల కారణం ఈచదువే అనిపించింది మానసిక బలహీనతలో మనకు లోకువగా దొరికినదే దోషిగా కనిపించడం సహజం పోనీ అనర్థాలమాట అటుంచి చదువువల్ల నాకు కలిగిన లాభమేమిటి అని ప్రశ్నించుకున్నాను

విద్య మనోవికాసానికి తోడ్పడుతుందంటారు సాహిత్యం మనస్సుకు ఉదారతనూ సౌమ్యదృష్టినీ, సౌకుమార్యాన్నీ ఇస్తుందంటారు నేను చదివిన యిటీవలి పరీక్ష నాకివి ఎంతవరకు యిచ్చింది? నేను ఏనాడూ ఊరూ పేరూ ఎరగని ఆంగ్ల రచయితల అమూల్యగ్రంథాల్ని కొంతవరకూ పరిశీలించే అదృష్టం కలిగింది ఆత్మానందాన్నిచ్చే అందాలలో అంతర్లీనమైపోతే పరిమితమైన పరీక్షా విధానంలోని కొలత బద్దలకు నిలబడలేమని రుజువు చేసుకున్నాను ఒక మహారచయిత రాసిన అనేక గ్రంథాలలోని ఒకపుస్తకంలో కొన్ని పేజీల్లో కొంత తెలుసుకుంటే రచయిత హృదయాన్ని ఎంతవరకు అర్థంచేసుకున్నట్టు? పాండిత్యమూ భాషాపటిమా వేరు, పరీక్షలు ప్యాసుకావటం వేరు ఇది ఏడో క్లాసుతో అయినాసరే ఎమ్మేతో అయినా సరే పరీక్షలు వేరు జ్ఞానసముపార్జన వేరు అని స్పష్టంగా తెలుస్తున్నప్పుడు ఇంట్లోకూచుని కావలసిన మంచిపుస్తకాలు ఎందుకు తెప్పించుకుని చదువుకోకూడదు? పరీక్షలని పేరుపెడితేగాని పట్టుపట్టి చదవమనా?

ఇతరులను అర్థంచేసుకునే విశాలదృష్టి కావాలంటే చదువు కోవాలంటారు ఈనాడు మా యిద్దరికీ జరిగిన వాగ్వాదాలూ, మనోవ్యథా, ఈర్ష్యాద్వేషాలూ, ఇంచుమించు మాటలు మానేసే వరకూ రావడం యివన్నీ విద్యవల్ల నాకు కలిగిన చిలవలూ పలవలూనా? సహనమూ, సంతృప్తీ, సానుభూతీ ఈమూడింటితో కూడిన సహజీవన సౌందర్యానికి తోడ్పడే విద్య నా విషయంలో మరొక విధంగా ఎందుకు చేసింది? సంఘసేవలోగాని చక్కని భవిష్యత్తు నిర్మించుకోవడంలోగాని నాకు విద్య యిచ్చిన వికాసం ఎటువంటిది?

ఇటువంటి ఆలోచనవల్ల ముఖ్యమైన విషయాలు రెండు నాకు ప్రస్ఫుటంగా కనిపించాయి. మొదటిది నన్ను ఉదాహరణగా తీసుకుని విద్య గురించి యిలా ఆలోచించడం కేవలం అవివేకమని. రెండవది అన్నయ్య ప్రోత్సాహం చేతనైతేనేం, ఆయన వద్దన్నారని పట్టుదల చేతనైతేనేం పరీక్షలకుకట్టి సాధించాను కాని ఇది కేవలం ఉద్దేశ రహితమని!

ఏమయితేనేం, నేనిప్పుడు ఎం ఏ, లిటరేచరు సెకండుక్లాసులో పాసయినదాన్ని ఏ కాలేజీలో యింగ్లీసు లెక్చెరరుగా పనిచేసినా నావిలువ ప్రస్తుతం నెలకి కనీసం రెండొందలు!

ఈ రెండ్రోజులూ యిల్లు నిద్దరోతున్నట్టుంది, ఈయనకూడా క్యాంప్ కి వెళ్ళిపోవడం చేత పేకాడుతూంటే పెద్ద పెద్ద కేకలు వేస్తూంటే అలాగైనా ఆయన స్వరం విన్నట్టుండేది ఆయన లేనప్పుడుకూడా యథావిధిగా పేకాట సాగేటట్లు అనుమతివ్వ నందుకు వారికి మనసులో నమస్కరించాను

ఒకనాడు పగటివేళనే నేనూ మధురిమా భోజనాలు చేశాక సరళ మాయింటి కొచ్చింది

'అక్కా నువ్వేమీ ఉద్రేకపడవనీ తొందర పడననీ మాటయిస్తే నేనోకబురు చెప్తాను' అంది

'ఏమిటి చెల్లీ అదీ?' పెదవులు వణుకుతూండగా అడిగాను

'మీ అన్నయ్యకు ఒంట్లో ఏమో బాగుండ లేదట!'

నాతలపై పిడుగు పడ్డట్టు అయింది! మాట యివతలికిరాక నాలుక పిడచ కట్టినట్టయి పోయింది ఏలాగో అతికష్టం మీద అడిగేను

'ఎవరు చెప్పేరు? ఎలా తెలిసింది?'

సరళ చెప్పింది— నారాయణ క్యాంపుకి వెళ్ళిన ఎల్లెటూరికి మావూరు రెండుమైళ్లుట అందుకని నారాయణ ఓనాడు సైకిలుమీదవెళ్ళి అన్నయ్యను చూసివచ్చేడుట వీలయితే చూసిరమ్మని వెళ్లేప్పుడు సరళ చెప్పిందిట—అందుకూ. అతని చేత నిర్మలచీటీ పంపిందిట

'మంజులగారూ, మీఉత్తరం ఆనాడే అందింది ఆ ఉత్తరం మానాన్నగారు చూసి, నగ విషయంలో మీకు తోడ్పడ్డానని, అక్కర్లేని విషయాల్లో కలుగజేసుకుంటే పళ్ళురాల గొడతాననీ ఏవేవో అన్నారు మీరు పంపిన కవరుకూడా చింపేశారు మీరు వెళ్ళిందగ్గిర్నుంచీ మీఅన్నగారికి రోజురోజుకీ ఎక్కువై పోయిందనుకుంటాను. మీఅన్నయ్యను మీరు కళ్లతో చూసుకోవా

అంటే వెంటనే రావలసింది. నేనిలా రాసినట్టు ఎవరికీ తెలియజేయకండి. ఆలస్యం చేసినందుకు క్షమించండి.

—నిర్మల.

నే నింక అయిదు నిమిషాలు ఆగలేదు. ఒక పెట్టెలో మా యిద్దరి బట్టలూ కుక్కేశాను. తలుపులు వేసేసి తాళం చెవులు సరళ కిచ్చాను. ఆ హడావిడిలో ఆమెతో యిలా చెప్పినట్టు జ్ఞాపకం.

'సరళా, నే వెడుతున్నాను. జరిగింది ఆయనతో చెప్పు. మానవత్వం అన్నది మిగిలిఉంటే అక్కడికే వచ్చి నన్ను కలుసుకోమను.'

*　　*　　*

రిక్షావాడికి డబ్బులిచ్చి పంపేసి, ఒకచేత్తో మధురిమను నడిపించుకుని వస్తూ అన్నయ్య ఇంట్లో అడుగు పెట్టేసరికి నా కాళ్లు ఒణికేయి. ఎటువంటి దృశ్యం చూడవలసి వస్తుందో అని గుండె వేగంగా, భయంగా కొట్టుకుంది. మొట్టమొదట కనిపించింది వదిన. ఒక్క నెలలో ఎంత ఎక్కువ మార్పు వూహించగలమో అంత మార్పూ కనిపించింది ఆమెలో.

ఎన్నాళ్లో అయి దువ్వుకున్నట్టుంది ఆ తల.
ఎన్నాళ్లో అయి మార్చినట్టుంది ఆ చీర.
ఇవేవీ నాకు అక్కర్లేదు.
ఎన్నాళ్లో అయి నవ్వినట్టుంది ఆ మొహం !

రాగానే నన్ను కౌగలించుకుంది. పరస్పరం దుఃఖించడంవల్ల అనుకుంటాను మా భుజాలు తడిసిపోయాయి. చెయ్యి పట్టుకుని పెరట్లోకి తీసుకుపోయింది.

'అడగందే అమ్మయినా పెట్టదంటారు. పిలుస్తేగాని భగవంతుడయినా పలుకడంటారు. ఎదుటివాళ్ల బాధలనూ, కష్టాలను గ్రహించి తమంతట తామే ఉపకారం చేద్దామని బయలుదేరినవాళ్లను ఏమంటారు ?'

నేను వదినకు ఏమీ చెప్పదల్చుకోలేదు. అడగడానికి, వినడానికి నేను రాలేదు కూడా. [illegible] గ్రహించి చెయ్యడానికి ఏమయినా మిగిలిఉంటే వెంటనే చెయ్యడమే, అంతే.

'మంజా ! నీకోసం ఎన్నిసార్లు తలుచుకున్నానో చెప్పలేను. మనసులో ఎన్ని వందలసార్లు పిలుచుకున్నానో తెలీదు. నిన్ను పంపించమని ఎందరు దేవుళ్లకు మొక్కుకున్నానో లెక్కకట్టలేము. ఎదుటివాళ్లకు చెప్పకుండా కుమిలిపోవడం నాకు చేతకాలేదు. ఆయనతో ఎన్నేళ్లు కాపురం చేసినా సరే.

ఒకరి బలవంతంమీద నేర్చుకున్న నీతులు అలాగే ఉంటాయేమో ! నిష్కామమైన ఆయన శీలం, నిస్వార్థమైన ఆయన త్యాగం, ఆయనకే చెల్లు—నావల్లకాదు ! ఇప్పుడు నువ్వొచ్చావ్, కొండంత బరువు నామీంచి దింపేసినట్టుంది !'

వదిన భుజంమీద చెయ్యివేసి ప్రేమానురాగాలతో నిమరేను.

వదినా ! నామీద నీకున్న నమ్మకం అలాంటిది. నేను



ఆంధ్రసచిత్ర వారపత్రికలో
ప్రకటనలు మీ వ్యాపారాభివృద్ధికి
తోడ్పడును.

జాపి పాకెట్ రేడియో

జపానుచే కనుగొనబడిన జేబు రేడియో. పెద్ద
ిరేడియోలాగపలుకుతుంది అన్ని భాగములుగ్యారంటీ,



జపాను తయారీ. మీ
ష్టప్రకారం ఎక్కడనైనా
సంగీతం, వార్తలు వగైరా
వినండి ప్రపంచమందలిప్రతి
స్టేషను స్థానికంగా వినబడు
ను గ్యారంటీ వినటానికిసిద్ధంగ పంపబడును అను
నది, అందమైనది, తేలికైనది చిన్నసైజుది 3
ంగ్యారంటీ నెం PR-88 రు 35/-వి పి పి
ర్జీలు రు 4/- రేడియో కేసు రు 5/-

SULEKHA TRADERS (WAP-88)
BEAT NO 13, ALIGARH.



ఆంధ్రప్రదేశ్ అన్ని ముఖ్య నగరాల
లోను మా ఏజెంట్లు కలరు

మద్రాసు, బళ్లారి, హాస్పేట, ఖరం
పురం, కటక్, ఖర్గపూరు, కలకత్తా,
జంషెడ్‌పూరు, సింద్రీ, ధన్‌బాద్,
నాగపూరులలోనున్న మా ఏజెంట్లు కలరు

ఉచితము

ఆశ్చర్యకరమైన తక్కువ ధరలకు మిక్కిలి అందమైన చేనేత చీరలు ఒక చీర రు. 8/50 (అసలు ధర రు 12/-) 2 చీరలు రు 16/-. 3 చీరలు రు 24/-. పోస్టేజి ఉచితం డీలక్సు రకం ఒక చీర రు 12/50. 2 చీరలు రు 24/-. 3 చీరలు రు. 35/- పోస్టేజి ఉచితం స్పెషల్ రకం ఒక చీర రు 16/-. 2 చీరలు రు 30/- 3 చీరలు రు 42/- పోస్టేజి ఉచితం. ఏదైన 3 చీరలు కొనిన యియర్‌టాప్స్ ఉచితం అందమైన షర్టుగుడ్డ పీసు రు. 7/50 2 పీసులు రు. 14/-. 3 పీసులు రు 20/- పోస్టేజి ఉచితం. కొద్ది స్టాకు గలదు ఆర్డరు వెంటనే పంపండి అడ్రసు యింగ్లీషులో వ్రాయవలెను



THE ROYAL STORES (APTW),
Post Box No 1774, Delhi—6

చార్మిస్ మీ ముఖవర్చస్సును మనోహరముగా చేస్తుంది!



ఉత్సాహవంతులుకండి...
లాలిత్యం పొందండి...
రోజంతా
శోభచేకూర్చుకోండి!

తల్లవి. సెదదేర్చే చార్మిస్ మీకు రోజంతా శోభచేకూర్చుటలో తోడ్పడుతుంది. చార్మిస్‌యొక్క ఆనందప్రదమైన వాసన మిమ్మల్ని సేదదేర్చుటలో యింద్రజాలములా పనిచేస్తుంది—మిమ్మల్ని ఉత్సాహవంతులను చేస్తుంది.. మిమ్మల్ని అందముగా మనోహరముగా కనపడేలా చేయుటలో సహకరిస్తుంది.

చార్మిస్

టాల్కమ్ పౌడర్ ఆనందప్రదమైన వాసన కలిగి వున్నది

CHTP G 11.TEL

సంపెంగలూ సన్నజాజులూ

న్నాను. ఇదివరకులా నా మాటకు విన్ను వదిలేసి వెళ్ళను'

వదిన అన్నయ్య ఆరోగ్యం గురించి చెప్పింది ఇదివరకులా కాకుండా అన్నయ్య శ్రద్ధగా మందు పుచ్చుకుంటున్నాడట. కాని ఏరోజు కారోజు రోగం ఎక్కువై పోతున్నదట డాక్టర్ని పిలిచి చూపిస్తే మందు మార్చి డోసు కూడా ఎక్కువ చేశాడుట మాత్రలు ఎక్కువ తీసుకున్న కొద్దీ జీర్ణశక్తి మందగించి బాగా అరుచి ఎక్కువై ఆహారం తృప్తిగా యిమడడం లేదట

'వదినా, నీతో చెప్పేనుకదా, ఒట్టు వేయించు కున్నాను కదా, మళ్లీ మళ్లీ రాశానుకదా—అన్నయ్య సంగతి వదలిపెట్టి నువ్వేనా ఎందుకు రాశావు కావు ? ఒక్క కార్డుముక్క రాస్తే యింకా ముందే వచ్చేదాన్నిగా ! చూస్తూ ఎలా వూరు కున్నావు ?'

ఆయన శరీరంలో అర్ధభాగాన్ని, నేను ఎలా రాయను ?' విషాదంగా వదిన జరిగిన సంగతులు చెప్పింది

నేను ఆరోజు అన్నయ్య టేబిలుమీద కవర్లో దస్తూ, ఉత్తరమూ పెట్టి వెళ్ళిన్నాడు, జరిగిన సంఘటన ఇది

వదిన వంటింట్లో కూచుని ముక్కలు వేయి స్తూ ఎది ఎవరో నిశ్శబ్దంగా ఏడుస్తున్నట్లయి ఆమె ఆశ్చర్యంగా వతలి కొచ్చింది ఎప్పుడూ కన్నీరు ఎరుగని అన్నయ్యా రెండు కళ్లల్లోనూ కాలువలు కట్టే నీరు చూసి ఆమె హృదయం దేవేసిన ట్లయింది ఒక్కసారి ఆమెలో దుఃఖం పొంగి పొర్లింది. లోపలికి వెళ్లి మొహం కడుక్కొని వచ్చే సరికి మరింత కళా విహీనంగా తయారైంది అన్నయ్య మొహం చేతిలో ఉత్తరం తీసి చదివింది వదిన

"ఏలాగైనా నన్ను దీవించు అందుకైనా పది కాలాలపాటు జీవించు' అలాగే మంజూ ! తప్ప కుండా బతుకుతానమ్మా, నీ కోసమైనా జీవిస్తా నమ్మా ! నిన్ను దీవిస్తూనే ఉంటాను తల్లీ !"

హృదయాంతరాళాల్లోంచి వెల్లుబికి వచ్చిన ఈ ప్రేమవాహినుల వెల్లువతో నీరసంగా ఉన్న అన్నయ్య శరీరం ఉద్రేకంతో ఉక్కిరి బిక్కిరి అయిపోయింది ఆరోజే అన్నయ్యకి మూడవసారి మరొక హార్ట్ ఎటాక్ వచ్చిందట

'మంజూ, భర్త శరీరంలో సగం నాదని చెప్పు కుంటాను, ఏం లాభం ? ఆయనలా కోడిపిల్లలా కొట్టుకుంటూంటే కూడా ఉండి ఆయన బాధని నేను ఏం పంచుకో గలిగాను ? వెల్లకిలా పడుకో లేక, సరిగా కూచోలేక, ఏ పొజిషన్‌లోనూ సుఖం చిక్కక ఆయన ప్రాణం గిలగిల్లాడుతుంటే గుడ్లప్ప జెప్పి చూడ్డం దుఃఖాన్ని దిగమింగడం తప్ప ఆయ ఆవేదనని నేనేం తీసేయ గలిగాను ? కేవలం కబుర్లే ఎవరికీ ఎవరమూ ఏమీ కాము'

నేను నగ అమ్మి అప్పు తీర్చినందుకు ఏమాత్రం సంతోషించకపోగా మరింతగా రుణం పెరిగిపోయి నట్టు ఆందోళన పడ్డాడుట అన్నయ్య

'నాకు ఒక్కగా నొక్క చెల్లెలు దానికి నా చేత్తో నే నింత పెట్టడం పోయి దానిచేత పుచ్చుకో వలసి వచ్చిందా భగవంతుడా ! దాని మొగు డసలే తెలివితక్కువ మనిషి నా వల్ల దాని పచ్చని సంసా రంలో ఏం చిచ్చు రగులుకుంటుందో ! నేను అప్పు చేసిన సంగతి దాని కెలా తెలిసింది ? మంగళా, ఇవన్నీ చెప్పి దానివల్ల ఉపకారం పొందడం కన్న మంచి మార్గం నీకు తోచలేదా ?'

నిర్దోషి అయిన మంగళ గజగజ లాడిపోయింది !

'నాకేం తెలీదు, నేనేం చెప్పలేదు నమ్మండి' అంది వదిన

'స్టేషనుకి వెళ్లి రెండు చేతులూ పట్టుకు దాన్ని దింపిన నిన్నెలా నమ్మేది ? కష్టాలు మని లోని సహనాన్ని పరీక్షిస్తాయి. స్వచ్ఛమైన జీవితం కత్తిమీది సాము లాంటిది. దానికి కరకుతనం అవసరం. కలం కాగితం తీసుకురా'

అన్నయ్య డిక్టేట్ చేస్తూండగా వదిన రాసింది

'భగవంతుని దయవల్ల రోజు రోజుకి ఆయ నకు ఆరోగ్యం చేకూరుతున్నది నీ సహాయమునకు అన్నివిధాలా కృతజ్ఞులము' అని రాసిన ఉత్తరం


'మంజూ, నువ్వయినా నన్ను నమ్మ ఎన్నో సార్లు నీకు రాద్దామనుకున్నాను. నీకోసం కాదు నా కోసమే చెప్పుకుని వెళ్ళగ్రక్కుకుని దుఃఖ తగ్గించుకుందామని, వెళ్ళేముందు వారానికి ఉత్తరమేనా రాయమని నువ్వు చేతిలో చెయి వేయించుకున్నావు కానీ నీకు తను చెప్పి నప్పుడు తప్ప ఉత్తరాలు రాయొద్దని ఆయ కూడా చేతిలో వేయించుకున్నారు ఇందులో నేన ఏది ఆచరించేది ? స్త్రీకి భర్త చెప్పినది ముఖ్యమ అదెంతటివాళ్ళుగానీ తదితరులా ?'

నా ముఖం వెలవెల బోయింది యథాలాపం వదిన వేసిన ఈ ప్రశ్న సూటిగా నాకేనా ? 'మానవత్వం అన్నది ఏమాత్రమైనా మిగిలిఉంటే ఆయన్నే అక్కడికి రమ్మను' అని వచ్చేముంద ఎరళకి చెప్పేను మిగిలిఉండకపోతే ? ఏది స్త్రీ ముఖ్యం ? భర్త, అదెంతటివాళ్ల గాని తదితరులా

'వదినా, నువ్వింకా ఇక్ష్వాకులనాటి కబుర్ల చెప్పడం నాకేం నచ్చలేదు సందిగ్ధావస్థతో నేను చెప్పిందే వేదం అన్నది కాదు, విచక్షణ ముఖ్యం ఎవరు చెప్పేరన్నది ప్రధానం కాదు విషయం మంచి చెడ్డలు ప్రధానం పాశ్చాత్యగ్రంథాలు చదవ పోయినా పాత పురాణాలు పరిశీలించిన దా నీకు నేనేం చెప్పేది ?'

వదిన పొడిగా నవ్వింది నిజంగా పాత పు ణమే ఒకటి తీయబోయింది అంతా నాలుగేళ్లం కాలంచేసిన వాళ్ల నాన్నగారు సత్యనారాయణగా ఫోటో ఒకటి అందులోంచి పడింది దాని వెన ఆయన్ని గురించి ఒక పదం క్రింద మరొక పద ఎలువుగా ఇలా ఉంది

'సత్యవాక్య పరిపాలకుడు.
శాంతమూర్తి.
పరోపకార వ్రతుడు.
సహనశీలి
మహా పండితుడు.



"మైమెంతయింది బాబ్జూ ?"
"మూడవా...!"

కావున నిరుపేద !'

చివర వాడగానే నా గుండె జలదరించింది వాళ్ళ నాన్నగారి గురించి ఇదివరకు చూశాను విన్నాను. ఆత్మీయుడైన అన్నయ్య అక్షరాలలో ఆ మహత్తర వ్యక్తి గురించి అంత చక్కటి పరిశీలన నాకు చాలా తృప్తి నిచ్చింది.

తెలుగు రామాయణంలోంచి వాళ్ళ నాన్నగారు వదినకు చాలా పద్యాలు చెప్పేవారు అందులో ఆమెకు చాలా యిష్టమైనది జనకమహారాజు సీతమ్మను అత్తవారింటికి పంపేటప్పుడు చెప్పిన సూక్తులు అవి వదిన పనులు చేసుకునేటప్పుడు అస్తమానూ పాడుతుండేది. కొన్నికొన్ని ముక్కలు నాకూ నోటికి వచ్చేవి ఒకప్పుడు. వదిన అడక్కుండా చెయ్యకుండా ఇప్పుడూ పద్యం చదువుతూంటే నాకు చాలా ఆశ్చర్య మనిపించింది

'పూర్వ పుణ్యంబు కొలదిని పురుషు డబ్బు
ఆత డెవరైన యెట్టివాడైన గాని
పడతి కిహపర దైవమా పతియె, తల్లి !
పతి పదాంబుజ సేవయే పరమ తపము.
పరమ సుఖదాయకమ్ము సౌభాగ్యకారి
సకల భయహరణమ్ము భూషణము ధనము
పతి మనోభీష్టమున కాత్మ బలి యొనర్చి
పూర్ణకాముని చేసిన పొలతి మిన్న
అన్నపూర్ణా సమానలై అమర వినుత
చరితలైనారు పతిభక్తి మరువకుండ
జానకీ ! వారి ధర్మపధాన జనుము
అనుచు కనుగొనల అశ్రువుల్ చినుక బలికె
జానకమ్మను పంపుచు జనకరాజు '

ఇది చదువుతూ నా మొహాన్ని పరిశీలిస్తూంటే 'యిప్పుడే మంటావ్' అన్నట్టుంది నేను వూరుకోలేదు

'చెప్పేనుగా యివి యిక్ష్వాకులనాటి కబుర్లనీ ? ఈ కాలం వేరు—ఈ కాలం వేరు '

'కాలం వేరు కావచ్చు కాని, భారత స్త్రీ హృదయాన్ని పాలిస్తున్న ధర్మం ఒకటే.'

'అయితే భర్త తెలివితక్కువగా ప్రవర్తించినా సరిదిద్దడం పాపం అని ఆ కాలంవారి అభిప్రాయమా ?'

'ఏమో పాతకాలపు వాళ్ళందరూ పాతకాల వాళ్ళు అని నేను నమ్మలేను అదలా ఉంచి మనసాటి విచక్షణ వాళ్ళకి లేకపోలేదు మొత్తమ్మీద మీ అన్నయ్య భయపడినంతా జరిగిందనుకుంటాను ఇంట్లో అంతో యింతో గొడవ పెట్టుకు రాకపోతే నువ్విలా మాట్లాడవు అవునా ?'

'అబ్బే, అదేం లేదు వదినా !'

'నా దగ్గిర దాచకు మరి ఇన్ని కబుర్లు చెప్పిన నువ్వు నీ భర్తను వెనకేసుకుని వస్తున్నావు మీ సంసారపు గుట్టును దాచడానికి ప్రయత్నిస్తున్నావు ఇప్పుడు చెప్పు, ఆ కాలమైనా ఈ కాలమైనా మన సాంప్రదాయాలు మారలేదుగా ?

వివేకవతీ, విదుషీమణీ అయిన వదిన దగ్గిర నేనేం మాట్లాడను !

* * *

ఒకటి రెండు రోజులై అన్నయ్య కాస్తలో కాస్త నింపాదిగా ఉన్నట్టు నాకు అనిపించింది. సూకల జావ కాచి అందులో ఇంగువ చారు పోసి గిన్నెలో కలిపి ఒక్కొక్క చెమ్చా నోటికి అందిస్తూంటే వాడు గుటుకూ గుటుకూ మింగుతూంటే నాకు కాస్త ప్రాణం తెప్పరిల్లినట్లుండేది

'నువ్వొచ్చి నాన్నకి చేస్తున్నావని అమ్మ మాకిప్పుడు చేసిపెడుతోంది గాని మును పెన్నిసార్లు పిల్చినా దగ్గిరుండే పరికేది కాదు అత్తా' అని ఫిర్యాదు చేసేవాడు ముకుందం తల్లిచేత తల దువ్వించుకుంటూ—సీత అందుకుంది

'అవునత్తా, మొన్న ఎంత ఏడ్చినా నాకు రెండు జడలూ వేస్తేనా ?'

'మీరిలా పైకి తేలిపోతున్నారు గాని మా కోడలు చూడండి, ఏమైనా మాట్లాడుతుందేమో!' అంది వదిన మధురిమను చూస్తూ

'ఓ, దాని బుద్ధి నా బుద్ధీ చెప్పాలి, గండు బిడాలి, దండు మరాటి' అని నేను అంటూంటే అన్నయ్య నవ్వేడు ఆ నవ్వు చూస్తూంటే నాకు పోయిన ప్రాణం లేచి వచ్చినట్టయింది ఏముంది, ఎంతెంతవాళ్లనయినా రోగాలు అన్నివిధాలా పీల్చి పిప్పిచేసేస్తాయి నీరసమూ, బలహీనతా దాడి చేసినపుడు, బహుముఖమైన నిస్సహాయత, పీడించినపుడు ఎంతటి ధీరులైనా పసివారలై పోతారు. ఎంతటి జ్ఞానులైనా, వృద్ధులైనా, జ్ఞానవృద్ధులైనా సేవ చేసేవారి చేతిలో చంటిపిల్లలై పోతారు గగనమంత హృదయమూ, వసుధ అంత సహనమూ గలదని స్త్రీ పేరు తెచ్చుకొనేది రోగుల సేవలోనే.

వచ్చిన మూడోరోజే ఆయనోసారి ఉత్తరం రాశాను.

శ్రీవారికి,

మీరిపాటికి ఇల్లు చేరుసకున్నా రనుకుంటాను. నేనూ, మధురిమా యిక్కడ క్షేమంగా చేరేము. ఏమిటో ఎప్పుడూ మీతో చెప్పకుండానే యిక్కడికి వస్తున్నందుకు నాకు విచారంగా ఉంది.


అన్నయ్యకు యీమధ్య చాలా ఎక్కువైపోయింది. ఆయాసంతో వెల్లకిలా పడుకోలేక రాత్రింబగళ్ళు కూచునే ఉంటున్నాడు. రాత్రి నిద్రపోవడం కూడా అలాగే. రక్తపుపోటు బాగా ఎక్కువైందిట. ఒకటి, రెండు రోజుల్నుంచి కొంచెం నయం అనుకోండి వాడి ఆరోగ్యంలో తగినంత మార్పు కనబడగానే నేను బయలుదేరి వచ్చేస్తాను. ఏమయినా ఇంకొక పదిహేను రోజులు పడుతుం దనుకుంటాను

మీరు వీలయితే ఒకసారి వస్తే వీళ్లతోపాటు నేనూ సంతోషిస్తాను 'రాహు కేతువు లెందరైనా రవి ప్రకాశము కుంటుపడునా ?' అన్నట్టు మీ సహజ సౌజన్యం మారదనీ, నాకు దూరం కాలేదనీ నాకు తెలుసు

మధురిమ అస్తమానూ మిమ్మల్ని తలుస్తోంది. సరళ రోజూ క్యారియరు పంపిస్తోందని తలుస్తాను.

హృదయపూర్వక ప్రణామములతో,
మీ చరణదాసి, మంజుల.

(స శే ష ం)



"నీ రెండో కాలి బూటు కనిపించ లేదేమిటి ?"
"అయితే ఆ వుపాయం నీకూ తెలుసన్నమాట!"

23 4-1965 శుక్రవారం మొదలు 29-4-1965 గురువారం వరకు.

మీ	మే	వృ	మి
బు	ర శు	గు రా	
శ	వారఫలం		
చం	మహేష్		కు
	కే		

ఈవారం ధరలు

అపరాల ధరలు క్రమంగా పెరిగే సూచనలు ఉన్నాయి చింతపండు ధర చురుకుగా ఉంటుంది బెల్లంధర నిలకడగా ఉంటుంది నూనె, నువ్వుల ధరల్లో పెద్ద మార్పులు రాకపోవచ్చును అలంకార వస్తువుల ధరలు తగ్గుతాయి.

మేషం : ఈవారం ప్రారంభంలో వృత్తివ్యాపారాలు అనుకూలంగానే ఉంటాయిగాని వారాంతానికి మాత్రం ఆకస్మికంగా చికాకులకు గురికాగల సూచనలు ఉన్నాయి వృత్తి వ్యాపారాల్లో ముఖ్యమైన కార్యక్రమాలు వారం మధ్యభాగంలో పూర్తిచేయడం మంచిది భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి ప్రయాణాలు అంత ప్రయోజనకరంగా ఉండకపోవచ్చును. రాజకీయ వ్యవహారాల్లో ఇదివరకు ఏర్పడిన భేదాభిప్రాయాలు తొలగిపోతాయి. దైవకార్యాలు నిరాటంకంగా నెరవేరతాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి సంతానానికి కించిదనారోగ్యం చేయవచ్చును. విలాసవస్తువులు కొంటారు.

వృషభం : మీరు ఎంత జాగ్రత్తగాఉన్నా కొన్ని వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది కాని, వృత్తి వ్యాపారాలు మొత్తంమీద లాభదాయకంగానే ఉంటాయి. వ్యాపారంలో మీ అభిప్రాయాలకు తగిన అవకాశాలు లభిస్తాయి వృత్తిలో నూతనావకాశాలకోసం చేసే ప్రయత్నాలు అంత అనుకూలంగా ఉండకపోవచ్చును ఉద్యోగంలో అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు సాంఘిక కార్యక్రమాల్లో ప్రముఖ పాత్రను వహించగలరు మీ ఆరోగ్యం ప్రస్తుతం బాగా ఉన్నా నిర్లక్ష్యం చేయుతగదు సజ్జన సాంగత్యం లభిస్తుంది

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది శుభకార్యాల విషయంలో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి. సంఘసేవికలకు మంచి సమయం

మిథునం : వారం ప్రారంభంలోనే వృత్తి వ్యాపారాల్లో మానసికాందోళన కలిగించే పరిస్థితులు ఏర్పడుతాయి కాని వారాంతానికి అన్ని చికాకులను అధిగమించి తగిన అభివృద్ధిని సాధించగలరు. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి అధికారులవలన వ్యవహారాలు కొంచెం శ్రమమీద నెరవేరవచ్చును. రావలసిన డబ్బుమీద ఆధారపడి యితరులకు వాగ్దానాలు చేయడం తగదు ఆరోగ్యము సంతృప్తికరంగా ఉంటుంది కళాకారులకు వైద్యులకు యోగవంతమైన సమయం

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. బంధువుల వ్యవహారాల్లో అనుకూలమైన వార్తలు వింటారు.

కర్కాటకం : వారం మధ్యలోవృత్తివ్యాపారాల్లో చికాకులు కలుగుతాయి కాని మొత్తంమీద యీవారం గత వారంకంటే బాగా ఉంటుంది. వ్యాపారంలో ఆదాయంతోపాటు అంతస్తుకూడా పెరుగుతుంది ఇదివరకు మీయెడల ముభావంగా ఉండేవారు కూడా యిప్పుడు మిమ్మల్ని గౌరవిస్తారు. వృత్తిలో ముఖ్యమైన వ్యవహారాల్లో మీకు మిత్రుల సహకారం లభిస్తుంది. ఉద్యోగంలో మీపరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాలు మాత్రం అంత బాగా ఉండవు. రావలసిన డబ్బు సమయానికి అందకపోవడంవలన యిబ్బంది కలుగుతుంది

స్త్రీలకు—ఆరోగ్యం వారం మధ్యలో అంత బాగా ఉండదు సాంఘిక కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి పుణ్యకార్యాలు చేస్తారు

సింహం : ఈవారం అన్నివిధాలా అనుకూలంగా ఉంటుంది. వృత్తివ్యాపారాల్లో క్రమాభివృద్ధిని సాధించగలరు కాని వారాంతంలో ఆకస్మికంగా వ్యతిరేక పరిస్థితులు యేర్పడగల సూచనలు ఉన్నాయి సాహసముతోకూడిన వ్యవహారాలు వారం ప్రారంభంలో లాభించగలవు భాగస్వాములతో కలిసి చేసే వ్యవహారాల్లో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి వృత్తిలో మీయెదుట పొగడుతూ, చాటున దూషించే వ్యక్తులతో వ్యవహరించవలసి వస్తుంది రాజకీయ నాయకులకు యింజనీర్లకు మంచిసమయం

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు కొద్ది మార్పులతో నెరవేరుతాయి సాహిత్య, కళారంగాల్లో మీకృషి రాణిస్తుంది బంధువులకు సహాయం చేస్తారు.

కన్య : ప్రయత్నించిన ప్రతిపనీ నెరవేరవచ్చును కాని దాని నిమిత్తం మీరు పొందిన వ్యయప్రయాసలతో పోల్చినప్పుడు యీవారం అంత సంతృప్తికరంగా ఉండకపోవచ్చును అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాల్లో యితరుల జోక్యంవలన ఆలస్యం కాగల సూచనలు ఉన్నాయి. వ్యాపార విస్తరణ ప్రయత్నాలు యిదివరకటికంటే బాగా ఉంటాయి వృత్తిలో అనుకూల వార్తలను వింటారు ఉద్యోగంలో మీరు యిదివరకు జరిపిన వ్యవహారాలవల్ల యిప్పుడు యిబ్బంది కలుగుతుంది ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి ఎవరితోను మాట పట్టింపులు పనికిరావు

తుల : మీరు కొన్ని అనవసరమైన సందేహాలకు గురికావడంవలన వృత్తి వ్యాపారాల్లో మీరు పొందవలసినంత ప్రయోజనాన్ని పొందలేని పరిస్థితి యేర్పడుతుంది రావలసిన డబ్బు సమయానికి అందకపోవడంవలన వ్యాపారంలో మీకార్యక్రమాలకు మార్పులు వస్తాయి. వృత్తిలో పోటివారితో పోటీ చాలవరకు తగ్గుతుంది సాహసముతో కూడిన వ్యవహారాలు వారం మధ్యలో లాభిస్తాయి స్థిరాస్థి వ్యవహారాల్లో విశేషమైన అనుకూలతను ఆశించడానికి అవకాశంలేదు ముమ్ముందు ప్రయోజనంగల పరిచయాలు యేర్పడుతాయి.

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు బాగానే ఉంటాయి వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు. దైవకార్యాలు నిరాటంకంగా నెరవేరుతాయి

వృశ్చికం : ఈవారం మీరుచేసే ప్రయత్నాలవల్ల వెంటనే విశేషమైన ప్రయోజనం లేకపోవచ్చును గాని ముమ్ముందు తగిన ప్రతిఫలాన్ని పొందగలరు మీరు స్వంతంగా చేసే వ్యాపారాలకంటె భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి ఇతరులమీద ఆధారపడి వృత్తిలో నూతన వ్యవహారాలకు పూనుకోవడం మంచిదికాదు రావలసిన డబ్బు సమయానికి అందుతుంది విద్యావైజ్ఞానిక రంగాల్లో మీకృషి పరిగణనలోనికి వస్తుంది సాంఘిక వ్యవహారాల్లో సాటివారితో భేదాభిప్రాయాలు రావచ్చును

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు యిదివరకటికంటే బాగా ఉంటాయి నూతన విషయాలను తెల్సుకొంటారు అలంకారవస్తువుల కొంటారు.

ధనుస్సు : వృత్తి వ్యాపారాల్లో మీకు యిదివరకు ఆందోళన కలిగించిన వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి గాని యింతవరకు మీకు అన్నివిధాలా సహాయంగా ఉన్న వ్యక్తులకు కొన్ని చికాకులు కలగడం వలన మీకుకూడా యిబ్బంది కలుగుతుంది. వ్యాపారంలో మీకు ముమ్ముందు లాభించగల ఒప్పందాల విషయంలో మీప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఉద్యోగంలో మీమంచితనంవల్లనే అనవసరమైన శ్రమకు గురికాగలరు. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి

స్త్రీలకు—ఆరోగ్యం బాగానే ఉన్నా కొంచెం బలహీనత కన్పించవచ్చును బంధుమిత్రులను కల్సుకొంటారు కళాకారిణులకు మంచిసమయం.

మకరం: మీస్వంత పనుల మాట యెలాగ ఉన్నా, యితరుల వ్యవహారాల్లో మీరు చేసే ప్రయత్నాలు నిరాటంకంగా నెరవేరుతాయి వ్యాపారంలో ఆదాయంకంటే హడావుడి అధికంగా ఉంటుంది. వ్యాపారవిస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. సాహసముతోకూడిన వ్యవహారాలు

వారాంతంలో లాభించవచ్చును వృత్తిలో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నం చేస్తారు ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది ఆర్థిక వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి

స్త్రీలకు— కుటుంబ కార్యక్రమాలు బాగానే ఉంటాయి బంధువులతో యిదివరకు యేర్పడిన భేదాభిప్రాయాలు తొలగిపోతాయి సంతోషకరమైన వార్తలను వింటారు

కుంభం : ఈవారం ప్రారంభంలో కొన్ని చికాకులు కలిగినా, మొత్తంమీద బాగానే ఉంటుంది వ్యాపారంలో అధిక వ్యయం జరగడంవలన ఆర్థికంగా ఒత్తిడి వస్తుంది వృత్తిలో మీరు యితరులకు ఉపకారం చేయడానికి ప్రయత్నించడం వలన మీరే యిబ్బందికి గురికాగలరు ఉద్యోగంలో ముఖ్యమైన కాగితాలు గాని వస్తువులుగాని పోయే ప్రమాదం ఉంది వారాంతానికి మాత్రం అన్ని వ్యవహారాల్లో అనుకూల పరిస్థితి యేర్పడుతుంది

అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉంటుంది పుణ్యకార్యాలు చేస్తారు పోటీవారిలో గౌరవం లభిస్తుంది ప్రయాణాలు వాయిదా పడవచ్చును

మీనం : ఈవారం శుభాశుభ మిశ్రమంగా ఉంటుంది ప్రయత్నించిన పనులకు ఆటంకాలు రావడం, అనుకోని వ్యవహారాలు నెరవేరడంవంటి సంఘటనలు జరుగుతాయి వారం మధ్యలో ముఖ్యమైన వ్యవహారాలు భాగస్వాముల నిర్ణయానికి వదలివేయడం మంచిది నూతన వ్యాపారాలు లాభదాయకంగా ఉంటాయి వృత్తిలో కొత్తవారితో పోటీ ఏర్పడవచ్చును స్థిరాస్తి వ్యవహారాల్లో కొత్త సమస్యలు తల ఎత్తవచ్చును రాజకీయ వ్యవహారాల్లో మీ పక్షంలో ఇదివరకు ఏర్పడిన అభిప్రాయభేదాలు తొలగిపోతాయి

స్త్రీలకు—ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది కుటుంబ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

జన్మదిన ఫలం

ఏప్రిల్-23

ఈ సంవత్సరం ఏ వ్యవహారం ఎలాగ ఉన్నా ఆదాయం మాత్రం బాగుంటుంది వ్యాపారంలో మీ కార్యక్రమాలు చురుకుగా సాగడంవలన ఆదాయము పెరుగుతుంది వ్యాపార విస్తరణ ప్రయత్నాలు మొదట్లో సామాన్యంగా ఉన్నా రానురాను ప్రోత్సాహకరంగా ఉంటాయి సాహసముతో కూడిన వ్యవహారాలు కూడా లాభిస్తాయి వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు రావచ్చును ఇదివరకు కొన్ని చికాకుల్లో ఉండిపోయిన డబ్బు కూడా ఇప్పుడు చేతికి వస్తుంది కోర్టు వ్యవహారాలు మాత్రం అంత బాగా ఉండవు మీ ఆరోగ్యం బాగానే ఉంటుంది కాని అప్పుడప్పుడు మానసికాందోళన కలుగుతుంది సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కావచ్చును

ఏప్రిల్-24

ప్రపంచం దృష్టిలో ఈ సంవత్సరం మీకు యోగవంతమైనదే కావచ్చు కాని మీకు మాత్రం అంత సంతృప్తికరంగా కన్పించకపోవచ్చును ఎప్పుడూ పదిమంది మీతో తిరగడం, అందరూ మీ మాటకు సై అనడం జరుగుతుంది కాని దానివల మీకు ఒరిగేదేమీ ఉండదు మీరు స్వంతంగా చేసే వ్యాపారాలకంటే భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి సంవత్సరం మధ్యలో వృత్తిలో పోటీవారితో భేదాభిప్రాయాలు రాగల సూచనలు ఉన్నాయి ఉద్యోగంలో అప్పుడప్పుడు అవాంఛనీయమైన పరిస్థితి ఏర్పడుతుంది స్థిరాస్తి వ్యవహారాలు ప్రోత్సాహకరంగ ఉంటాయి ఆరోగ్యం బాగానే ఉంటుంది కుటుంబ వ్యవహారాలు సంతృప్తికరంగా ఉంటాయి విలాస యాత్రలు చేస్తారు విద్యార్థులకు సెప్టెంబరు పరీక్షలు బాగా ఉంటాయి

ఏప్రిల్-25

ఈ సంవత్సరం సామాన్యంగా ఉంటుంది వృత్తి వ్యాపారాల్లో సంవత్సరం ప్రారంభంలో కొన్ని చికాకులు కలిగినా సంవత్సరాంతానికి అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది దీర్ఘకాలానికి ఫలితాన్ని యిచ్చే భారీ వ్యవహారాల్లో అనవసరమైన శ్రమకు గురి కాగలరు వృత్తిరీత్యా దూర ప్రయాణాలు చేసి కార్యసాధన చేయగలరు ఉద్యోగంలో స్థానచలనము కలుగగల సూచనలు ఉన్నాయి సమయానికి డబ్బు అందక సంవత్సరం మధ్యలో లాభం రావలసిన వ్యవహారాలను కూడా వదులుకోవలసి వస్తుంది కోర్టు వ్యవహారాల్లో అనుకూలత ఉండదు బంధువుల వ్యవహారాల్లో చికాకులు రావచ్చును సాహిత్య కళారంగాల్లో అభివృద్ధిని సాధించగలరు విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు

ఏప్రిల్-26

ఆదాయంమాట ఎలాగ ఉన్నా వృత్తి వ్యాపారాల్లో ఎప్పుడు ఏమి జరుగుతుందో అనే ఆందోళన కలుగుతుండడంవలన ఈ సంవత్సరం సంతృప్తికరంగా ఉండదు భాగస్వాములతో భేదాభిప్రాయాలు రావడంవలన కొన్ని ముఖ్యమైన వ్యవహారాలు నిలిచిపోవచ్చును నూతన వ్యాపారాల్లో నష్టం రావచ్చును వృత్తిలో కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసంచేయడానికి ప్రయత్నం చేస్తారు. ఉద్యోగంలో అధికారులు మీపట్ల అనుకూలంగానే ఉన్నా పోటీవారి అసూయకు గురికాగల సూచనలు ఉన్నాయి రాజకీయ వ్యవహారాల్లో ప్రతిపక్షాలు బలహీనపడడం వలన మీ అభివృద్ధిమార్గం నిష్కంటకం కాగలదు ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది కుటుంబ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి విద్యార్థులు కొంచెం శ్రమమీద కృతార్థులు కాగలరు

ఏప్రిల్-27


వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగానే ఉన్నా, అప్పుడప్పుడు మీకు అంతగా యిష్టంకాని వ్యక్తులతో సన్నిహితంగా వ్యవహరించవలసిన అవసరం ఏర్పడడంవలన ఈ సంవత్సరం అంత సంతృప్తికరంగా కన్పించకపోవచ్చును వ్యాపారంలో సంవత్సరాంతంలో నూతనావకాశాలు లభిస్తాయి. వృత్తిలో మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఇప్పుడు ఫలిస్తాయి వ్యాపార విస్తరణ ప్రయత్నాలు క్రమంగా లాభిస్తాయి ఉద్యోగానికి సంబంధించిన విద్యలో ఉత్తీర్ణులు కాగలరు సాంఘిక వ్యవహారాల్లో నూతన గౌరవాన్ని పొందగలరు ఆరోగ్యం బాగా ఉంటుంది కుటుంబ వ్యవహారాల్లో ఇదివరకు ఏర్పడిన చికాకులు తొలగిపోతాయి విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కావచ్చును.

ఏప్రిల్-28


మీరు క్షణం విశ్రాంతి లేకుండా హోరాహోరీగా పోరాడితేనేగాని ఏ వ్యవహారాన్ని సాధించలేకపోవచ్చును ఇదివరకు కొన్ని వ్యవహారాల్లో మిమ్మల్ని వ్యతిరేకించినవారే యిప్పుడు మీకు అనుకూలంగా ప్రవర్తిస్తారు భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో ఆదాయం పెరుగుతుంది వృత్తిలో పోటీవారి పోటీ పెరుగుతుంది వృత్తిరీత్యా చేసే ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి ఉద్యోగంలో మీ అభిప్రాయాలను అమలుజరిపి అధికారుల ఆదరాభిమానాలను పొందగలరు ఆర్థిక వ్యవహారాలు బాగానే ఉంటాయి సాహిత్య కళారంగాలో, మీ కృషికి ఆటంకాలు రావచ్చును బంధువుల వ్యవహారాల్లో మీరు చేసే కృషి ఫలించకపోవచ్చును విద్యార్థులు మొదటినుంచి శ్రద్ధగా చదవడం మంచిది


ఏప్రిల్-29

ఈ సంవత్సరం ప్రారంభంలో సామాన్యంగా ఉన్నా, రానురాను అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి దీర్ఘకాలానికి ఫలితాన్ని యిచ్చే భారీ వ్యవహారాల్లో శ్రమకు తగిన ప్రతిఫలం లభించకపోవచ్చును వ్యాపారంలో పోటీవారితో స్వల్ప భేదాభిప్రాయాలు రాగల సూచనలు ఉన్నాయి వృత్తిలో మీ పరిస్థితి ఇదివరకటికంటే బాగానే ఉంటుంది ఏదో ఒకవిధంగా డబ్బు సమయానికి అందుతుండడంవలన మీ కార్యక్రమాలు ఒడుదుడుకులు లేకుండా నెరవేరతాయి ఉద్యోగంలో స్థానచలనము కలుగవచ్చును కోర్టు వ్యవహారాల్లో కొంచెం శ్రమమీద అనుకూలత లభిస్తుంది కుటుంబ కార్యక్రమాలు సంతృప్తికరంగా నెరవేరతాయి తీర్థయాత్రలు చేస్తారు విద్యార్థులు సామాన్యంగా కృతార్థులు కాగలరు


కూరలూ అవి బాగా లేదని
హోటల్లో మాదిరి గదమాఇస్తే
కుదర్దు!...

స(వి)చిత్ర వనితాల


మింపంటి కేఁవీ లేదట! నన్ను—
చినప రొట్టెలు చెయ్యొద్దన్నాడు—
డాక్టరు!
DENTIST
పళ్లు
కట్టబడు


బాపు




“నువ్వు వంట వండమన్నావనికాదు నా ఏడుపు,
అది తినమన్నావని నన్ను”








వీళ్లో మా నాన్నగారు ఆయన స్నేహితుడూను!




“ఉరేయ్ మా ఆవిడ నాకు పెళ్లయిన తరువాత పది సంవత్సరాలు హాయిగా ఉండేలా చేసింది”
‘తరవాత’
‘పుట్టింటి నించి తిరిగి వచ్చేసింది!’



''మరి మీ వారి టిక్కెట్టేది?''




''ఆ ఉతికిని బట్టలన్నీ టైలరు ఇవ్వకపోతే ఇచ్చెయ్, కుట్టి పంపిచేస్తాడు.''



''మీ ఆయనకు జ్వరం వచ్చి వంట చేయాల్సి వస్తే మాత్రం ఆఫీసుకు ఆలస్యంగా రావాలా? నేను మాత్రం రోజూ వంట చేసి రావటంలా .''

ఆ రోజు శాంబ సావిట్లోకి పరుగెత్తుకు వచ్చాడు

"నాన్నా, మినప గారె వల్లోకిపోతుంది. సావిట్లో సిరి వెధవలూ...మరేమో...ఎప్పుడు పోతారో బాబూ మీ నాన్న చప్పునవస్తే బాగుండునూ... అంటుంది అమ్మ" అన్నాడు.




మీ ఇంట్లో ఓ 'ఎవరెడి' టార్చి
వుండి తీరాలి
ఎవరెడి
బ్యాటరీ
75వ
సంవత్సరం
1890—1965
EVEREADY
EVEREADY
◄ఎవరెడి
టైపు నం॥ 4541
(బ్యాటరీలు అడుగునుంచి
పెట్టుకోవచ్చు)
రూ॥ 3 75 మాత్రమే.
950 నం॥ బ్యాటరీలు
ఒక్కొక్కటి 56 పైసలు
మాత్రమే పన్నులు అదనం
మీ దగ్గరున్న 'ఎవరెడి' టార్చి ఎన్నో విధాలుగా పని
కొచ్చిన సమయాలు అనేకం మీ టార్చిని అందుబాటులో
వుంచుకోండి. దాని అవసరం ఎప్పుడొస్తుందో తెలీదు.
★ 'ఎవరెడి' అంటే నాణ్యమైన టార్చిలనే కొంటున్నారు
★ తక్కిన టార్చీ లేవీకూడా వీటిలా పనిచేసి ఎక్కువ కాలం మన్నవు
★ అతుకులేని దృఢమైన వీటి గొట్టాలు అల్యూమినియంతో చేయబడినందున త్రుప్పు పట్టనే పట్టవు
★ 'ఎవరెడి' టార్చిలకు నమ్మకంగా బాగా పనిచేసే 'ఎవరెడి' స్విచ్చులు. ప్రత్యేకమైన రిఫ్లెక్టర్లు అమర్చబడి వున్నందున కాంతి కిరణాలు సూటిగా. దట్టంగా పడతాయి
★ ప్రపంచ ప్రఖ్యాతిబడసిన ఎవరెడి' బ్యాటరీలు ఉజ్వల కాంతి నిచ్చి చాలాకాలం పనిచేస్తాయి
★ మీకు నచ్చిన 'ఎవరెడి' టార్చిని నేడే కొనుక్కోండి!
EVEREADY
TRADE MARK
RECOVERS POWER BETWEEN USES
ఎవరెడి
టార్చిలు • బ్యాటరీలు • బల్బులు • మ్యాంటిల్సు
యూనియన్ కార్బయిడ్ ఇండియా లిమిటెడ్
UNION CARBIDE
JWTUC 2138



రెండు రెక్కలవాడు

వాకాటి పాండురంగారావ్

“అబ్బా!” అని ఆశ్చర్యంలో పడ్డారు శౌనకాది మహా మునుల వంటి శ్రోతలు.

రేడియోలో హిందీ పాటలు మొదలయ్యాయి

ఆ శ్రోతలలో కంసు (కందాళపాలెం సుబ్బ రాముడూ,) డాక్టరగా, వాల్‌రస్ మీసాలూ, పురుషోత్తమూ ఉన్నారు రెండవ శనివారం పొద్దుట ఆది బ్రహ్మచారి చలపతి ఇంట్లో అందరూ సమావేశమయి రవ్వ ఉప్మా చేయించుకుని తింటూ, మధ్య మధ్య ‘ఇన్‌స్టెంట్—కాఫీ’ త్రాగుతూ, వక్కపొడి నములుతూ, సిగరెట్లు తగలేస్తూ వివిధ భంగిమలలో ఆ రేడియో గదినిండా వ్యాపించిన వారయి ఉండిరి

అసలు ఉప్మా అధ్యాయాత్పూర్వం వాల్‌రస్—మీసాలు ఆఫీసులో తన ప్రమోషన్ ఏవిధంగా వెనక్కుపోతున్నదీ వర్ణించి గోల పెట్టాడు అంటట— కంసుడు పాత పత్రిక తిరగవేసి పాముల నిచ్చెన వేసుకుని పె వెగబాకిన పీతాంబరం కథను పఠించాడు

ఆ కథ ముగియగానే “దీని తరువాయి భాగం తెలుసునా?” అని అడిగాడు చలపతి

“తెలియదు!” అన్నాయి అందరి మొహాలూ.

“లండన్ వెళ్ళొచ్చిన తర్వాత—రెండు నెల లోపుగా పీతగారి జీతం నెలకు ఐదు వందల యాభై నుండి ఆరువందలు అయింది ఆ అవడం కూడా వెనకటి రెండేళ్లనుండి అయింది ’


“నిజంగానే—?” అన్నాడు వాల్‌రస్ మీసాలు

“చచ్చేంత నిజం.”

“మరి ఘోరంగా ఉందే! అయినా ‘రెట్రా స్పెక్టివ్ ఎఫెక్ట్’తో ఎట్లా సాధించాడయ్యా?” అని జుత్తు పీక్కున్నాడు పురుషోత్తం ఇట్లా పీక్కుని పీక్కునే అతడు 24 వ ఏటికే బోలెడు బట్టతల సాధించాడని చెప్పుకుంటారు

“ఎవరివో ఫొటోలు తీసి ఉంటాడు” అని సూచించాడు కంసుడు

“కాదు” అన్నాడు చలపతి పడకుర్చీలో వెరగిలబడి చూరువైపు చూచాడు “అబ్బ, కంస నాథం! ముందిది తెలుసుకో అందరి దగ్గరగా ఒకే ‘టెక్నిక్’ పని చెయ్యదు అందువలన కీలెరిగి వాత పెట్టాలి అనగా ఓం ప్రథమంగా మన లక్ష్య మేమిటో నిర్ణయించుకుని, దాన్ని ప్రసాదించగల దేవుడిని తెలుసుకుని, ఆ దేవుడికి దారి ఏదో పరిశోధించి— అప్పుడిక కూర్చుని క్షుణ్ణమైన ‘ప్లాన్’ రచించాలి అటుపిమ్మట వరంధేముంది తన్నై ముందూ వెనకగా వచ్చితీరుతుంది....”



"వ్వా పేరా మరీ గంభీరంగా ఉంది" అంటూ సిగరెట్టు వెల్గించాడు పురుషోత్తం

"వివరిస్తాను వినండి! జీతం హెచ్చాలి ఇది లక్ష్యం జీతాన్ని హెచ్చించెడివాడు ఫలాని దేవుడు అని అనుకోవాలి ఇది లక్ష్యానికి రాజమార్గం, ఇక మూడవది సాగిన ఫలానా దేవుడికి దారి ఏదో—దానిని సాధించాలి ఆ ఒరిజినల్ దేవుడిని చేరాలంటేనే భక్తి జ్ఞాన వైరాగ్యాలవంటి మార్గాలనేకం ఉన్నాయంటారు అల్లాగే ఫలానా దేవుళ్ళకూ దారులున్నాయి అందులో పాటలు పాడడం ఒక దారి, ఫోటోలు తీయడం ఇంకో దారి, దర్శనం చేసుకోవడం ఒకదారి, దానాలివ్వడం ఇంకోదారి అర్పించడం ఒక దారి, అర్పించేసుకోడం ఇంకో దారి మాటల మాలలు—అల్లడం ఒక దారి, మూటలు మోయడం ఇంకోదారి ఈ అష్ట మార్గాలలో ఒక దానిని ఆ దేవుడికి సరిపడిన దారిని ఎన్నుకోవడం నీ చాతుర్యం అది నీ నైపుణ్యం సరే, ఇప్పుడు ఈ కోర్టువారి ముందున్న కేసు చూద్దాము ఈ సందర్భంలో పీత తెనాలిలో ఒక బామ్మగారివద్దకు వెళ్ళి చేరాడు'

నోటి సిగరెట్టు నేల రాలగా—" "తెనాలికి! ఢిల్లీనుండి! ఎవరో ఒక బామ్మకోసం!!!" అని మెల్లవారిగా ఆశ్చర్యపడ్డాడు డాక్టరు

"డాక్టరూ! ఆ ఆరు ఆశ్చర్యార్థకాలలో ఒయిదనవసరం" అని కత్తెర ప్రయోగించాడు దిన పత్రికలో సహాయ సంపాదకుడయిన చలపతి వివరించసాగాడు

'ఆ బామ్మ దగ్గర కెట్లాగో వెళ్ళి చేరిన పీత— "బామ్మగారూ, బామ్మగారూ మరేమో నేను ఢిల్లీవాణ్ణి ఢిల్లీలో మీ అమ్మాయీ వాళ్ళు బాగున్నారు మీ మనవడు రుమ్ముమ్మన బడికి వెళ్ళిపోతున్నాడు—" అనేశాడు

"కళ్ళజోడు తగిలించుకుని నేలి ముసుగు సవరించుకుని బామ్మగారు ఈ శాల్తీని పరకాయించి చూసి "నాయనా! మా అమ్మాయీ, అల్లుడూ ఢిల్లీలో బాగున్నారన్న విషయం నిన్ననే పత్రికలో చూశాను కాని నాకు ఒక్క మనవరాలే ఉందిగాని మనవడేలేడే? అదీగాక ఆ గుంట ముండకు మూడేళ్ళయినా నిండలేదే బడికి ఎట్లా వెళ్తుంది చెప్మా—!" అని విస్తుపోయింది

"హిహ్హి! సరే బామ్మగారూ! ఈకాలపు ఫేషను ల్నన్నాయి చూశారూ వీటివల్ల మానవ జాతిలో ఆడ ఏదో మగ ఏదో తేల్చుకోవడం కష్టమయి పోతుందంటే నమ్మండి!"

"అవున్నాయనా, ఉర్కి పోయేకాలం వచ్చేసింది దేశానికి"

"బాగా చెప్పారండి! మరీ మూడేళ్ళకే బడేవి టున్నారుకదూ? అదీ ఒక ఫేషనే! ఎటొచ్చీ మీ మనవడు—అదే మనవరాలు నిజంగా బడికి వెళ్ళి పోవడంలేదుగాని, సంచి ఒకటి భుజాన తగిలించుకుని మాటి మాటికీ బడికి వెళ్తానంటూ బయల్దేరుతుందిట—ఆ మాటే చెప్ప వచ్చా నిందాక" అని సర్ది చెప్పాడు పీత

"నా తల్లీ! నా బంగారో! మా చిట్టికి ఎంత తెలివో, ఎంత తెలివో!"

"అంతా వాళ్లమ్మ పోలికలున్నాయండీ! ఆవిడ, మీ అమ్మాయిగారున్నారే ఎంత తెలివి ఎంత మర్యాదా "... చ్ఛొచ్ఛొచ్ఛో! అంతా మీ పెంపకం అనుకోండి"

తలావూచారు బామ్మగారు

"మాటల సందర్భంలో బామ్మగారూ, మీ అమ్మాయి నాతో చెప్పారు (ఎపుడు చెప్మా! దీపావళి ముందు రోజు కాబోలు)—మీరుష వత్తులు మహా బాగా చేస్తారుష మీరు చేసినంత నాజూకుగా, గట్టిగా అందంగా వత్తులు ఇంకెవరూ చేయర్ట నిజంగా మీ వ్రేళ్లలోనే ఆ నైపుణ్యం కన్పిస్తూందిస్మండీ!"

"ఆ, నా పిండం!" అని ముసుగు ఇంకొంచెం ముందుకు లాక్కుంది బామ్మగారు "కూచో కుండానే మాట్లాడుతున్నావబ్బాయ్ కూచో మరి! దాహనికి కాస్త నీరు మజ్జిగ ఇచ్చేదా—'

"అబ్బే అవన్నీ ఎందుకండీ? మీలాటి పెద్దల ఆశీస్సులుంటే అదే చాలండి" అని తల వంచి బామ్మగారి పాదాల ముందరి నేలను స్పృశించి కళ్ళకద్దుకున్నాడు పీత

"నా నాయనే! ఎంత బుద్ధిమంతుడివే! ఏమిటో, ఈ కాలంలో నీలాగా వినయమూ విధేయతా గల కుర్రవాళ్లే లేరబ్బాయి కూచో వస్తా!" అని ఆమె లోపలికి వెళ్ళింది

సహ తన జీతం పెరిగినట్లే అని పీతకు తెలుసు నెలకు యాభై చొప్పున 24 నెలలకు ఎన్ని రూపాయలు అని ఎక్కాలు వల్లించసాగాడు

రెండు నిముషాల తర్వాత ఒక పళ్లెంలో రెండు కజ్జికాయలూ, గ్లాసులో మజ్జిగ తెచ్చింది బామ్మగారు

కజ్జికాయలూ మజ్జిగ సేవించి, ఆ పూటకు అక్కడనుండి నిష్క్రమించి మరుసటిరోజు మళ్ళీ అవతరించి, ఇంకో గంటసేపు బామ్మగారి వత్తులను, నాళ్ళింటి కజ్జికాయలను మజ్జిగను ఘనంగా మెచ్చేసుకుని, ఆమెచేత వాళ్ళమ్మాయికో ఉత్తరం రాయించి, అది పట్టుకుని ఢిల్లీకి వచ్చేసి అమ్మాయి గారికి ఆ ఉత్తరాన్ని అందజేస్తే ఆ అమ్మాయి గారు వాళ్ళ అమ్మను గురించి బోలెడు కబుర్లు చెప్పిన ఈ కుర్రవాడిని గురించి వాళ్ళాయనకు చెప్పగా ఫలానా దేవుడయిన వాళ్ళాయన ఒకవారం తర్వాత తన ముందుకొచ్చిన కాగితంమీద 'ఎస్!' అన్నారు

ఆ "ఎస్!" ఫలితంగానే రెండేళ్ళ వెనకనుండి పీత జీతం నెలకు యాభై చొప్పున పెరిగింది అని ముగించాడు చలపతి"

"అబ్బా!" అని ఆశ్చర్యంలో పడ్డారు శౌనకాది మహామునులవంటి శ్రోతలు

రేడియోలో హిందీ పాటలు మొదలయ్యాయి

ఈలోగా వంటవాడు వేడి వేడి ఉప్మా తీసుకొచ్చాడు అందరూ అటు మళ్ళారు పంచదారతో కొందరు ఆవకాయతో కొందరూ, నిమ్మ పండు రసం కలుపుకొని కొందరూ ఉప్మా తిన నారంభించారు సభాసదులు ఉప్మా సేవిస్తుండగా, పీతాంబరంవంటి మేధావికేదయినా మంచి బిరుదు ఇవ్వాలని అన్నా డొక సభ్యుడు అవునవునన్నారందరూ ఈశబ్ద కార్యక్రమాన్నేమీ వినిపించుకోకుండా అతి తీవ్రమైన ఏకాగ్రతతో రెండు ప్లేట్ల ఉప్మా తర్వాత మూడవ దానిని ...ప్పుడు ... ముందుంచుకున్న చలప సూతమునివలె పలికాడు

"అయ్యలారా! మీరు హడావిడిపడి బిరుదిచ్చేయకండి! తత్పూర్వం వాడిని తన్నేవాడి కథన్నే వాడి కథ వినదగునెంతైనా—" అన్నాడు

అని ఉప్మాలో అల్లం ముక్క వస్తే ప్రక్కన ఉన్న కాఫీలో అద్దుకుని దాన్ని నమిలాడు కంసుడిని చంపి కళ్లెగర వేశాడు నాదస్ మీసాలు

"ఎవడు వాడు? ఏ మా కథ" అని ప్రశ్నించాడు డాక్టరు ఆ పూటకు ఇరవై రెండవ సిగరెట్టు ముట్టిస్తూ

తీరా మూడవ ప్లేటు ఉప్మా ముగిసింతర్వాత కొంచెం కాఫీతో గొంతు తడిసి, వేరు సెనక్కాయలు రెండు నమిలి గొంతు సవరించాడు చలపతి

"వాడు రెండు రెక్కలవాడు! మూడేళ్ళలో జీతం రెండు వందల రూకలనుండి పంద్రెండు వందలకు పెరిగిన కథకు నాయకుడు!" అని వేరుసెనక్కాయలున్న కాగితపు సంచిని కంసుడి కందించాడు చలపతి

సదస్యులందరూ వారు వారు చేస్తున్న పనులను మానేసి కళ్ళు పెద్దవిచేసి, చెవులకు పదును పెట్టి కూర్చున్నారు

చలపతి ఆరంభించాడు

"వీడి పేరు ఇంద్రజిత్తు అనుకుందాము గుమాస్తాగా జీవితంలోకి అడుగు పెట్టిన ఇతగాడికి చిన్నప్పటినుండి ఆశలూ, ఆశయాలు దండిగా ఉండేవి అవి మనసులోనుండి జీవితంలోకి రావాలంటే నీతీ, నిజాయితీ అన్న ముళ్ళకంపలు అడ్డు రాగలవని తెలుసుకున్నాడు. వాటిని తొలగించ నిశ్చయించాడు అనాటినుండి అతడు పెరగ నారంభించాడు

ఒకా నొక శనివారంనాడు పొద్దున దిన పత్రికలో పడిన ప్రకటన చదివాడు ఇంద్రజిత్తు అందులో ఒక ఉద్యోగం— 'డిప్యూటీ' మేనేజరు అనబడినది, నెలకు 450 రూపాయల జీతం గలది అతడిని ఆకర్షించింది ఆ ఉద్యోగానికి కావాల్సిన చదువులు, అర్హతలు అనుభవాలు ఏవేవో నాలుగంగుళాల మేరా నిండా ఉన్నాయికాని, అతడు వాటి విషయం పట్టించుకోలేదు అందుకే అతడు 'పెద్ద' వాడవసాగాడూ అని చెప్పాను

సరే!

డిప్యూటీ మేనేజర్ ఇరవై ఏడవ శాఖలో. దీనికి దేవు డెవరు? అని ఆలోచించాడు ఇంజి.

టెలిఫోను డైరెక్టరీ తీసుకుని ఆ దేవుడి చిరునామా రాసుకున్నాడు మర్రోజు ఆదివారం. ఇంజి వినాయకరావుగారింటికి వెళ్ళాడు

"రావోయ్ రా! నేనే నీ దగ్గరకు రావాలనుకుంటున్నా" అన్నారు వినాయకరావ్ సోఫామీద నుంచి లేస్తూ

"అబ్బెబ్బె, మీరు కూచోండి! మా ఆఫీసుకు టెలిఫోన్ చేయిస్తే నేను వచ్చి వాలేవాడినిగా" అన్నాడు ఇంజి ఇంకో సోఫాలోకి వాలుతూ ఆ గది గోడలమీద ఉన్న పటాలు నిశ్శబ్దంగా నవ్వసాగాయి.

"ఏమీ లేదోయ్. ఇదుగో, ఈ 'మొసాల్టా—

ఇండియా మైత్రి సంఘం' వాళ్ళ వార్షికోత్సవం ఎల్లుండిట నన్ను అధ్యక్షుడిగా పిలిచారు!' అని నసిగారు వినాయకరావ్

"దాందేం ఉందిలెండి—రేపిపాటికి ఇచ్చేస్తాను మీకు"

"ఆరు పేజీలుంటే చాలు, అంత కన్న వద్దు ముఖ్యంగా వెనుకటి శతాబ్దాలలో మన దేశాల మధ్య ఎట్లాంటి సంబంధాలున్నాయో కాస్త చూడు మన దేశపు కుండ పెంకు వాళ్ళ రాజధానిలో దొరకడం, వాళ్ళ భాషలో ఒక పుస్తకం తిరుపతి లైబ్రరీలో ఉండడం, లాటి అంశాల మీద 'ఎంఫసైస్' చేయాలి—"

"అట్లాగేలెండి! మీ పద్ధతి నాకు తెలియదా—బ్రహ్మాండమయిన ఒకటో రకం 'స్పీచి' ఇస్తాను మీకు"

"అచ్ఛా అచ్ఛా! ఇంతకూ ఈ మొసాల్టా దేశం ఎక్కడ ఉందన్నావూ పసిఫిక్ ఖండంలోనా ?"

"కాదండీ పసిఫిక్ మహా సముద్రం మధ్య సొమాల్టా ద్వీపం ఉంది ఈ మొసాల్టా దేశం అంటార్కిటికా ఖండంలో ఉంటూంది మొన్నీమధ్యనే స్వాతంత్ర్యం వచ్చింది కూడాను—"

"మరే! అవునవును లదేదో డెలిగేషన్లో వెళ్ళినప్పుడు ఈ దేశాన్ని చూచినట్లున్నాను—"

చిరునవ్వుతో తల వూచాడు ఇంజి

వినాయకరావ్ దీర్ఘాలోచనలో పడ్డారు సోఫా విడిచి ఇటు అటూ పచారు చేయసాగారు ఇంజి కూడా లేచి గోడవారగా నిల్చున్నాడు

రెండు నిముషాల తర్వాత వినాయకరావు అన్నారు. "అదే ఆ 64 వ శాఖలో ఖాళీ వచ్చేట్నుందోయ్ ఎపుడు వస్తుందా అని చూస్తున్నా విన్న నర్సింగ్‌హోంకు ఫోన్ చేస్తే చంద్రవర్ధన్ కేసు కాస్త గొడవగానే ఉందన్నాడు, ఆ డాక్టరు"

'వోహో!' అన్నట్లు తల వూచాడు ఇంజి

"ఇవాళ పొద్దున నేనే వెళ్ళి చూసి వచ్చా చంద్రకు ఒంటిమీద స్పృహ లేదు" అని అర నిమిషం ఆగి అన్నా రాయన—"చంద్ర తర్వాత

రెండు రెక్కలవాడు

ఆ శాఖలోకి వెళ్ళాలని ఆలోచన ఏర్పాట్లన్నీ చేశాననుకో—"

"చాలా మంచిదండి ఆ శాఖలో మీలాటి ధీశాలులూ, ధర్మరాజులూ ఉంటేనా, అది ఈపాటికి ఎంత విస్తరించి ఉండేదనీ!" అని పెదవుల్ని నాలుకతో తడిపాడు ఇంజి

తల వూచారు వినాయకరావ్

"తప్పక మీ రయిపోతారులెండి"—అని వినాయకరావుగారి దగ్గరసా వచ్చి—"చంద్రవర్దన్ కొచ్చిన జబ్బుకు మన దేశంలో మందుల్లేవుట—" అని గ్యారంటీ ఇచ్చాడు ఇంజి

"ఆ శాఖలోకి వెళ్ళిపోతే ఒక్కసారి మన దేశం వైపు 'ట్రిప్పు' వేసుకుని శ్రీశైలమూ, తిరుపతి వెళ్ళి వచ్చేస్తాను"

"అబ్బా! ఏం మత సహనమండీ మీది—" అని మెచ్చుకున్నాడు ఇంజి

—కాస్సేపు తర్వాత, తాను వచ్చిన పని విషయము మాట్లాడకుండానే, అక్కడినుండి వచ్చేశాడు ఇంజి సోమవారంరోజు ఆఫీసుకు సెలవు పెట్టాడు ఒకటి, రెండు పుస్తకాలు తిరగవేశాడు మొసాల్టా దేశం గురించి రెండు పేజీలూ, మన దేశంమీదొక పేజీ, స్నేహం, బాంధవ్యం పునాది భవిష్యత్తు వంటి పదాలు పేజిన్నరా, ఖాళీస్థలం ఒక పేజీ కలిపి మొత్తం అయిదారు పేజీల 'స్పీచి' తయారుచేసుకుని, రాత్రి రాత్రి దానితోబాటు వినాయకరావ్ ఇంటికి వెళ్ళాడు

ఆ 'స్పీచి' చదివి వినాయకరావు బ్రహ్మానందరావయిపోయారు "భేష్!" అని వీపు తట్టారు

ఆ వీపు స్వంతదారుడయిన ఇంజి ఇదియే అదను అని తెలుసుకుని శనివారం దినపత్రికలో వచ్చిన డిప్యూటీ మేనేజర్ ఉద్యోగం విషయం చెప్పాడు

"ఒహో! ఇంతకూ ఏం క్వాలిఫికేషన్ కావాలంటాడూ ?" అని అడిగారు వినాయకరావ్ 'స్పీచి' ని మడిచి డ్రాయర్లో పెడుతూ

"లెక్కల బి ఎస్‌సీ కావాలిట" అని నసిగాడు ఇంజి

"ఐస్సీ! నువ్వేమిటి, ఎసెల్సీ అయిందా ?"

"అదేవిటండీ, పీ యూ సీ లో రెండు పార్ట్సయిపోతేనూ" అన్నాడు ఇంజి తన 'డిగ్నిటీ' దెబ్బతిన్న స్వరంతో

"వో యబ్బో! పీయ్యూసీ అయిందేం!! ఇహనేం అడ్వాన్సు, ఇంక్రిమెంట్లు లడగవచ్చు"

"మీ దయ!"

"ఇంతకూ ఆ శాఖ ఏవిటీ—"

"ఇరవయ్యేడండీ"

"ఇరవయ్యేడా, ఎవరిదబ్బా ?"

"శాక్యసింహవర్మ అని"

"వోహో, వర్మనా ? ఫరవాలేదు నే చెబుతాలే. రేపు క్లబ్బులో కలుసుకుంటాను, అప్పుడు చెబుతా—వర్మ మంచివాడు తప్పక చేసి పెడతాడు"—

—సరే, ఏతావాతా ఎట్లాగయితేనేం, మండలం లోపుగా ఇంజి డిప్యూటీ మేనేజరయి కూచున్నాడు.

["ఆ ఉద్యోగం జీతం ఎంత ?" అన్నాడు కంసుడు

"జీతం నాలుగు వందల ఎనభై అనుకో. అలవెన్సులూ అవీ కలిపి ఆరువందల దాక వస్తాయి"

"అయితే ఇది 'ఇంటర్వెల్' అన్నమాట" అన్నాడు పన్నెండు వందల జీతం కథ వింటున్న డాక్టరు

చలపతి వంటవాడిని కేకేశాడు వనస్పతి డబ్బా తీసుకురమ్మన్నాడు అందరూ ఆశ్చర్యపోయారు. డబ్బా వచ్చింది న్యూస్‌పేపర్‌ని టేబిల్‌మీద పరచి దానిమీద డబ్బాని తిరగపోశాడు చలపతి

అందరూ బిస్కెట్లు నమలసాగారు


చలపతి మళ్ళీ మొదలుపెట్టాడు

"ఆరువందల పడిలో పడ్డ ఇంజి జీవన విధానం మారింది అవివాహితుడే అయినా నెలకు 200 రూ లు అద్దె ఇచ్చి ఒక బంగళా తీసుకున్నాడు. ఇంటిని పెళ్ళిపందిరిలా అలంకరించాడు ఒకటి రెండు గదుల్ని మెత్తగా, మత్తుగా మరింతగా పెళ్ళికూతురిలా అలంకరించి ఉంచాడు రేడియోగ్రాము, టెలిఫోన్, రెఫ్రిజిరేటర్ వంటి సౌకర్యాలు ఏర్పరచాడు

అక్కడినుండి నెలకొకసారన్నా తన ఇంట్లో 'పార్టీ' లివ్వడం ఆరంభించాడు

పార్టీలంటే రెండు ఆవడలూ, ఇంత కారప్పూసా, వో కప్పు కాఫీ ఇచ్చి అరగంటలో ఇంటికి పంపేసే పార్టీలు కావు ఇంజి ఇచ్చేవి ఘాటయిన పార్టీలు డబ్బు నీరుగా ఖర్చయే పార్టీలు మనిషి ఆలోచన గాలిగా తేలిపోయే పార్టీలు భుక్తాయాసంతో, పానాయాసంతో కదలలేనివాళ్ళంటే వాళ్ళ విశ్రమింప విడిదినిచ్చే పార్టీలు విడిదిలో ఏకాంతం భరించలేని వారికి ఏ కాంతయో 'కంపెనీ' ఇవ్వగల పార్టీలు

. ఇక చూచుకోండి! ఇంజి పరపతి పెట్రోలు పోసిన మంటలా పెరిగింది సంవత్సరం తిరిగేలోగా, 'అనుభవించడానికే జీవితం, అందుకు అడ్డం వచ్చేదంతా నాన్సెన్స్' అని నమ్మేవాళ్ళెందరో ఇంజి ఇచ్చే పార్టీలకు అపురావురుమని



ఎదురుచూడడం మామూలయింది జీవితంలో తాను ఏర్పరచుకున్న నిర్ణయం ఇంతటి సత్ఫలితాల నివ్వడం చూచిన ఇంజి అశ్వమేధయాగానికి పూనుకున్న చక్రవర్తిలా ఉప్పొంగిపోయాడు జటిలమైన లెక్కకు సరైన సమాధానాన్ని సులభంగా కనిపెట్టిన వాడివలె ఉత్సాహంతో నిండిపోయాడు

సరిగ్గా పదునాలుగునెలల తర్వాత ఇంజివున్న ఆఫీసులోనే, అవతలివైపు శాఖలో ఒకపెద్ద ఉద్యోగం 'జే ఏ ఒ' అన్న పేరుగలది ఖాళీ అయింది ఇరవైమంది ఇంజనీర్లు, ఇద్దరు డాక్టర్లూ, ఎనభై మంది గుమాస్తాలూ ఉన్న పెద్ద విభాగాన్ని నడపాల్సిన బాధ్యత గల ఉద్యోగం అది దానికి ఎం ఏ ఉండాలన్నారు. ఇంకా ఏదో డిప్లొమా అన్నారు అయిదేళ్ల అనుభవం అన్నారు

ఆ ఉద్యోగానికి 'పై పెద్ద' అయిన పరంజోతిగారు ఇంజికి గాఢమిత్రులు కనుక ఇంజి ఒక చొక్కా విడిచి ఇంకొకటి తొడుక్కున్నంత సులభంగా ఈ క్రొత్త ఉద్యోగంలోకి వెళ్లిపోదామని అనుకోవడంలో ఆశ్చర్యంలేదు ఎటొచ్చి 'రూల్స్' అనే క్షుద్రదేవత లేడిశాయిగా, వాటికి మహానైవేద్యం బదులు ఇన్ని అక్షింతలయినా పడేయాలి ఆ పడేయడం పరంజ్యోతి గారికి కూసువిద్య ఆ విద్యను మళ్లీ ఒకసారి ప్రయోగించ ప్రారంభించారాయన

మొదటి అంశం, ఆ ఉద్యోగం ఖాళీ అయిన విషయం పత్రికలలో ప్రకటింపబడకుండా చూడడం పత్రికల కెక్కితే దేశపు ఏ మూలలో ఏ గ్రద్ద ఉన్నదో, ఉద్యోగాన్ని ఎగరేసుకుపోతుందో ఏమో ? కనుక పత్రికలదాకా ఈ ఖాళీ విషయం వెళ్లకుండా చేయాలి ఈ చేయడాన్ని చాల చాకచక్యంతో చేశారు పరంజ్యోతి 'మన శాఖలోనే ఇందుకు అర్హులయినవా రెందరో ఉన్నారు గనుక ఈ ఉద్యోగాన్ని ప్రకటించి తద్వారా డబ్బు ఖర్చుపెట్టడంవలన మూడవ ప్రణాళిక ఖర్చు పెరగడం తప్ప మరొక లాభం ఉండదు అందువలన డిపార్ట్‌మెంటల్‌గానే ఒక సర్క్యులర్ పంపితే సరిపోతుంది—' అని ఆ ఫైల్‌మీద రాశారు పరంజ్యోతి

సర్క్యులర్ తయారు చేయించారు ఉద్యోగానికి దరఖాస్తులు పెట్టుకోవడానికి ఆఖరి తేదీ మేనెల అయిదవ తారీఖు అన్నారు ఆ శాఖోద్యోగులున్న రెండు మూడు బయటి ఆఫీసులకు ఆ సర్క్యులర్‌ను త్వరగానె పంపించారు గాని, ఆ నగరంలోనే రెండుమైళ్లవతల ఉన్న వారి శాఖకే చెందిన సూపరింటెండెంట్ కార్యాలయానికి దానిని మే 3 వ తారీకు దాకా పంపలేదు

ఎందువలన ?

ఆ సూపరింటెండెంట్ ఆఫీసులో సూర్యశేఖరం అన్న మనిషి ఉన్నందున ఆ మనిషికి ఈ ఖాళీ అయిన ఉద్యోగానికి కావలసిన అర్హతలన్నీ ఉన్నందున

కాని సూర్యశేఖరం అన్నవాడు కాస్త చురుకయినవా డవడంవల్ల ఈ ఖాళీ విషయం మిత్రుల ద్వారా తెలియగానే తన దరఖాస్తు, సర్టిఫికెట్ కాపీలు వగైరా సరుకునంతా సిద్ధంగా ఉంచుకుని మే మూడవ తారీకు పొద్దున తమ ఆఫీసుకు ఆ సర్క్యులర్ వచ్చిన అరగంటలో, వాటిని సూపరింటెండెంట్ వారికి అందించేశారు

అందించి సూర్యశేఖరం బయటికొచ్చిన అయిదో నిముషానికి, సూపరింటెండెంట్ ఫోన్ చేశారు "ఏందోయ్ ! అనుకున్నంతా అయింది"

"ఏమిటి, వాడు కాగితాలన్నీ ఇచ్చేశాడేమిటి ?"

"ఆహా ! పన్నెండు సర్టిఫికెట్లూ, ఆ విషయం మీద ఏవో రెండు పుస్తకాలు రాశాడట అవీ ఇచ్చాడు అంతా కలిపి రెండున్నర కిలోగ్రాములకు తక్కువ ఉండదని నా అనుమానం" అన్నారు సూపరింటెండెంట్

"అబ్బా !! అయితే మరి " అని రెండు నిముషాల మౌనం తర్వాత ఇంజి ఒక సలహా ఇచ్చాడు సూపరింటెండెంట్‌గారికి

మొత్తంమీద మే నాలుగవ తారీఖున సూర్యశేఖరం దరఖాస్తు పరంజ్యోతిగారి ఆఫీసు చేరే సరికి దానిమీద— "ఈ సూర్యశేఖరం అన్న కుర్రవాడు అఖండ ప్రజ్ఞావంతుడు ఈ ఆఫీసుకు మూలస్తంభం వంటివాడు ఇతడు లేకపోతే ఆఫీసు దెబ్బతింటుంది కనుక ఒకవేళ, దరఖాస్తు పెట్టుకున్న ఈ ఉద్యోగానికి ఎన్నుకున్నా, ఇతడిని విడిచిపెట్టడం కష్టమవుతుంది—ఇట్లు తమ విధేయుడు, సూపరింటెండెంట్" అన్న తాత్పర్యం గల మాటలు రాసి ఉన్నాయి !

ఒకడు : మీరు డాక్టరవ్వాలని ఉందా ?

మరొకడు : ఆఁ ! ఏం చేయమంటారు ?

మొ. వా : అయితే వెంటనే ఓ, పది రూపాయలు అప్పివ్వండి !

జి యల్ కాంతారావు (గుంటూరు)

ఆ రాత్రి ఇంజి అందమయిన కలలు కంటూ నిద్రపోయాడు

కాని సూర్యశేఖరం అన్న కుర్రవాడు చురుకయినవాడు గనుక సూపరింటెండెంట్‌గారు తన దరఖాస్తుమీద ఒలికించిన 'ప్రశంసా' వాక్యాలను ఎట్లాగో పసిగట్టినవాడయి, మరుసటిరోజు అనగా మే అయిదవ తారీకు పొద్దున్న ఆఫీసుకు వెళ్లి వెళ్లగానే, 'నిన్నటి నా దరఖాస్తుకు ఈ నా విజ్ఞాపన కూడా జతపరచవలసినది' అంటూ సూపరింటెండెంట్ వారికో కాగితం ఇచ్చాడు

అందులో—'ఒకవేళ నేను ఆ పెద్ద ఉద్యోగానికి ఎన్నుకోబడితే, సూపరింటెండెంట్ వారి ఆఫీసులోని నా ఉద్యోగానికి రాజీనామా ఇవ్వ సంసిద్ధుడను' అని రాసిఉంది

["వహ్వా ! వహ్వా !" అని కరతాళధ్వని చేశాడు వాల్‌రస్ మీసాలు

మల్లయుద్ధం మంచి పట్టులోకి దిగినంత ఉత్సాహంగా ఉంది పురుషోత్తానికి సిగరెట్టు తాగి ఎనిమిది నిముషాలయిపోయిందన్న దారుణ సత్యాన్ని మరచిపోయి వింటున్నాడు డాక్టరు

చలపతి చెప్పుకుపోసాగాడు]

"ఈ సూర్యశేఖరం చూశావూ, ఎంతపని చేశాడో" అని ఫోన్‌మీద ఇంజికి చెప్పారు సూపరింటెండెంట్

ఇంజికి కాస్త ఇరుకున పడ్డట్లయింది

అయితేనేం, అన్ని జటిల సమస్యలకూ తిరుగులేని అస్త్రం తెలిసినవాడు గనుక దానిని ప్రయోగించాడు అప్పటికప్పుడు నిర్ణయించేసుకుని రాబోయే ఆదివారంనాడు తన ఇంట్లో జరగబోయే పార్టీకి సూపరింటెండెంట్‌గారిని పిలిచాడు పరంజ్యోతి గారినీ, గెయిక్వాడ్‌నూ, చోప్రానూ, బార్నెసునూ ఇంకో ఇద్దరు ముగ్గురినీ ఆహ్వానించారు అందరూ సరే అన్నారు

సూర్యశేఖరం తన మానాన తాను ఇంట్లో కూచుని ఇంటర్వ్యూకి చదవసాగాడు ..

ఆదివారం వచ్చింది

పార్టీ రసకందాయంలో పడింది, జోరుగా సాగుతూంది

"ఇంటర్వ్యూ జూన్ ఇరవైయో తారీకునాడు ఉంటుందోయ్" అని ఇంజిని ప్రక్కకు పిలిచి చెప్పారు పరంజ్యోతి

"జూన్ ఇరవయ్యా ?" అని గడ్డం గోక్కున్నాడు ఇంజి

"ఏం, టైం చాలదా 'ప్రిపరేషన్' కూ ?" అన్నారు పరంజ్యోతి

ఆ జోక్‌కు తామూ నవ్వేసి చేతిలోని గ్లాసుని నాంపల్‌కు అందించేసి పలికాడు ఇంజి ఏదేమీ లేదు అదేదో డెలిగేషన్‌లో కెనడాహో కంబోడియాహో వెళ్లమన్నారు నన్ను జూన్ పదిహేడున బయలుదేరాలిట—"

"ఓసీ !" అని నిముషం పూర్కాలి ఇంజి వీపు తట్టి—"ఐస్ ! అయితే దాన్దేం ఉంది, జూన్ పదిన ఏర్పాటు చేయిదాము సరేనా—" అన్నారు పరంజ్యోతి

"హా జూన్ పదయితే మంచిది మీకు చాలా థాంక్స్ !" అంటూ ఆయన చేతిలోని గ్లాసులోకి తన 'కృతజ్ఞత' ని పోశాడు ఇంజి అక్కడ నుండి కదిలాడు ముందు గదిలో గెయిక్వాడ్, బార్నెసుల అవసరాలు గమనించసాగాడు

రాత్రి పదకొండయింది

పరంజ్యోతి వెళ్ళబోతుంటే— "రాత్రికి ఇక్కడే వుండిపోరాదాండీ ?"— అన్నాడు ఇంజి

"అబ్బే, లేదోయ్, నిన్ననే మా ఆవిడ గారినుండి ఎచ్చేసింది" అని దీనంగా చూశారు పరంజ్యోతి

ఇద్దరూ నవ్వారు.

బార్నెస్ సోఫామీద పడివున్నాడు. ఆయన సర్కారువారికో సలహాదారుడు ఒక రాయబారి బావమరది గెయిక్వాడ్ ఏకాంతంలోకి వెళ్ళిపోవడానికి సిద్ధంగా వున్నాడు చోప్రాకు 'వేవిళ్ళు' వచ్చాయి!

పరంజ్యోతికి టాటా చెప్పాడు ఇంజి.

జూన్ మూడవ తారీకున ఆఫీసులో తన గదిలో కూర్చున్న పరంజ్యోతిగారి గుండె అర నిముషం అల్లల్లాడింది 'ఉఫ్, ఎంతయినా తన క్రిందివాడు! అతనితో మాట్లాడ్డానికి భయమేమిటి'—అని అంతరాత్మను జోకొట్టి, టేబిల్‌మీద ఉన్న చీటీని ఇంకోసారి చూసి, కాలింగ్‌బెల్ నొక్కారు

బంట్రోతు రాగానే "ఇదిగో, ఈ చీటీ పంపిన ఆయన్ని లోపలికి రమ్మను" అన్నారు.

(1) (2) (3) (4) (5) ... 3-50. ... 2/-.

ARHANT BOOK DEPOT,

26, ALIGARH (U. P.)

... 11-50 ... 27/-.


Sex Specialists (Estd 1904)

... 24 ...


(Diabetes Mellitus) ... (Diabetes Insipidus) ...

VENUS LABORATORIES (A. M.)

P. O. Box No 587 Calcutta-1.







218-D. ... 30. ...

TEL NPC 829

రెండు రెక్కలవాడు

బంట్రోతు బయటికి వెళ్లగానే సూర్యశేఖరం లోపలికి వచ్చాడు

"నమస్కారం సార్ !" అన్నాడు

పరంజ్యోతిగారు చాల సీరియస్‌గా లావుపాటి రిపోర్టులో ఏదో గుర్తు పెట్టుకుంటున్నవారల్లా తల పైకెత్తి చూచి "నువ్వా—?" అన్నారు.

"సూపరింటెండెంట్ ఆఫీసులో ఎస్ ఎస్ ఒ నండి"

"ఏమిటి పని ?"

"జూన్ పదవ తారీఖున జే ఏ ఒ. ఉద్యోగం తాలూకు ఇంటర్‌వ్యూ ఉందండి అందుకు పిలిచిన వారిలో నేను లేనండి"

"అదెట్లా తెలుసు నీకు ?" అని అడిగారు పరంజ్యోతి

"ఇంటర్‌వ్యూకి రమ్మని నాకు తెలిసిన ఒకరిద్దరికి పిలుపు వచ్చిందండి కాని నాకు రాలేదు"

"అయితే ?"

"ఆ ఉద్యోగానికి కావాల్సిన అర్హతలన్నీ నాకున్నాయండి కనుక కనీసం ఇంటర్‌వ్యూ అయినా రావాలండి"

"ఆమాట నువ్వు కాదు, నీపై ఆఫీసర్లనాలి అదీకాక నువ్వు నన్ను చూడ్డానికి మీ ఆఫీసర్ అనుమతి తీసుకోవాలి తెలుసా ?" అని గొంతు హెచ్చించారు పరంజ్యోతి

"అనుమతి తీసుకునే వచ్చానండి !"

"అయినా ఆఫీసువేళలో వచ్చి నీ పనీ, నాపనీ పాడుచేసేవాడివి, నువ్వేం ఆఫీసరువయ్యా ?"

మరయితే సాయంకాలం ఆరింటికో లేక ఆదివారం పొద్దున్నో వస్తే మీరుండరుగా—అందామన్పించింది కాని, సూర్యశేఖరం ఆమాట అనలేదు

"సర్లే నువ్వెళ్లు చూస్తా !!"

"క్షమించండి సార్ ! థాంక్స్ సార్ !" అని వెళ్లిపోయాడు సూర్యశేఖరం

పరంజ్యోతి అర్జెంటుగా ఇంజితో మాట్లాడారు

"ఇంక లాభంలేదోయ్, అతడి పేరు చేర్చక తప్పదు—" అన్నారు

"అంతా మీ దయ" అన్నాడే కాని ఇంజి గుండెల్లో ఇంజన్లు పరుగెత్తాయి

ఇంటర్‌వ్యూకి తన్ను పిలిచే ఉత్తరం కోసం సూర్యశేఖరం కళ్లల్లో వత్తులు పెట్టుకొని ఎదురుచూశాడు

జూన్ ఎనిమిది, శనివారం సాయంకాలం వాళ్లాఫీసుకు సీలువేసిన కవర్ వచ్చింది అందులో 'ఆ' ఉత్తరం ఉందని సూర్యశేఖరానికి తెలుసు కాని ఆ కవర్‌ని చింపే అధికారం సూపరింటెండెంట్ వారిది ఆ ఉత్తరంమీద ఎంతకంపెట్టి సూపరింటెండెంట్‌గారే ఇవ్వాలి తన చేతికి కాని ఆ కవర్ వచ్చేసరికి ఆయన ఆఫీసులో లేరు రాత్రి ఎనిమిదింటిదాక కూర్చున్నాడు, సూర్యశేఖరం కాని సూపరింటెండెంట్‌వారు దయచేయలేదు

—అదే సమయానికి సినిమా థియేటర్‌లో ఇంటర్వెల్ వేళయింది తమ మధ్యగా కూర్చున్న శశికళ మీదుగా వాలి ఇంజితో "పాపం, పసివాడు!" అని నవ్వారు సూపరింటెండెంట్

"ఎల్లుండి ఇంటర్‌వ్యూ ! రేపేమో ఆదివారం!! భలే" అని వికటాట్టహాసం చేసినవాడు ఇంజి.

"ఎల్లుండి నేను ఆఫీసుకు సెలవు పెడ్తున్నా" అని ప్రకటించారు సూపరింటెండెంట్.

"అమోఘం !" అని శశికళ వీపు తట్టాడు దామె ఆమె ఎడమచేతి మీది సూపరింటెండెంటు గారి చేయి బరువెక్కింది దీపాలు ఆరాయి. సినిమా మళ్ళీ మొదలయింది

—సోమవారం పొద్దున అనగా ఇంటర్‌వ్యూ రోజున ఆఫీసుకు వెళ్లి అక్కడ సూపరింటెండెంట్‌గారు లేకపోవడం చూచిన సూర్యశేఖరం పరంజ్యోతిగారికి ఫోన్‌చేసి, ఆయనగారి గర్జనలూ మూలుగులూ విని, ఆఖరుకు సూపరింటెండెంట్ గారి టేబిల్‌మీద— పెద్ద దొర శ్రీ పరంజ్యోతి గారి ఆదేశానుసారం తానాపూట ఇంటర్‌వ్యూకు వెళ్తున్నట్టు, ఉత్తరం రాసిపెట్టి హుటాహుటిని టాక్సీలో పడి ఇంటర్‌వ్యూ ఆరంభమవడానికి అయిదే అయిదు నిమిషాలుండనగా ఆ చోటును చేరినవాడాయెను !

["బ్రేవో!" అని చప్పట్లు కొట్టారు పురుషోత్తమూ, డాక్టరూ

"ఆరంభింపరు నీచ మానవుల్—" అని భర్తృహరి సుభాషితాన్ని పాడ నారంభించాడు వాల్‌రస్ మీసాలు కాని చలపతి అడ్డంపడ్డాడు కథతో]

"ఆ ఇంటర్‌వ్యూకు వచ్చిన అయిదుగురిలో ముగ్గురు ఎందుకూ కొరగానివారు ఒకతడు రిటైరవడానికి ఆర్నెలలు బాకీ ఉన్నాయి ఇంకొకతడు ఉద్యోగానికి సంబంధించిన అర్హతలు లేనివాడు మూడవ వ్యక్తి అడిగినవాటికి సమాధానాలివ్వని దిష్టిబొమ్మ పోతే ఇహ ఇంజీ, సూర్యశేఖరమూ మిగిలారు

ఇంటర్‌వ్యూ ముగిసింది !

ఆ రాత్రే ఇంజి తన ఇంట్లో ఘనాతి ఘనమూ, ద్రవాతి ద్రవమూ అయిన పార్టీ నిచ్చాడు అందరూ వచ్చి ఆనందాన్ని గ్లాసుల్లో పోసుకు తాగారు ! అందం నడుము చుట్టూ చేతులు వేశారు అక్కడికి వినాయకరావూ వచ్చారు, లిల్లీ రోజాని చూసి నాయిక రాజయిపోయారు !

మానవసాధ్యమైన ప్రయత్నం చేసిన సూర్యశేఖరం నిశ్చింతగా పడుకుని నిద్రపోయాడు

అయిదు రోజుల తర్వాత ఇంజి చేతికి ఆర్డరు వచ్చింది అతడు కొత్త పదవిని అలంకరించాడు అతడి జీతం పన్నెండు వంద లయింది !"

—అని ముగించాడు చలపతి !

సభ్యులందరూ గొల్లున శహారు గొంతుల్లో నల్లజెండాలతో

"దారుణం!" అన్నాడు పురుషోత్తం.

"నాన్సెన్స్ ! సూర్యశేఖరం సుప్రీంకోర్టుకు వెళ్లాలి !" అని హుంకరించాడు డాక్టరు.

"చేతికి కాగితం రాకముందే అతడికి ఫలితం ఎట్లా తెలిసింది ?" అని గోల పెట్టాడు కంసుడు

"కావలసిన అర్హతలున్నవాడుండగా బొత్తిగా అర్హతలు లేనివాడు ఎట్లా ఎన్నిక అయ్యాడు ?" అని పునాదిరాయివంటి ప్రశ్న వేశాడువాల్‌రస్‌మీసాలు.

ఈ కుర్రసంత నంతా ఓపికగా భరించాడు చలపతి కాస్త సద్దు మణిగాక చెప్పాడు "మీరందరూ రెండు పనులు చెయ్యాలి ఒకటి, తక్షణమే ఐసు వేసుకుని నిమ్మరసం త్రాగాలి. రెండు, మీ ఆలోచనలు రెండు దశాబ్దాల వెనపడి ఉన్నాయిని తెలుసుకోవాలి ఇహ అసలు విషయం . అర్హత లున్నాయా లేదా నిర్ణయించేది ఆ బాధ్యతగల కమిటీవారు. వారు నిర్ణయించిన తర్వాత సుప్రీంకోర్టువారే గాదు శ్రీమన్నారాయణుడైనా ఏమీ అనబోడు"

"అయినా ఇంతటి ఘోరం ." అంటూ ఆరంభించిన కంసుడికి ఆగమని సంజ్ఞచేసి ఇంకా చెప్పాడు చలపతి "ఆ కమిటీకి వినాయకరావ్ అధ్యక్షులనీ , గెయిక్వాడ్ బార్నెసులు సభ్యులనీ తెలిస్తే మీరింత గొడవపడరు"

అందరూ మళ్ళీ నెత్తిన నోరు పెట్టుకొని అరిచారు ఆశ్చర్యపడ్డారు

"మధ్య, రెండు రెక్క లేవిటి ?" అన్నాడు పురుషోత్తం కథారంభానికి వస్తూ.


"మద్యమూ మదవతీ—"

"అయితే మరీ, 'మమ' అనుకుని కార్యరంగంలోకి దూకుతాడందూ ?" అన్న కంసుడిని మెచ్చుకుంటున్నట్లు చూశాడు చలపతి

"అయినా సరే, అతడు సుప్రీంకోర్టుకు వెళ్లి ఉండాలి—" అన్నాడు డాక్టరు మళ్లీ

"సూర్యశేఖరం సుప్రీంకోర్టుకు వెళ్లలేదు గాని స్వీడెన్ వెళ్లాడు అక్కడ స్థిరపడిపోయాడు" అని తెలిపాడు చలపతి

శ్రోతలా పూటకు పీతను మరిచారు ! ★



"మీలాంటి పెద్దలు మామూలు పుస్తకాలమీద ఆటోగ్రాఫ్ వెయ్యటమేమిటి ! ఈ చెక్‌మీద



పర రక్త ప్రమేళనము

వైజ్ఞానిక గాథాశతి

15

డాక్టర్

1809వ సంవత్సరం ఫ్రెంచివారికీ ఆస్ట్రియా వారికీ జరిగిన ఏస్పర్న్ యుద్ధంలో నెపోలియన్ చక్రవర్తికి అభిమానపాత్రుడైన మార్షల్ లేనీస్ పెద్ద దెబ్బ తిన్నాడు. షెల్ దెబ్బకి అతని కాళ్ళు రెండూ తునకలై రక్తనాళాలు తెగిపోయాయి. శస్త్రవైద్య శిఖామణి డాక్టరు లార్రీ గుర్రమెక్కి అతని దగ్గరకు దౌడు తీశాడు. మార్షల్ లేనీస్ అప్పటికి ఇంకా ఊపిరి తీస్తున్నాడు. మార్షల్ సహచరుడు అన్నాడు "డాక్టర్‌జీ మార్షల్‌ని రక్షించండి ఏ మందు వాడవలసినా సరే చక్రవర్తి ఆదేశమది" డాక్టరు పెదవి విరిచాడు "లాభములేదు మార్షల్ నెత్తురు చాలా చాలా పోయింది" లేనీస్ చచ్చిపోయాడు

1812 లో బరోడినో యుద్ధంలో ఒకే (పెద్ద) రక్తనాళం తెగిన తుచ్‌కోవ్ సేనాని రక్తనష్టం వల్లనే చచ్చిపోయాడు. డాక్టర్ మెలఖాప్ తాను వచ్చిన తర్వాత రక్తము కారిపోకుండా ఆపేడు కాని ఏమి లాభము? అప్పటికప్పుడే చాలా నెత్తురు పోయింది. ఆ నష్టాన్ని భర్తీ చేయలేకపోయారు

1818 లో కడుపులోని పుట్టకురుపుతో తన ముందు ఆపరేషన్ బల్లమీద పడుకొని ఉన్న రోగిని చూస్తూన్న డాక్టర్ ఏంగ్రిడ్ మనస్సులో రెండు గాథలూ మెరిశాయి. యుద్ధభూమి కనక ఆ సేనానుల శరీరాలకు ఎక్కించడానికి నెత్తురు లేకపోయింది. ఇక్కడ తన అనుచరుడు నెత్తురు ఇస్తానన్నా డాయెను, చిన్న జంతువులకు రక్తప్రదానము నష్టము చెయ్యలే దాయెను! ఈ రోగి డోకులతోనూ, నీరసముతోనూ చావుకి సిద్ధముగా ఉన్నాడు. ఇతనికి నెత్తురెక్కించడము వల్ల పోయేదేమిటి? డాక్టర్ ఏంగ్రిడ్ ఈ కేసులో మనిషి నుంచి ఈ రోగికి నెత్తురెక్కించడానికి నిశ్చయించి, ఎక్కించాడు. రోగి అప్పటికి కోలుకున్నాడు! అదే నట (రష్యాలో) మనిషికి మొదటి పరరక్త ప్రదానము చేసిన ప్రయోగము

కడుపులోని ఒఱపు చిట్లి కడుపు రక్తస్రావిత మైన కేసులో ఆపరేషను చేసి చిట్లిన చోటిని శుభ్రముచేసి కుట్టిన తర్వాత కూడా నెత్తురు చాలకపోతే ఒక వాస్తుశిల్పికి ఇతరుల నెత్తురు సూది ద్వారా ఎక్కించారు. గాజు పాత్రలో నెత్తురు క్రమంగా దిగుతూ రోగి శరీరంలోనికి ఎక్కుతూంటే రోగి పెదిమెలు గోళ్ళు దిగువ వేళ్ళూ ఎరుపెక్కాయి. ఆ శిల్పి బ్రతికేడు

ఈనాడు పరరక్త ప్రమేళనము (Blood-Transfusion) వల్ల చాలా ప్రయోజనాలు సాధిస్తున్నారు. శరీరములోని జీవకణాలకు ఆహార స్వీకారం చెయ్యడానికి ఆక్సిజను కావాలి, మకిలి ఎప్పటికప్పుడు వదలిపోతుండాలి. నెత్తురు శరీరంలోని జీవకణాలన్నిటికీ ఆక్సిజను సప్లయి చేస్తుంది. మకిలిని కడిగి తీసుకుపోతుంది. నెత్తురు చాలకపోతే జీవకణాలకు ప్రాణవాయువు అందదు. అవి మాలిన్య కలుషములై పోతూంటాయి. మెదడులో ఈ ఖరాబు జరిగితే శ్వాస కేంద్రము శిథిలమైపోతుంది. రోగి చచ్చిపోతాడు. ఆరోగ్యవంతుడి నెత్తురు రోగి నాళాలలోనికి ఎక్కిస్తే ఈ అపాయము నివారణ కావడానికి వీలు. కొత్త నెత్తురు జీవకణాల పునరుజ్జీవనానికి సాయపడుతుంది. మకిలిని మూత్రపిండములలోనికి తీసుకుపోయి వదులుతుంది.

కడుపులోని ఒఱపు చిట్లి, నెత్తురు చిమ్ముకుపోయిందని తెలిసినప్పుడు రోగులకు పరుల నెత్తురు ఎక్కిస్తే అది మాత్రము గాయంలోంచి చిమ్ముకుపోదా? అని సందేహము కలుగుతుంది కాని, ఎన్ని కేసులలోనో చిన్న చిన్న ఒఱపులు చిట్లి ఉన్నా, పరరక్త ప్రమేళనము నెత్తురు చిమ్ముకుపోవడాన్ని ఆపింది! నెత్తురు ఎక్కించడము వల్ల రక్తనాళాలు ఉబ్బడమే కాక—గాయాన్ని మాన్పడము కోసము వాటికి సహజంగా ఏర్పడి ఉన్న—ఎంకోచ శక్తి కూడా వృద్ధి అవుతుందన్న మాట

పైనించి ఎక్కించిన నెత్తురుకి ముద్దగట్టే గుణము ఎక్కువగా అలవడుతుంది. గాయము నుంచి బయటబడేటప్పుడు ఈ నెత్తురు ముద్దగట్టి రక్తస్రావాన్ని ఆపేస్తుంది

రోగానంతర బలహీనతా, శరీరపు ఒఱపూ వంటి కేసులలో డాక్టర్లు పరరక్తమును రోగి నాళంలోనికి ఎక్కించడము కద్దు. పర రక్తములోని ఆల్బుమిన్ రోగి జీవకణాలకు మేర పుడెబ్బ కొట్టుతుంది. బలహీనపు ఆల్బుమిన్ కణాలు నశించి రాలిపోయి నెత్తురుతో మూత్రపిండాలలోకి తద్వారా బయటికి వెళ్లిపోతాయి. కొత్త కణాలు చేరడముతో సూక్ష్మ కణాలు చురుకుగా పని చేస్తాయి, రోగి కోలుకుంటాడు

కోల్‌గ్యాసు (బొగ్గు కాలిన గాలి) కిక్కిరిసి స్మృతితప్పి పడిపోయిన రోగి నెత్తురు కొంత విడిచి కొత్త నెత్తురు ఎక్కించడమువల్ల రోగి బ్రతకడము కద్దు. ఆ గ్యాసు పీల్చితే అది నెత్తురులో ప్రవేశించి శరీరములోనూ, మెదడులోనూ ప్రవేశించి చలన ప్రేరక కేంద్రాల్ని శిథిలము చేస్తుంది. కండరాలు కదలవు. ఏమిటో అపాయము జరుగుతోందని తెలిసినా చలనము సాధించే నరాలు స్తంభించడమువల్ల రోగి కదలలేక అలాగే పడిఉండి క్రమంగా చైతన్యము నశించి చచ్చిపోతాడు (అందుకే బొగ్గుల కుంపటి రగిలే గదిలో తలుపులు మూసుకుని పడుకున్న విద్యార్థిని నెల్లూరులో చచ్చిపోయింది). అలాంటి కేసులలో డాక్టర్లు ముందు కలుషితమైన నెత్తురు కొంత తోడేసి, కొత్త నెత్తురు ఎక్కిస్తారు. కాలుష్యము పల్చబౌతుంది, నవశక్తి అందుతుంది. ఈ ప్రక్రియ అంటువ్యాధుల రోగ క్రిములు వ్యాపింపజేసే విషాన్ని పల్చన చెయ్యడానికి కూడా పనికివస్తుంది. ఒళ్ళు కాలినప్పుడూ పనికివస్తుంది ★

అపస్వరం



మూలం త్రివేణి

అనువాదం శర్వాణి

జరిగిన కథ

పసితనంలోనే కన్నవారికి దూరమైన మీర, పెదనాన్న కృష్ణయ్యగారింట్లో పెరిగి పెద్దదవుతుంది. గోపీ అన్నయ్యలాగా తను కూడా డాక్టర్ చదవాలని కలలు కంటుంది కానీ ఆ కలలు ఫలించకుండా శాముతో మీర వివాహం జరిగిపోతుంది. మనస్సులోని డాక్టరవాలన్న కోర్కె తను యింటర్ ఫస్ట్ క్లాసులో పాసయిందని తెలియగానే బలవత్తరమౌతుంది ఆ కోర్కెను భర్తతో చెప్పినా ఫలితం లేనందున గతాన్ని కొంత మరవచ్చునే వూహతో పల్లె స్త్రీలకు విద్యాబోధన చేయాలని సంకల్పిస్తుంది కానీ, అదీ నెలరోజులైనా సరిగా నడవక మూలపడుతుంది మీరను చూడ్డానికొచ్చిన స్నేహితురాళ్ళు పల్లె వాతావరణానికి మురిసిపోతారు. శాము ప్రవర్తన వలన మీరకు అతనిమీద విపరీతమైన ద్వేషభావం కలుగుతుంది కాని అతనిలో కొంత మంచితనాన్ని కూడా చూస్తుంది మీర పిల్లలంటే తనకున్న అయిష్టాన్ని తెలియబరుస్తుంది కాని పాప పుట్టిన తర్వాత తనకు తెలియకుండానే మాతృసహజమైన వాత్సల్యం ఏర్పడుతుంది మీరలో. వాడిపోయిన శాము, మీరల అనురాగలత వీణ మూలంగా తిరిగి కొత్త చిగుళ్ళు తొడుగుతుంది పొద్దుగడవని పల్లె జీవితం ఇప్పుడు క్షణం తీరని విధంగా తయారవుతుంది మీరకు

15

వీణ ఏడుపు విని గదిలో నుండి గబగబా బయటికి వచ్చింది మీర మీర దగ్గరికి రాగానే, వీణ పెద్దగా కళ్ళు తెరచి, తల్లి కట్టుకున్న ఎర్రటి జార్జెట్ చీరవేపు చూడసాగింది చీర ఎరుపు రంగు, ఎదురుగా కనిపించిందేమో, వీణ ఏడ్పు ఆపి, చీరవేపే చూస్తోంది క్రమంగా ఏడ్పు మాని, తల్లి చీర కుచ్చెళ్ళను పట్టుకుని లాగుతూ నవ్వసాగింది అప్పటినుండి శాముకు జార్జెట్ అంటే అభిమానం కలిగింది ఈ సంఘటన నెమరువేస్తూ, శాము

"నీ కూతురికి జార్జెట్ అంటే ఇష్టంకదూ? అందుకని .."

"అంటే పెళ్ళాంమీద ప్రేమకోసం కాదన్నమాట, చీర తేవటం? కూతురిని మెప్పించటానికి కదూ?"

"ఎందుకైతే నీ కొచ్చిన నష్టమేమిటీ? చీర నీకేగదా?" అని ముగించాడు శాము

వీణ సంవత్సరపు పుట్టినరోజు పండుగ అతి వైభవంగా జరిగింది. శాము రైతాంగమంతా తృప్తిగా చిరోటీ లడ్డూలతో భోజనంచేసి,

"జానకమ్మ ఇట్లాటి నూరు పండుగలు సేసుకొని పిల్లల్ని కని, సల్లంగా బతకాల" అని దీవించారు

ముసలి నంజవ్వ, "పుట్టినరోజే ఇంత గొప్పగా సేశారే, ఇక పెళ్ళంటె ఎట్టా సేస్తారో?" అంది.

"వారికేటి తక్కువ? భగవంతు డిచ్చాడు, సేస్తారు" అంది మాదవ్వ

చిన్నారి వీణ చమికీ కుట్టిన నల్ల సిల్కు ఫ్రాకు, తెల్ల సిల్కు పైజమా వేసుకుని, ముద్దులు మూటగడుతూ, అందరి కళ్ళకూ పండుగ చేసింది నల్ల సిల్కుమీద వేసుకొన్న ముత్యాలు కెంపులూ పొదిగిన నెక్లేసు, కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది చెవుల్లోని కమలాల లోలక్కులు, అప్పుడే వికసించిన కమలాల్లా వూగుతున్నాయి చిరునవ్వులు చిందిస్తున్న వీణకు, ఎంత దృష్టి తీసినా తనివి తీరలేదు, తల్లిదండ్రులకు కూతురి అందాన్ని చూసి, తల్లి హృదయం పొంగిపోయింది

* * *

మీర అప్పుడప్పుడూ వీణకు పాఠాలు నేర్పేది వీణ నెత్తి టేబిల్‌మీద కూర్చోబెట్టి "చేతులు కట్టమ్మా రాణీ" అనగానే, వీణ రెండు చేతులూ కట్టుకుని ఠీవిగా తల్లివేపు చూసేది

"ఒక్కట్లు చెప్పు"

వీణ వచ్చీ రాని ముద్దుమాటల్లో "ఒకటి .. రెండూ ఐదు" అంది

"ఊహూఁ, రెండయ్యాక మూడు తరువాత?"

"నాలుగు"

"మీ కూతురెంత చక్కగా చెబుతూందో విందురుగాని రండి" శామూను పిలచింది, మీర ఏదో పనిలో ఉన్న శాము వచ్చి,

"ఏమిట్రా జాని? ఏం చేస్తున్నావ్?" అన్నాడు

"వీణ ఒక్కట్లు చెపుతుంది, వినండి."

"నేను వినాలంటే జాని నాకు లంచమివ్వాలి"

మీర అక్కరతో వీణవేపు చూస్తూ "వీణా, నాన్నకు ఓ ముద్దిస్తే ఒక్కట్లు వింటారుట ఏం?" అంది

వీణ తన రెండు చేతులనూ శాము మెడ చుట్టూ వేసి, ముద్దు పెట్టుకుంది

"ఈ ముద్దు కారంగా ఉందే" అన్నాడు శాము.

వీణ ఇంకోసారి ముద్దెట్టుకుంది

"ఇది పుల్లగా ఉందమ్మా, మరోటి .."

" . . . . . . "

"ఇది చప్పగా ఉందే? నాకు తియ్యటి ముద్దు కావాలి."

వాళ్ళిద్దరి సరసాన్ని చూస్తున్న మీర "ఎంతని వేధిస్తారు బిడ్డనూ? ఇక చాలించండి" అంది

వీణ, శాము అడిగినన్ని ముద్దులు గురిపించి, ఒక్కట్లు చెప్పింది

రెండేళ్ళు గాలిలో ఎగిరిపోయే ఈకలాగా తేలిగ్గా వెళ్ళిపోయాయ్ తల్లిదండ్రుల ప్రేమ వాత్సల్యాలలో, వీణకు రోజూ పండుగలాగే గడిచిపోతోంది

ఒకరోజు మీర బాలబోధిని, వీణ ముందు పెట్టి "చదవమ్మా" అంది

"ఉహూఁ నేను చదవనూ ఆడుకోవాలి"

"ముందు చదువుకొని, తరువాత ఆడుకుందూ ఏం?"

"ఊహూఁ"

"నాన్నారితో చెపుతా నుండు"

వీణ బుగ్గలు సొట్టలుపడేలా నవ్వి "నాన్నారు మంచివారు నన్ను తిట్టరుగా" అంది

"నేనే కొడతాను"

"కొట్టూ చూద్దాం" వీణ ప్రవాహాని కెదురుగా నిలచి, రాతిలా కూర్చుంది

"ఏం చేయనమ్మా ఈ మొండిపిల్లనూ" అని ముద్దులు గురిపించింది, మీర

"సరే ఆడుకో అయితే"

"నువ్వూ రా"

"నీకో కొత్త ఆట కుడతానుగా! నువ్వాడుకో పో"

"నువ్వత్తేగాని ఆడను"

మీర వీణతో ఆడుకోసాగింది వీణ మంచం పక్కలో కూర్చొని "ఛాత్" అంది మీర అటూ ఇటూ వెతికినట్టు నటించి,

"నేను వోడిపోయాను, చిట్టీ" అంది

వీణ బయటికి వచ్చి చప్పట్లు కొడుతూ నవ్వింది

తలకు నూనె రాచుకుంటూ గదిలో కొచ్చాడు శాము అద్దంముందు నుంచుని క్రాపు దువ్వుకొని ఈల వేస్తూ,

"జానీ, ఏం చేస్తున్నావ్?" అన్నాడు.

"ఆడుకుంతున్నా"

"నేనూ రానా?"

"రా"

వీణ దాక్కుంది శాము, మీర వెతికినట్టుగా నటించి, "వోడిపోయాం" అన్నారు వీణ బయటికి వచ్చి గెంతుతూ "నేనే గెల్చా" అంది

"గెలిచినవారు వోడిపోయినవారి కేదైనా ఇవ్వాలట"

శాము వీణ మొహం దగ్గరగా తన తల వంచి, చెంప అందించాడు వీణ అతనికో ముద్దిచ్చి "అమ్మా, నీకో" అంది

"నువ్వు నా కిచ్చింది, నే నమ్మకిస్తాలే" అంటూ మీరను దగ్గరకు లాక్కున్నాడు శాము

వీణ ఎరికిణీలు, ఫ్రాకులూ మోకాళ్ళపైకి పోయాయి దాని కాళ్ళను మేము మరుగుపరచలేమంటూ నవ్వాయ్ వీణ సిల్కు పైజమాలూ, బనీన్లు రోజురోజుకూ పొట్టవసాగాయ్

అయిదేళ్ళ వీణ, తల్లి శిక్షణలో, ఇంగ్లీషు, కన్నడం, అక్షరాలను చిన్నచిన్న పద్యాలనూ, తేలికరకం లెక్కలనూ నేర్చుకుంది అయిదేళ్ళా శామూ

మురలకూ, అయిదు చిర వసంత మాసాలు.

"వీణా, వీణా, పాలు తాగుదువుగాని, రామ్మా"

మీర పాల గ్లాసు చేతిలో పట్టుకుని, వీణకోసం వెతకసాగింది. వీణ ఋంగమూతి పెట్టుకుని, పాత సామానులు పెట్టిన గదిలో తల్లికి కనిపించకుండా ముడుచుకొని పడుకుంది. మీర ఎంత పిలుస్తున్నా పలుకలేదు

"వెంకమ్మగారూ, వీణను చూశారా ?"

"లేదే ! వంటింటివేపే రాలే దసలు"

"బోరా. బోరా. పాపాయి ఏదిరా"

సోఫా కుర్చీలు దుమ్ము దులుపుతున్న బోరడు, "నే చూడలేదండమ్మగోరూ" అన్నాడు

మీర కోపంతోనూ, కంగారుతోనూ, "మెల్లిగా లేదంటావేం ? అవధానిగా రింటికి వెళ్లిందేమో చూసిరా"

బోరడు అయిదు నిమిషాల్లోనే తిరిగి వచ్చి, "అక్కడ లేదండమ్మగోరూ" అన్నాడు

మీరకు దిక్కు తోచలేదు కళ్లల్లో నీళ్లు తిరిగాయ్ వణుకుతున్న కంఠంతో,

"ఎక్కడికి వెడుతుంది ? ఒక్కరోజూ నాతో చెప్పందే ఇల్లు కదల్లేదే ! వెళ్లు తొందరగా వెళ్లి అయ్యగారిని తీసుకుని, ఇక్కడున్నట్టుగా రా" అంది

"గాబరాతో రొప్పుతూ ఇంట్లోకి ప్రవేశించిన శామూ, మీరను ఓదారుస్తూ "ఎక్కడికీ వెళ్ళుండదు ఇంట్లోనే ఉంటుంది, బహుశః" ఇల్లంతా వెతకసాగాడు సామాన్లు పడేసిన గదిలో చేతి బండిలో కళ్లు మూసుకుని పడుకున్న కూతురిని చూసి, కడుపు తరుక్కుపోయింది, శాముకు

"జానీ" అన్నాడు మృదువుగా వీణ మాట్లాడ లేదు

"ఎవరేం చేశారమ్మా, మా బుజ్జిని ?" అంటూ కూతురిని ఎత్తుకొని, పరికిణీ దుమ్ము దులిపి బయటికి తీసుకొచ్చాడు. మీర కళ్లల్లోని నీరు ఆనందభాష్పాల్లా మారిపోయాయ్. ప్రేమతో వీణను ముద్దెట్టుకుంటూ,

"చిట్టి తల్లీ. క్షణంలో గుండె బద్దలయ్యేలా చేశావే దామ్మా, పాలు తాగుదువుగానీ" అంది

వీణ శాము భుజంమీద తల పెట్టుకుని, — "ఉహూ. నాకు పాలొద్దు" అంది.

"మరింకేం కావాలి ?"

"నాకు కాఫీనే కావాలి అమ్మ ఇవ్వదు"

శాము వీణ తల నిమురుతూ "కాఫీ వద్దమ్మా, జబ్బుచేస్తుంది" అన్నాడు.

"ఉహుఁ మరేమో, అమ్మా, నువ్వూ కాఫీనే తాగుతారుగా !"

"మాకు చిన్నప్పటినుండి అలవాటుకదా అందుకని తాగుతాం"

"ఉహుఁ అమ్మా, నువ్వూ ఏది తాగితే నా కదే కావాలి పాలొద్దు"

శాము నిస్సహాయుడై మీరవేపు చూశాడు

మీర, "సరే ఈరోజు నుండి నేనూ, నాన్నారు కూడా పాలే తాగుతాం" అంది

దంపతులు కూతురికోసం పాలు అలవాటు చేసుకోక తప్పలేదు

సాయంత్రం షికారు వెళ్లటానికి వీణను ముస్తాబు చెయ్యసాగింది మీర ఉంగరాల జుత్తును బ్రష్‌తో కొద్దిగా సర్ది బాబ్‌లా మెడమీదికి వదిలేసింది నీలం పసుపు కలిసిన జరీ అంచు పట్టు పరికిణీ తొడిగి, అదేరంగు పట్టు బనీను తొడిగింది చెవుల్లోని కమలాలూ, మెడలోని ద్రాక్షగుత్తుల నెక్లెసూ ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నట్టున్నాయి. చిన్ని పాదాలను తన తొడమీద పెట్టుకొని నల్లటి బూట్లు తొడిగి, బుగ్గమీద ముద్దెట్టుకుని,

"నాన్నారికి చూపించిరా చిట్టీ" అంది. మీర కూడా ముస్తాబయ్యాక ముగ్గురూ షికారుకు బయలుదేరారు పల్లెటూరి ఆడవారు రోజూకో అలంకారంతో చిన్ని ఉమలా అలంకరించుకుని బయలుదేరే వీణను అబ్బురంతో చూసేవారు. వీణ తల్లిదండ్రు లిద్దరి వేలు తన చిన్న చేతులతో పట్టుకుని ఇద్దరిమధ్యా నడచి వచ్చేది కొన్ని దూరం అలా నడిచి చెరువు దగ్గరి రాతిబండ మీద కూర్చున్నారు ముగ్గురూ. మీర, శాము ఏదో మాట్లాడుకుంటున్నారు రోజూ వంద ప్రశ్నలతో వేధించే వీణ ఈరోజు మౌనంగా ఉంది కొన్ని చీకటి పడగానే మీర లేచి,

"ఇంటికి వెడదాం రండి వీణకు స్వెటర్ కూడా వెయ్యాలా. చలిగాలి వీస్తోంది" అంది.

"నాన్నా"

వీణ గొంతు నీరసంగా ఉంది.

"ఏమిటి జానీ ?"

"కాళ్లు నొప్పిగా ఉన్నాయి"

శాము రాతిబండమీద కూర్చున్న వీణను ఎత్తి భుజంమీద పడుకోబెట్టుకుని టవల్ కప్పాడు.

ఇంటికి వెళ్లేసరికి వీణ నిద్రపోయింది మీర వీణ పక్క దులిపి వేసింది. వీణని పడుకోబెట్టి వెచ్చగా కప్పింది. వెంకమ్మగారు ముగ్గురికీ కంచాలు పెట్టారు.

మీర అవి చూసి,

"వీణ కంచం తీసెయ్యండి నిద్రపోయింది. పాలు పొయ్యిమీదే ఉంచండి. తరువాత పాలు ఇస్తాను" అంది.



అపస్వరం

భార్యాభర్తలిద్దరిమధ్య ఎక్కువ మాట ల్లేకుండానే భోజనం పూర్తయింది వీణ మధ్యన ఉంటే ఎన్నో మాటలతో ఇద్దర్నీ నవ్విస్తూ ఉండేది సరదాగా భోంచేసేవారు. వీణ కబుర్లు లేని భోజనం ఇద్దరికీ రుచించలేదు

కాస్సేపయ్యాక మీర పాలగ్లాసు తీసుకుని గదిలోకి వచ్చింది "వీణా" అంది మెల్లిగా. వీణకు మెలకువ రాలేదు

"పాలు తాగమ్మా" అంటూ వీణ నుదుటిమీద చెయ్యి వేసింది వేసిన చెయ్యి కాస్సేపు స్తబ్ధంగా ఉండిపోయింది కుడిచేతిలోని పాలగ్లాసు కిందబెట్టి శాము దగ్గరకొచ్చి,

"వీణకు జ్వరం తగిలినట్టుంది" అంది

శాము లేచివచ్చి మీర గొంతు, నుదురు ముట్టి చూశాడు

"రేపు పండితులవారికి కబురు చేస్తాను" అన్నాడు

మీరకు దుఃఖం ఆగలేదు

"నాకు భయమేస్తోందండీ ఈ నాటు వైద్యంలో నమ్మకంలేదు నాకు మైసూరినుండి మంచి డాక్టరుని తీసుకురండి ఎంత డబ్బయినా పరవాలేదు" అంది

"చూద్దాం తెల్లవారని" అన్నాడు శాము, ఏదో మామూలు జ్వరమేనన్న ధోరణిలో మీర వీణను బలవంతంగా లేపింది వీణ కళ్ళు ఎర్రగ ఉన్నాయి

"పాలు తాగమ్మా"

"... .. .."

"కొంచెం తాగు తల్లి"

"ఊహుఁ "

మీర చూపు నెక్లెస్‌మీద పడింది.

"ఏదమ్మా, గొలుసు తీస్తాను"

"ఊహుఁ తియ్యొద్దు"

"వేసుకునే పడుకుంటే ముత్యాలు రాలిపోతాయి తల్లీ"

వీణ తన నెక్లెస్ నోమారు చూసుకుని "ఊహుఁ గొలుసు నా మెళ్ళోనే ఉండని తియ్యకమ్మా" అంది

"ఉండనివ్వు" అన్నాడు శాము

తెల్లవారినా వీణ జ్వరం తగ్గలేదు ఒక్క రోజుకే వీణ నిప్పులో పడ్డ పువ్వులా వాడిపోయింది శాము పండితులవారిని పిలిపించి మందిప్పించాడు రెండోరోజుక్కూడా జ్వరం తగ్గనేలేదు మీర దిక్కుతోచక పక్క దగ్గరే కూర్చుండిపోయింది శాము,

"ఏంచేయను మీరా ?" అనడిగాడు.

"మైసూరికి వెళ్ళి, మంచి డాక్టర్ని తీసుకు రండి

"అలాగే చేస్తాను ఏదో మామూలు జ్వరం తగ్గిపోతుందిలే _అనుకున్నాను"

"అమ్మా! నాన్నెక్కడికి వెడతారమ్మా" వీణ అడిగింది

"మైసూరికి వెళ్ళి మంచి డాక్టర్ని తీసుకు వస్తారమ్మా"

"నాకు బొమ్మలు, పళ్ళూ కావాలమ్మా"

"ఓ, అన్నీ తెస్తాను నువ్వు మాత్రం పండులా మందు తాగెయ్యాలి"

శాము తొందర తొందరగా అన్నం తిని స్టేషన్‌కి బయలుదేరాడు. మీర వీణ పక్కనుండి కదల్లేదు వెంకమ్మగారు రెండు మూడు మార్లు మీరను భోజనానికి లేపే ప్రయత్నం చేశారు కాని మీర మాత్రం వీణ పక్కనుండి కదల్లేదు గడ్డానికి చెయ్యి ఆన్చి వాడిపోయిన వీణ మొహం వేపే చూస్తూ కూర్చుంది వీణ మెడలోని నెక్లెస్ చూసి,

"గొలుసు తీసేస్తానమ్మా, మెడకు గుచ్చుకుంటుంది" అంది

"ఊహుఁ ఇదంటే నాకు మహా ఇష్టం. నా మెళ్ళోనే ఉండాలమ్మా"

వెంకమ్మగారు కంచంలో అన్నం కలిపి తెచ్చి మీరను,

"కాస్త ఎంగిలిపడు మీరా బెంగెట్టుకోకు అందర్నీ భగవంతుడు చల్లగా చూస్తాడు" అన్నారు

వీణ ఆశగా కంచంవైపు చూస్తూ,

"అమ్మా, ఏమన్నం అదీ ?" అనడిగింది

"బంగాళాదుంపల సాంబారు"

"అమ్మా నాకూ ఆకలేస్తోందే బంగాళా దుంపల సాంబారు తింటాను"

"ఇప్పుడొద్దమ్మా బంగారువు కదూ జ్వరం తగ్గాక నీకేం కావాలో అది చేయించి పెడతాగా" అంటూ కంచం తీసికెళ్ళి వంటింట్లో పడేసి వచ్చింది

శాము సాయంత్రానికల్లా డాక్టర్ని తీసుకొచ్చాడు టాక్సీలో డాక్టర్ని చూడగానే ప్రాణం లేచివచ్చినట్టనిపించింది మీరకు డాక్టర్ వీణను పరీక్షించి జ్వర లక్షణాలను అడిగి తెలుసుకుని మాట్లాడకుండా బయటికి వచ్చారు శాము,

"ఇదేం జ్వరం డాక్టర్" అనడిగాడు

"టైఫాయిడ్ కేసేమోనని అనుమానంగా ఉంది రక్తం తీసుకుని వెళ్ళి పరీక్షించాలి పాలు త్రాగించకండి పాలు విరచి ఆనీరు త్రాగించండి పళ్ళరసం ఇవ్వవచ్చు"

శాము దీనంగా "డాక్టర్, మీరు దయచేసి పాపకు నయమయ్యేవరకూ ఇక్కడే ఉండండి. మీకు అన్నిసదుపాయాలు చూసుకుంటాను." అన్నాడు

శాము మాటలు విని ఆలోచనలో పడ్డారు డాక్టరుగారు

"నేను ఉండటానికి వీలుండదు కానీ ఈ రెండ్రోజులూ నేను చెప్పిన మందూ ఆహారం ఇవ్వండి ఈరోజు రక్తం తీసుకునివెళ్ళి పరీక్షించి ఎల్లుండి వస్తాను అప్పటికీ పాప పరిస్థితి ఇలాగే ఉంటే చూద్దాం"

శాము ఇంకేం మాట్లాడలేక ఆయన్ను తీసుకొచ్చిన ట్యాక్సీలోనే పెనక్కి పంపేసి లోపలి కొచ్చాడు

"నాన్నా, బొమ్మలూ, పళ్ళూ తెచ్చావా?"

శాము తను తెచ్చిన బత్తాయిపళ్ళు, బొచ్చు కుక్క, కోడిపుంజ బొమ్మలను వీణ పక్కమీద ఉంచాడు

"కుక్క, కోడి ఎంత బాగున్నాయో! అమ్మా ఆకలేస్తుంది పళ్ళరసం ఇస్తావా?"


"ఇస్తానమ్మ ఇంకాస్సేపు ఆగి తాగుదువుగాని" అని మీర శామువైపు చూసి

"డాక్టర్ని ఇక్కడే ఉంచుకుంటే బావుండేది" అంది

"ఎంతో చెప్పిచూశాను ఎల్లుండి వస్తానని వెళ్ళిపోయాడు"

సాయంత్రం కావస్తున్నట్టల్లా వీణకు జ్వరం ఎక్కువకాసాగింది తాపానికి తట్టుకోలేక పడక మీది పొర్లసాగింది తెలివిలేని మాటలు మాట్లాడటానికి మొదలెట్టింది అది చూడలేక శాము, మీర విలవిలలాడి పోయారు మీర మనస్సులో వెయ్యి ఆలోచనలు

ఆ డాక్టర్ జ్వరం తగ్గేదాకా ఇక్కడే ఉండి పోకూడదూ? తనే డాక్టరయి ఉంటే ఇంకొకరి కోసం ఎదురు చూడాల్సిన అవసరం ఉండేదే కాదు. తనే తన వీణకు చికిత్స చేసే అవకాశం ఉండి ఉంటే డాక్టరుగా తనకున్న శ్రద్ధతోబాటు



కూతురిమీది మమతకూడా వేరే బిడ్డ పడుతున్న బాధను కొంతవరకైనా తగ్గించగలిగేది. వీణ పడుతున్న బాధనుచూసి ఆమె కడుపు తరుక్కుపోతోంది. కాని చేసేదేమీలేక శిలాప్రతిమలా కూర్చుండి పోయింది.

డాక్టరవాలన్న కోర్కె మరోసారి విజృంభించింది ఎంతోకష్టంతో అణుచుకున్న కోర్కె కట్టు తెగిన ప్రవాహంలా బయటికి వచ్చింది తనతో బాటే పెరుగుతూ వస్తున్న కోర్కెను అణచడం అసాధ్యమయింది

కాని తనున్న వాతావరణంనుండి బయట పడలేని మీర బంధిత పక్షిలా విలవిలలాడి పోయింది వెన్నెలలాంటి నవ్వులతోనూ, ముద్దుమాటలతోనూ ఇంటిల్లపాదినీ ఆనందపరిచే వీణ మంచంపట్టటంతో ఇల్లంతా బోసిపోయి శూన్యంగా ఉన్నట్లనిపిస్తోంది రెండురోజులయినా డాక్టర్ రాకపోవడంతో శాము వెళ్ళి డాక్టర్ని తీసుకొచ్చాడు ఆయనకో గది ఖాళీ చేసి ఇచ్చారు

పదిహేనురోజుల జ్వరంతో వాడిపోయింది వీణ. గులాబీరంగు బుగ్గలు తెల్లగా పాలిపోయాయి కళ్ళు గాజుకళ్ళలా ఉన్నాయి

అలాంటి స్థితిలోకూడా వీణ మెడలోని గొలుసు తియ్యనివ్వలేదు శాము, మీర కదలకుండా వీణ పక్కనే కూర్చున్నారు రోజులు ఎలా గడిచిపోతున్నాయన్న జ్ఞానమే లేదు వారికి

జ్వరం తగిలిన పదిహేనవరోజు వీణ మాట్లాడటం ఆపేసింది దీనంగా తల్లిదండ్రుల వైపు చూసేది ఆ చూపు వారి హృదయాలకు శూలంతో పొడిచినట్టుగా తగిలేది బ్రతకాలన్న ఆశ వీణ కళ్ళలో మెరిసేది

“రోగి ఎదుట ఏవరూ ఏడవకూడదు” అని డాక్టర్ హెచ్చరించారు మీర, శాము ఒకరి తరువాత ఒకరు బయటికివెళ్ళి మనసారా ఏడ్చి బరువుదించుకుని లోపలికొచ్చేవారు

డాక్టర్ వీణను బ్రతికించాలన్న పట్టుదలతో మృత్యువుతో పోరాడాడు కాని మీరకు డాక్టర్

అపస్వరం

ఇంకా శ్రద్ధచూపించి ఉండాల్సింది అనిపించింది ఇంకొకరికి అప్ప చెప్పకుండా తనే చికిత్స చేసి ఉంటే తప్పక నయమయ్యేదేమోననిపించింది.

పందొమ్మిదో రోజు వీణకు ఒంటిమీద తెలివి లేదు శ్వాసలాగటానికి ప్రారంభమయింది ఉన్న కొంచెం ఆశకూడా పోయింది. మీర అయిదేళ్ళ పిల్లగా ఉన్నపుడు తన తండ్రి మరణశయ్యమీద ఆఖరి శ్వాసవదలిన దృశ్యం మసకమసగ్గా కళ్ళ ముందు నిలిచింది. వీణస్థితి చూసి డాక్టర్ నిట్టూర్పువిడిచి

“దేవుడే కాపాడాలి” అన్నారు.

వీణ ఈస్థితిలో ఉండగా శాము అక్కడలేడు. మీర పిచ్చెత్తినదానిలా బయటకువచ్చి

“రండి, వీణ వెళ్ళిపోతోంది” అంది

శాము “క్షమించు మీరా జానిని ఈస్థితిలో చూడలేను” అన్నాడు.

ఆ సాయంత్రమే తల్లిదండ్రుల జీవితాలను ఆనందాబ్ధిలో ఓలలాడించిన వీణ, వారిని దుఃఖసాగరంలో ముంచి వెళ్ళిపోయింది మీర భవిష్యత్తు గాలిలేని బెలూనులా అయిపోయింది

సాయంత్రం బోరడు దీపాలు వెలిగించటానికి ఇంటికొచ్చేసరికి ఇల్లు రుద్రమౌనంలో మునిగి ఉంది దూరంనుండే ఇంటిప్రేత కళను చూసిన బోరడి గుండె దడదడలాడసాగింది ఒకమూల కూర్చుని ఏడుస్తున్న వెంకమ్మగారు కళ్ళు తుడుచుకుంటూ

“ఇంకెందుకు దీపం వెలిగిస్తావురా శామణ్ణా? ఇంటిదీపం ఆరిపోయిందికదరా”! అన్నారు వెక్కుతూ

“అయ్యగారి అమ్మగారి గతేటవ్వా? ఆరినెవరు ఓదారుత్తారు?”.

“దేవుడే ఓదార్చాలి”

“బిడ్డంటే ఎలాపెంచారవ్వా జానమ్మకు ఏటి తక్కువయింది? తిండానికి లేదా? కట్టడానికి లేదా? అయ్యగారికి రాజ్యమేలేటంత నేల



“వేరే చెప్పాలా... అతను చదరంగం ఆటకాడని....”

ఉంటే! జానమ్మకు బతకటానికి నేలలేక పోయిందా? రాజాలాగా పెంచారే! ఆదేవుడికి కళ్ళులేవు నా మూడేళ్ళ బిడ్డకు కడుపులో బల్ల దాని ఏడుపు సూడలేకున్నాను దేవుడు దాన్నైనా తీసుకుపోనాడు గాదు దేముడిక్కూడా తామరపూలే కావాలేమో.” అంటూ కళ్ళు తుడుచుకున్నాడు

శాము మీర తమ ఇళ్ళల్లోలాగానే గుండె బాదుకుని ఏడుస్తూంటారేమోనని గదిలోకి తొంగి చూశాడు బోరడు

గదిలోని మసకవెల్తురులో అవధాన్ల ఇంటివారూ, పండితుల ఇంటివారూ నిండిపోయారు. వారి మధ్యన ప్రాణంలేని వీణచేతిని తన చేతిలో పట్టుకుని కూర్చున్నాడు శాము అతడి కళ్ళలో చుక్కనీరు లేదు “ఏడవను, ఏడవను” అని మాటిమాటికి అనుకుంటూ గుండెరాయి చేసుకుంటున్నాడు శాము మీర అక్కడెక్కడా కనిపించలేదు

“అమ్మగోరేరి వెంకమ్మగోరూ? గదిలోలేరే!”

వెంకమ్మగారు బరువుగా నిట్టూర్చి “బిడ్డ పోగానే పిచ్చిదానిలా లేచి తనగదిలోకి వెళ్ళి తలుపులు వేసుకుంది ఇంతవరకూ బయటికి రానేలేదు దుఃఖంలో ఏం చేసుకుంటుందోనని తలుపు తట్టి పిల్చాను కాని తియ్యలేదు ” అన్నారు.

బోరడికికూడా అదే ఆలోచనలతో భయం వేసింది బిడ్డ పోయిందన్న బాధతో ఆమెకూడా ఆత్మహత్య చేసుకుంటే !” భయంతో తలుపుదగ్గర నిల్చుని “అమ్మగోరూ, అయ్యగోరు పిలుత్తుండారు” అన్నాడు మీర బదులు పలకలేదు లోపల నడుస్తున్న చప్పుడు వినపడింది. మీర తలుపు తెరచి

“బోరా, దీపం వెలిగించు” అంది

ఆమె కంఠం ఇంకా బ్రద్దలవని అగ్నిపర్వతంలా ఉంది

చీకటి మెల్లిమెల్లిగా అలుముకుంటోంది. బోరడు లాంతరు వెలిగించగానే తనో లాంతరు తీసుకుని, వీణ కట్టెలాపడివున్న గదిలోకి ప్రవేశించింది మీర గదిలోకి అడుగుపెట్టగానే అక్కడున్న వారందరి దృష్టి ఆమెమీద పడింది వీణ దగ్గరకూర్చుని ఏడుస్తున్న వెంకూ తలెత్తి మీర వైపు చూసింది మీర కళ్ళలో చుక్కనీరు లేదు. కన్నీటి రూపంలో ప్రవహించని కోపం హృదయంలో గడ్డకట్టి ఆమెను దహించివేస్తోంది. బయటికి రాని కన్నీటి వేడిమితో ఆమెకళ్ళు అగ్నిలా ప్రజ్వలిస్తున్నాయి లాంతరు మసక వెల్తురు విచిత్రంగా ఉన్న ఆమె మొహం మీదపడి పిచ్చెక్కినట్టుగా కనిపింపచేస్తోంది మీర వీణ నెత్తుకుని పల్లెలో అడుగుపెట్టి పాపకు పాలుపడుతున్న దృశ్యాన్ని, నేడు అదే వీణ మంచులా పడివున్న గదిలోకి లాంతరుతో ప్రవేశించిన మీరను పోల్చి చూసుకుంది వెంకూ కాని కన్నీరు విడవని మీర దుఃఖం ఆమెకు అర్థంకాలేదు ‘రాతి హృదయం’ అనుకుంది మనసులో

మీర నెమ్మదిగా నడిచివచ్చి బల్లమీద లాంతరు పెట్టి మొదటిలాగానే శాంతంగా బయటికి పోబోతూండడాన్ని చూసి అందరితోబాటు శాము కూడా చకితుడయ్యాడు గడచిన అందమయిన రోజులకూ, ఇప్పటి దుర్భరపరిస్థితికీ వివిధమయిన

అపస్వారం

[illegible] ప్రవర్తిస్తున్న [illegible]
దిగ్భ్రాంతుడయ్యాడు

"తల్లీ ఒక్కనిమిషం నిల్చుంటారా?"
అవధాన్లు గారన్నారు

మీార కాళ్ళు తడవడ్డాయి "ఏం?" అంది. ఆమె కంఠం సీసంలా బరువుగా ఉంది

"అంతా సిద్ధంగా ఉంది. ఆఖరుమారు పాపను చూసేయమ్మా తీసుకెడతాం" అన్నారు.

అవధానిగారు వీణ మొహం మీాది గుడ్డ తొలగించారు. తల్లిఒడిలో శాంతంగా నిద్రిస్తున్నట్టున్న వీణ దగ్గర నిల్చుంది మీార ఒక్క నిమిషం తదేకంగా వీణ మొహంవైపే చూసింది వెంటనే మంచులా చల్లగా ఉన్న వీణ బుగ్గమీాద ముద్దుపెట్టుకుని వెనుదిరిగింది వీణ మెడలోని కెంపుల నెక్లెసు దీపం వెలుగులో తళుక్కుమంది.

"ఇదేమిటమ్మా?" అంటూ అవధానిగారు మెడ దగ్గర చెయ్యి పెట్టారు. వీణ మెడలోని నెక్లెసు వడగళ్ళలా చల్లగా చేతికి తగిలింది

"శామణ్ణా, పాప మెడలో గొలుసు తియ్యా వాయినా"

ఆమాట విన్న మీారకు తలగ్రిరున తిరిగి నట్టయింది గోడను ఆసరాగా వేసుకుని నిల్చుంది శాము మొహం అటుతిప్పి

"మీారే తీసెయ్యండి" అన్నాడు.

అవధానిగారు గొలుసు తీసి మీార చేతికిచ్చారు కూతురికి ప్రాణప్రదమయిన ఆభరణాన్ని మీార శూన్యంగా ఉన్న తనహృదయానికి హత్తుకుంది

కూతుర్ని ఓదార్చటానికి బయలుదేరి వచ్చిన కృష్ణయ్యగారిని, కమ్మలమ్మగారిని మీార తలుపు దగ్గరే 'రండి పెదనాన్నా' ఇంట్లో అందరూ కులాసాయేనా? అంటూ ఆహ్వానించింది. తమను చూడగానే ఏడ్చి రాగాలెత్తే మీారని ఎలా ఓదార్చాలా అని ఆలోచిస్తూ వచ్చినవారు ఆశ్చర్యపోయారు మీార తమనుండి ఏవిధమయిన సానుభూతిని ఆశించినట్టు కనిపించలా వాళ్ళకి తమంతట తామే మానుతున్న గాయాన్ని రేపటానికి ఇష్టంలేక అక్కడున్నన్నిరోజులూ వీణ పేరెత్తకుండా జాగ్రత్తపడ్డారు. ఒకప్పుడు వీణ ఆ ఇంట్లో ఉండేదన్న మాటే మరచినట్టుంది మీార తీరు.

రెండురోజులుండి, కృష్ణయ్యగారూ, కమలమ్మగారూ ఊరికి బయలుదేరారు మీార వారిని నవ్వుతూ సాగనంపింది. అర్థంలేని ఆనవ్వు వెనక, ఆమె హృదయాన్ని దహిస్తున్న అపారవేదనను, వారు గ్రహించ లేకపోయారు స్నేహితులనుండి, బంధువులనుండి వచ్చిన సంతాపసూచన ఉత్తరాలన్నిటిని చింపనుకూడా చింపకుండా కాల్చివారసింది।

వీణ నిష్క్రమించిన రోజునుండి ఆ ఇంట్లో స్మశాన మౌనం రాజ్యమేలుతోంది శాము— మీార ఇద్దరూ మాట్లాడితే హృదయం పగులుతుందేమోనన్నట్టు ప్రవర్తిస్తున్నారు ఇద్దరూ కావాలనే ఒకర్నొకరు తప్పించుకు తిరుగుతున్నారు శాము వీణగురించి మాట్లాడతాడేమోనన్న కలవరం మీారకు, మీారను పలకరిస్తే వీణ పేరు వస్తుందేమోనన్న భయం శాముకు.

శాము రోజంతా చెరువు గట్టుమీాదనో, ఎద్దుల దగ్గరో, గానుగచెట్టు నీడలో గడిపేవాడు. ఆకలనిపించినపుడు ఇంటికి వచ్చి కాస్త ఎంగిలి పడి మళ్ళా వెళ్ళిపోయేవాడు

మీార గదిలో తలుపులు వేసుకుని కూర్చుందంటే బయటికి వచ్చేదేకాదు వెంకమ్మగారు బలవంతంచెయ్యగా చెయ్యగా కాస్త ఎంగిలి పడేది. ఓమారు రెండురోజులయినా మీార అన్నం తినకుండా ఉండటం చూసి ఆమె కంగారు పడ్డారు. బయటికివెళ్ళబోతున్న శామును ఆపి,

"శామణ్ణా మీార అన్నంతిని రెండురోజులయింది నువ్వయినా కాస్త చెపుదూ?" అన్నారు.

"అలాగా? నాకు తెలియదే!" అంటూ శాము మీార గది తలుపు తడుతూ "మీారా, మీారా" అని పిలిచాడు. (సశేషం)

సాధుపాఠం

19 వ పేజీ తరువాయి

చెప్పుకుందాము .." అన్నాడతడు. రమణ సంతోషంగా తల వూపాడు.

"ఇంతకూ మీ పేరేమిటో చెప్పారుగాదు" అన్నాడతడు.

రమణ చెప్పాడు

అతడు కూడా తన పేరు చెప్పుకున్నాడు. వెంకటరావు అని

రమణకు సంతోషంగా ఉంది.

వెంకటరావు చెప్పాడు "ఏమిటోనండీ, పెళ్ళనేది తప్పకుండా మగవాడికి జరగవలసిందేకాని, ఎంత ఆలస్యమైతే అంత లాభదాయకం. ..." అన్నాడతడు నవ్వుతూ

రమణ నవ్వలేదు

"సరిసరి లేకపోతే మీరు చెప్పండి రిక్షా వేసుకుని వస్తాను మీ ఎడ్రసు ఆరవ లైనన్నారు గాదూ. ఎన్నో క్రాస్‌రోడ్డు ఏమిటీ కనుక్కోగలను ."

రమణ, "అవసరంలేదు, నేనే వస్తానని" మర్యాదగా చెప్పాడు

"ఇంతకూ రేప్పు నేను కూడా ఆరవ లైను లోనేకదా పెళ్ళి సంబంధం చూడటం ఎవరిల్లు చెప్పమా .. ఆ. . మీకేమన్నాతెలుసాఅండి చిత్రపు వారు . చిత్రపు రామారావుగారు"

రమణకు రైలు కాస్తా పెద్ద గోతిలో పడి పోతున్నట్లనిపించింది ఎంత అణచుకుందామనుకున్నా అణగకుండా క్రోధమూ, అసూయా, దుఃఖమూ, పెల్లుబికి వస్తున్నాయి అయ్యో, అయ్యో అని మనసులో ఎంతగానో ఆక్రోశించాడు వెంకటరావు ఇతడి ముఖంవేపు చూడకుండా తనలో తానే ఆలోచించుకుంటున్నట్లు "వాళ్ళ సంప్రదాయం, చాలా మంచిదట తెలిసిన వాళ్ళందరూ కూడా అవశ్యం చేసికోదగ్గ సంబంధమనే చెప్పుతున్నారు"

రమణ ఏమీ మాట్లాడలేకపోయాడు

"ఏమంటారండీ మీరు. బహుశా మీకు కూడా తెలిసేఉండాలి ఆయన లాయరు కాబట్టి, చాలా మందికి తెలిసే ఉంటారు"

రమణ తనను తాను సంబాళించుకుని, బలవంతాన నవ్వు తెచ్చిపెట్టుకుని, "చాలా మంచి వాళ్ళు ." అన్నాడు.

వెంకటరావు పొంగిపోతూ,

"మీకు వాళ్ళతో పరిచయం ఉందా ఏమిటి? ఎప్పుడైనా వాళ్ళింటికి కూడా వెళ్ళారా ..." అని ఉత్సాహంగా అడిగాడు

"తెలుసు" అని మాత్రమే ముక్తసరిగా, ముభావంగా సమాధానం చెప్పాడు రమణ

"వాళ్ళమ్మాయిని కూడా చూశారా " ఉత్కంఠ కొంచెం సిగ్గూ ధ్వనించే కంఠంతో వెంకటరావు అడుగుతున్నాడు

తలలో పెట్టుకున్న పువ్వు దుమ్ములో పడి పోతున్నట్లనిపిస్తున్నది రమణకు ఏడుపు వచ్చేలా ఉంది ఎవరిమీదనో కసి, కోపం వాటి వాటి స్థానాలు మార్చుకొని, కార్పణ్యము, అసహ్యముగా మారిపోతున్నాయి భావాలు వల్లిమీద అసహ్యం కలుగుతున్నది అలాంటి వల్లిని తాను చేసుకున్నా, తనకు సుఖంలేదు. భగవంతుడు తనయందు దయ చూపబట్టే ఇది ఇలా జరుగుతున్నది వల్లి పూర్తిగా మారిపోయింది కాబోలు ఇంకా నయం దేవుడి దయవలన తాను నిన్ననో, లేక రేపో బయలుదేరి గుంటూరు వెళ్ళలేదు తాను ఎంత అవమానం పాలయ్యేవాడు! ఎంత పరిహాసపాత్రుడయ్యేవాడో. తననుచూసి అందరూ ఎంతెంత కంటగించుకునేవాళ్ళో! వల్లి తనతో ఏమనేదో! భగవంతుడికి మనస్సులోనే కోటి దండాలర్పించుకున్నాడు రమణ. ఇది విచిత్రమైన సన్నివేశమే. ఇవాళే ఈ వెంకటరావుగారు తనకు తటస్థపడటం. దేవుడు తనను రక్షించాడు ఆయన తన మేనమామని తానెందుకు వెంకటరావుతో చెప్పాలి. తనకు సిగ్గుగాదా. అవమానంకాదా చెప్పకూడదు. తన కసలు మేనమామే లేడనుకుంటాడు వాళ్ళం దరినీ పోయి గంగలో దూకనీ అయినా ఇందులో అధర్మ మేముంది అన్యాయ మేముంది మనుష్యులంతా డబ్బుకోసం, హోదాకోసం, దర్జాకోసం, సౌఖ్యంకోసం మోజు పడతారు కక్కుర్తి పడతారు. అది మానవ నైజం వీటిముందు తక్కినవేవీ కొరగావు రేపు వల్లి సినిమాకు వెళ్ళితే ఐదు రూపాయలు ఖర్చుపెట్టి ఇద్దరూ బాక్సులో కూచుంటారు చిన్నకారులో తప్ప, రిక్షా ఎక్కవలసిన పని ఉండదు వల్లికి పెద్ద మూడంతస్థుల భవనంలో కాపురం ఉండవచ్చును సినిమా స్టారులా అలంకరించుకోవచ్చును వంటమనిషిని పెట్టుకోవచ్చును ఇంటినిండా పని మనుషులు మంచిదే దిగులుగా, నిస్పృహగా నిట్టూర్చాడు రమణ ఈ విషయం అమ్మకు తెలిస్తే ఆమె తనతో పైకి ఒక్క మాట అనకపోయినా లోపల ఎంత కృంగిపోతుందో! ఎంత ఏడుస్తుందో! పాపం! ఎంత బాధ పడుతుందో మామయ్య డబ్బూ, దర్జా చూసికాదు అమ్మ వల్లిని తన కోడలుగా చేసుకోవాలని తాపత్రయపడటం తపన చెందటం వల్లి అంటే చిన్నతనంనుంచీ ఎంత ప్రాణాలూ పెట్టుకొని బ్రతికింది కనుక ఏదన్నా కొంచెం వల్లికి ఒళ్ళు వెచ్చబడిందని తెలిస్తే ముందు ఈమె

నిలవలేకపోయేది రమణ, కసిగా మామయ్యనూ, అత్తయ్యనూ వల్లినీకూడా మనసులోనే నిరసించాడు వాళ్ళ ఎడ తన మనస్సును విరుచుకున్నాడు.

"మా అక్కయ్యలు చెప్పారుగా ఆ అమ్మాయి చాలా అందంగానే ఉంటుందట"

రమణకు మనస్సులో వల్లి ఎడల అసహ్యం కూడా కలిగింది. కాని హృదయం కరిగి నీరై పోతున్నది తాను ఇప్పుడు ఎక్కడకు పోయేట్లు? ఎక్కడ తలదాచుకునేట్లు

"నిజమే. చాలా అందమైన పిల్ల"

వెంకటరావు పొంగిపోతూనే కొంచెం అసూయగా చూశాడు రమణ దేన్నీ పట్టించుకోవటంలేదు

"తప్పకుండా సాయంకాలం కలవండి నాకీ వూళ్ళో ఎవరూ తెలీదు కాలక్షేపం కూడా కాదు ఒంటరిగా ఎవరికి మాత్రం తోస్తుంది"

రమణ అచేతనంగానే తన సమ్మతిని తెలియజేశాడు. రైలువచ్చి స్టేషనులో ఆగింది పాపను ఎత్తుకొని ఎదుటి బెర్తుమీద కూచున్న యువతి భద్రంగా దిగిపోయింది ఆవిడ సూట్‌కేసును రమణే 'విండో'లోంచి అందించాడు

ప్లాట్‌ఫారంమీద రమణ కూడా దిగడు 'వెళ్దాం! రాండి' అని దారితీశాడు వెంకటరావు రమణకు తప్పలేదు ప్లాట్‌ఫారందాటి బయటకు వచ్చిన తరువాత వెంకటరావు మరీ మరీ ప్రాధేయపడి తాను ఇగు గంటలనుంచీ వెయిట్‌చేస్తూ ఉంటానని చెప్పి, తప్పక కలవమని కోరి వెళ్ళిపోయాడు

రమణకు పుట్టెడు దుఃఖం ముంచుకొని వచ్చింది తాను ఒంటరివాడు మొదటినుంచీ తాను ఒంటరివాడన్న భావనే మిగిలిపోయింది చివరకు

ఎండ నెత్తిమాడ్చేస్తున్నది

జీవితమంతా దుర్భరమై పోయేలాఉంది ప్రాణప్రదంగా కాపాడుకుంటూ వచ్చిన వస్తువును దొంగ లెత్తుకుని పోతున్నట్లుగా ఉంది తాను ప్రతిఘటించలేడు ఇది మరీ బాధ కళ్ళముందే కల కాస్తా చెదరిపోయి, దుస్స్వప్నం మొదలైంది

ఇవాళ తాను ఈ ప్రయాణం ఎందుకు చేసినట్లు? తాను మామయ్య వాళ్ళింటికి వెళ్ళను గాక వెళ్ళడు వెళ్ళి చేసేదేముంది వెళ్ళివాళ్ళు తన ముఖంమీదనే వెకిలి మొఖా లేసుకుని నవ్వుతుంటే ఎలా భరించటం మరి ఇప్పుడు ఎక్కడకుపోతాడు మళ్లీ తిరిగి ఇంటి కసలు పోలేడు మళ్ళీ స్టేషనులోకివచ్చి, బుకింగ్ విండో ఎదురుగా బెంచీమీద కూలబడ్డాడు రమణ తాను ఒట్టి తెలివితక్కువవాడు భయస్తుడు దేనికీ పనికిరానివాడు నిజానికి వల్లిని పొందటానికి తాను అనర్హుడు వల్లికీ, తనకూ ఎంతో అంతరమ్మంది. నిజంగా వల్లి తనను చేసుకొనిఉంటే ఎంత బాధపడి ఉండేదో రమణ ఈ ఆలోచనలకు తట్టుకోలేకపోయాడు తలకాయ పగిలిపోతున్నది తన ముందు కనపడుతున్న ప్రపంచాన్నంతటినీ విపరీతంగా అసహ్యించుకుంటున్నాడు. అక్కడ కూచోలేకపోయాడు ఏదో అదృశ్యశక్తి ముందుకు నెట్టినట్లుగా, ఉద్రేకంతో పిచ్చిపట్టినవాడిలాగాలేచిపోయి, బెజవాడకు టిక్కెట్టు తీసుకున్నాడు మళ్ళీ తానువచ్చిన రైల్లోనే, వేరే పెట్టెలో ఎక్కాడు ఈరైలు మధ్యదారిలో ఎక్కడన్నా పడిపోతే ఎంత బావుండును. తన ఎదురుగా ఎవరైనా నవ్వుతుంటే, ఉల్లాసంగా

సాధు పాఠం

వుంటే, తన మనస్సునంతా పిండివేసినట్లు బాధపడసాగాడు ఉక్కపోతపోస్తున్నది తనమనసులోంచి, వల్లికి సంబంధించిన ఆలోచనలను తుడిచి వేయగలిగితే, తన జీవితంలో తాను అంతకన్నా కోరుకోవలసినదేమీలేదనిపిస్తున్నది కాని ఆడవాళ్ళంతా వల్లులుగానూ, మగవాళ్ళంతా వెంకటరావులుగాను కనిపిస్తున్నారు ఎవరిమీదనో కసీ, కోపమూ, క్షణక్షణానికీ మనసును ఆక్రమించుకుంటున్నాయి

రైలు కదిలింది కాని తనహృదయంలోంచి వల్లి కదలలేదు ఒకసారి నవ్వుతుంది ఒకసారి కన్నీళ్ళు పెట్టుకుంటుంది ఒసారి అల్లరికళ్ళలో పెదవులు సున్నాలాగా చేసి వెక్కిస్తుంది ఒసారి వస్తున్న నవ్వును బలవంతాన ఆపుకొని తర్జనితో బెదిరిస్తుంది అయినా వల్లి వెంకటరావుదై పోతున్నది

ఎవరోవచ్చి 'కాస్త ఆసింట జరగవయ్యా' అన్నాడు రమణకు వాణ్ణి అమాంతంగా గొంతు పిసికి చంపుదామనిపిస్తున్నది కానివాడు, దబాయింపు చూపులతో, జరగవేమిటి? అని చూస్తున్నాడు ఏది ఏమైనా మనుష్యుల్లో బ్రతకవలసిందే అజ్ఞానులు, దురహంకారులు, దుర్మార్గులు, తటస్థపడినా వాళ్ళలో బ్రతక వలసిందే మంగళగిరి దాటిపోతున్నా, ఆలయశిఖరంవేపు

డాక్టర్: మీ వంటికి బియ్యం, గోధుమలు సరిపడవు, కాబట్టి..

పేషంట్: నా ఫామిలీ రేషన్ కార్డు మాత్రం ఛస్తే యివ్వను.

ఎస్. సారంగపాణి (మద్రాసు)

చేతులు జోడించి, మనసులోనైనా దండం పెట్టుకోలేదు దేవుడియెడల అవజ్ఞ కనపరచాలనిపిస్తున్నది

నాలుగున్నరకల్లా బెజవాడ చేరాడు ఎక్కడకూ పోవాలనిపించటంలేదు కృష్ణ ఒడ్డున చీకటిపడి లైటు వెలిగేదాకా తిరిగాడు అందరూ జీవితాన్ని కొల్లగొడుతూ, సుఖపడుతున్నట్లుగానే ఉంది నీతిగానో, అవినీతిగానో, మోసం చేస్తూనో, క్రూరంగానో ఒకరి నొకరు వంచించుకుంటూనో, ప్రపంచాన్ని తమది చేసుకోవటానికీ బ్రతుకుమీది మోహాన్ని పెంచుకోవటానికీ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు

ఒక్కసారి మనస్సులో రమణకు తాను చని పోదామనిపించింది ఆ ఆలోచన రాగానే కాళ్ళు వణికిపోయినయ్ పెదవులు తడి ఆరిపోయినయ్ తల్లి గుర్తువచ్చి కళ్ళనీళ్ళు తిరిగినయ్ తాను చని పోలేడు చనిపోకూడదు గవర్నరుపేట సెంటరు దగ్గర సంపెంగపూలు అమ్ముతున్నారు రంగుల లైట్లు, ఆడవాళ్ళు, మగవాళ్ళు అందరిలోను ఉత్సాహం తీర్థ జనంలాగున్నారు రంగులరాట్నంఎక్కి గిరగిరా తిరుగుతూ చప్పట్లు చరుస్తున్నట్లుగా ఉంది

ఎవరోవచ్చి అమాంతంగా తనను కౌగిలించుకుంటే రమణ షాక్ తిన్నవాడిలాగా అయిపోయినాడు తన నయనేంద్రియాల ద్వారా మనసుని ఆజ్ఞాపించి, అతడు తన బాల్యమిత్రుడు సుబ్రహ్మణ్యం అని తెలుసుకున్నాడు. సుబ్రహ్మణ్యం, తానూ ఇంటర్‌మీడియట్ కలిసే చదువుకున్నారు. తరువాత విడిపోయారు సుబ్రహ్మణ్యం బెజవాడలో రైల్వేలో పని చేస్తున్నాడుట

సుబ్రహ్మణ్యం తమ ఇంటికి రమ్మని రమణను బలవంతం చేశాడు రమణ చేసేదిలేక అతడితోపాటే వెళ్ళాడు ఇంటర్ చదివేప్పుడు వాళ్ళతో సన్నిహితంగా ఉండేవాళ్ళు కాలేజీ ముచ్చట్లన్నీ చెప్పుకున్నారు రమణ మనస్సులో ఆరాటం కొంత తగ్గినట్లనిపించింది మర్రోజు ఉదయం సుబ్రహ్మణ్యం రమణను తనతోపాటే డ్యూటీకి తీసుకుని వెళ్ళాడు రైలు స్టేషనులో ప్రయాణీకులన చూస్తుంటే కదిలిపోతున్న రైలు బండ్లను చూస్తుంటే, వల్లి పదే పదే జ్ఞాపకానికి వచ్చింది సుబ్రహ్మణ్యం అల్లరి కబురు చెప్పుతున్నాడు అందరితోపాటు నవ్వుతున్నాడు నవ్విస్తున్నాడు అయినా రమణకుమాత్రం ఏమిటో వెలితిగాఉంది తా నీ రెండు రోజులు వల్లి సమక్షంలో గుంటూరులో సరదాగా గడపాలనుకున్నాడు కాని తన ముఖాన ఇలా రాసిపెట్టి ఉంది

ఆదివారంనాడు సుబ్రహ్మణ్యానికి ఆఫ్ అందుచేత అతడు ఇంటోనే ఉన్నాడు రమణ చిక్కుమంటూ, అతడితో అవాళ కూడా గడిపాడు సుబ్రహ్మణ్యం బలవంతాన రమణ సినిమాకు కూడా వెళ్ళాడు ఆ సాయంకాలం కాని అతడి హృదయాన్ని ఇవేవీ సాంత్వన పరచలేకపోయినయ్ చల్లపరచలేకపోయినయ్ సోమవారం ఉదయాన్నే తెల తెలవారుతుండగానే, సుబ్రహ్మణ్యం వచ్చి రమణను రైలు ఎక్కించాడు

తన స్థితికి తనకే జాలి కలిగింది రమణకు గుంటూరులో రైలు అరగంట ఆగినప్పుడు అతడికి కాఫీ కూడా తాగాలనిపించలేదు నిన్న వెంకటరావు వెళ్ళిపోయి ఉంటాడు తాంబూలాలు కూడా తీసుకుని ఉంటారు వల్లి కులుకుతూ ఉంటుంది తన భాగ్యాన్ని తలుచుకుంటూ, తొందరగా రైలు బయలుదేరితే బావుండును అతడెంత తొందరపడుతున్నాడో అంత ఆలస్యం జరుగుతున్నట్లుగా అనిపిస్తున్నది వల్లి ఇప్పుడేం చేస్తూ ఉంటుందో తల్లి తను వస్తాడని ఎంత ఆత్రుతగా, ఎంత ఆశగా, ఎంత సంతోషంతో ఎదురు చూస్తున్నదో పాపం తాను జరిగిన విషయం చెపితే ఎంత కృంగిపోతుందో మనస్సు ఎంత గాయపడిపోతుందో ఆమెకు తాను ఎలా చెపుతాడు ఇంత తృణీకారాన్ని, ఇంత తిరస్కారాన్ని, ఇంత అవమానాన్ని తల్లికి బాధ కలుగకుండా, నొప్పి కలుగకుండా, దెబ్బ తగులకుండా ఎలా చెప్ప గలుగుతాడు రమణకు రైల్లో ఉన్నంతసేపూ అల్లిని గురించే ఆలోచనయింది రైలు కదిలింది పదకొండు గంటలకు రైలు నరసరావుపేట చేరినప్పుడు రమణకు నేరుగా ఇంటికి పోదామనిపించలేదు ఇప్పటికే గంట ఆలస్యమైంది అసలు తాను ఆదివారం రాత్రికే ఇంటికి వద్దామనుకున్నాడు. కాని రాలేకపోయాడు నేరుగా ఆఫీసుకు వెళ్ళి ఏ ఒంటి గంటకో ఇంటికివెళ్ళి నాలుగు మెతుకులు తినవచ్చును తల్లి తనకోసం కనిపెట్టుకుని ఉంటుందేమోనన్న బాధ కూడా కలగకపోలేదు. కాని వెంటనే ఇంటికి వెళ్ళలేకపోయాడు

ఆఫీసుకువెళ్ళి ఎవరితోనూ పలక్క తన పని తాను చూసుకోసాగాడు పిరధభ్రదంవచ్చి పలకరించినా, ముభావంగా ముక్తసరిగా సమాధానం చెప్పాడు.

ఒంటిగంట కాగానే పర్మిషన్ తీసుకుని దిగులుగా, దీనంగా రమణ ఇంటికి వచ్చాడు ఇవాళ కూడా సెలవు పెట్టి గుంటూరులోనే ఉన్నాడని ఆనందంగా వూహించుకుంటున్న తల్లి సంభ్రమంగా, సంబరంతో కొడుకును చూసి నిశ్చేష్టురాలైంది ఆమెకు ఎంతో దిగులైంది ఏమీ ప్రశ్నించనూ లేకపోయింది

కంచం పెట్టి, అన్నం పెట్టి, రమ్మని పిలిచిన తరువాత కంచంముందు కూచుని అతి సంగ్రహంగా, సంక్షిప్తంగా జరిగిన సంగతి యావత్తూ కొడుకు ఆమెకు చెప్పేశాడు ఆమె నోట మాట రాలేదు కొండ విరిగి మీదపడినట్లూ, నడుములు విరిగిపోయినట్లూ అనిపించింది కొడుకు చూడకుండా కళ్ళ నీళ్ళు ఒత్తుకున్నది ఇంత అన్యాయం జరిగిపోతున్నా తనకు దిక్కెవ్వరూ లేరుకదా తాను వూరుకుంటుందా ఏం? తక్షణమే గుంటూరు పోయి, నలుగురి ఎదుటా తమ్ముణ్ణి తలవాచేట్లు చివాట్లుపెట్టి "ఎట్లా చేస్తావో చూస్తాగా నీ బిడ్డకు పరాయి సంబంధం" అని పోట్లాట పెట్టుకోదూ! ఇంతలోనే ఆమెకు నిస్పృహ, నిరాశ ఆవరించినయ్ ఏం లాభం వాళ్ళు కుదుర్చుకున్నారేమో ఈ జన్మకు వాడి పాపిష్టి ముఖం తాను చూడదు. వల్లికి రేపు కొడుకో, కూతురో పుడితే తాను పోయి చూడకుండా ఎత్తుకోకుండా ఉండగలదా? ఆమె కళ్ళవెంట గిర్రున నీళ్ళు తిరిగినయ్

రమణ కంచంలో చేయి కడుక్కుంటూ ఉంటే మూడు రోజులక్రితం తల్లి అన్న మాటలు గుర్తు వచ్చినయ్

బట్టలు వేసుకుని ఆఫీసుకు బయలుదేరాడు తల్లివేపు పరిశీలనగా చూడాలంటే మనస్సంతా భయం భయంగా, దిగులు దిగులుగా, బితుకు బితుకుమంటూ ఉంది పాపం, ఆమె ఎంత బాధ పడుతున్నదో రమణ వీధి వాకిలి దాటబోతూ ఉంటే తల్లి "అబ్బాయీ" అని పిలిచింది

రమణ దిగులుగానూ, భయంగానూ లోపలకు వచ్చాడు. నులకమంచంమీద తన పక్క చుట్టకింద భద్రంగా దాచి పెట్టి ఉంచబడిన కవరు నొకదాన్ని తెచ్చి తల్లి రమణ చేతి కిచ్చింది

"ఇంతకుముందే వచ్చింది ఆ సంగతి మరచిపోయాను ఎవరు రాశారో చూడు బాబాయినుంచో, లేక తమ్ముడు వ్రాశాడో" అన్నది తల్లి.

రమణకు ఆశ్చర్యంగా ఉంది తనకు కవరువ్రాసే వాళ్ళు ఎవరూ ఉండరు బాబాయి ఎప్పుడూ కార్డే వ్రాస్తాడు. అయినా, నిర్లిప్తతతో కవరుచించి, చక్కని వరుసలో ముత్యాలు కూర్చినట్లుగా ఉన్న, జాబులోని పంక్తులను చూచి ఉద్వేగంతో వణికిపోయాడు. ఆనందమో, విభ్రమమో, సంతోషమో, విచారమో, దుఃఖమో, ఏమీ తెలియని స్థితి అది గుండెలు వేగంగా కొట్టుకొనసాగాయి. శరీరమంతా చెమర్చిపోతున్నది. పారవశ్యమో, భయమో, సర్వేంద్రియాలనూ శాసిస్తున్నది ఆ ఉత్తరాన్ని పదే పదే రమణ ఇట్లా చదువుకున్నాడు.


"బావా,

నువ్వు ఎంత తెలివైనవాడవు. నిన్నేమనాలో తెలీకుండాఉంది మేము చాలా మంచివాళ్ళమని ఎప్పుడు కనుక్కున్నావు? నేను చాలా అందమైనదాన్నటగా? నీ తెలివికి జోహారులు. నిన్ను ఏమనాలో నాకు తోచటంలేదు. మన్నెప్పుడొస్తావా అని ఎదురు చూస్తున్నాను నేను. నీవేమో భలే పని చేశావు తిరుగు ప్రయాణంకి మళ్ళీ ఎవరన్నా తటస్త పడితే నాకు పెళ్ళి కాదేమోనన్న బెంగతో కొంచెం రికమెండ్ చేయకపోయావా? చేసే ఉంటావులే మంచి సంబంధం వదులుకోవద్దని చెప్పకపోయావా? భలే మంచి బావవే నాకేం తెలుసు ఫిరంగిపురంతో మా ఇందిర ఎక్కబట్టి, అదీ మీ పెట్టెలోనే ఎక్కబట్టే నీ తెలివి తెలిసింది గుంటూర్లో దిగనేలేదుకదూ. నాకు ఒక్కటే విచారంగా ఉంది ఇంత అమాయకుడైన బావతో సంసారం ఎట్లా దిద్దుకోగలనా? అని ఇందిర చెప్పి నవ్వింది నిన్నది గుర్తు పట్టింది. అడుగుదామనుకున్నదట కూడా తనను గుర్తుపట్టలేదా అని కాని మీరు నా విషయం మాట్లాడుకుంటూఉంటే విందామని ఏమీ మాట్లాడలేదట. నాకు సిగ్గుగా ఉంది బావా నీకు ఇంకా అనేక విషయాలు వ్రాయటానికి. వచ్చే ఆదివారం అత్తయ్యా, నువ్వూ వస్తారని ఎదురు చూస్తాను దేవుడి దయవలన మధ్య దారిలో నన్ను చూడటానికి వచ్చే వాళ్ళు ఎవరూ మీకు తటస్థపడకుందురుగాక శుక్రవారమే ఇందిరవచ్చి చెపితే నీకోసం ఎంతగా ఎదురు చూశానో నీకు తెలీదు. చెప్పినా అర్థంకాదు ఇంక ఏమి వ్రాయాలన్నా నీమీద నాకు చాలా కోపంగా ఉంది వచ్చి ఆ కోపం పోగొడితేనే ఇకముందు నీతో మాట్లాడేది......

చరణ సేవకురాలినని వ్రాయనా
చెవులు మెలిపెడతానని వ్రాయనా

వల్లి" ★

బాలసాహితి :



ఓ ఏడాది మౌల్వీ నసీరుద్దీన్ పెరట్లో పుచ్చపాదులు బాగా కాచేయి ఆయనకు ఎంతో సంతోషంగా వుంది. కొత్తముఖం ఎవరు వీధిలో కనిపించినా పిలుచుకొచ్చి ఓ కాయ ఇచ్చి పంపుతున్నాడు.

ఒకరోజున ఎవరో ముగ్గురు పరదేశులు వీధినే వెడుతూ వాకిట్లో కూర్చుని వున్న మౌల్వీకి సలాం చేశాడు. మౌల్వీ ఎంతో సంతోషపడ్డాడు. లోపలికి తీసుకెళ్ళేడు. పుచ్చకాయలు ముక్కలు కోసి ఎదుటపెట్టేడు. వారిని మొహమాట పెట్టి కొసిరి కొసిరి తినిపించేడు.

వాళ్ళు వెళ్ళబోతూంటే- "ఇంటి దగ్గర పిల్లలుంటారు. వాళ్ళకూ కూడా తీసికెళ్ళండి."- అన్నాడు.

అన్నదే తడవుగా పరదేశులు ఇద్దరు రెండేసి కాయలు కోసి చంకన పెట్టుకున్నారు. మూడోవాడు మూడు కాయలు కోసేడు. రెండు చంకల్లోనూ రెండు పెట్టుకున్నాడు. మూడోది పట్టు దొరక్క ఆపసోపాలు పడుతున్నాడు.

మౌల్వీ అతని ముందుకు వచ్చి నమస్కారం చేశాడు.

"ప్రభువులకు వందనాలు. తమరు స్వయంగా ఈ బీదవాడిని కరుణించారు, సంతోషం."

ఆ పరదేశి ఆశ్చర్యపడ్డాడు :

"నేను రాజునని ఎల్లా గ్రహించేవు ?"

మౌల్వీ మళ్ళీ నమస్కరించి అన్నాడు. "తమ అత్యాశే చెప్తోంది !"

తైమూర్ సిగ్గుపడ్డాడు. ★

చిత్రలహరి

దేవత

హాస్య నటుడు శ్రీ పద్మనాభం నిర్వహణలో తయారవుతున్న రేఖా అండ్ మురళీ ఆర్ట్స్ వారి "దేవత" చిత్రం ఇంతవరకు ఎనభైనాలుగు రీళ్ళు పూర్తి చేసుకున్నది సావిత్రి, ఎన్ టి రామారావు, పద్మనాభం, గీతాంజలి, పద్మశ్రీ నాగయ్య, రాజనాల, పెరుమాళ్ళు, వల్లం నరసింహారావు, మాస్టర్ మురళి, కుమారి సరస్వతి, నిర్మల తారాగణంలో ఉన్నారు.

కథ, మాటలు - వీటూరి రూపొందించారు పాటలు : పాలగుమ్మి పద్మరాజు, సి నారాయణ రెడ్డి, శ్రీ శ్రీ, కొసరాజు, దాశరథి, వీటూరి వ్రాశారు సంగీతం కోదండపాణి, నృత్యాలు పసుమర్తి, చిన్నీ—సంపత్, వేణుగోపాల్, కళ బి యన్ కృష్ణ, స్టిల్స్ రాధాకృష్ణ, ఎడిటింగ్ : ఎం ఎస్ ఎన్ మూర్తి, కెమెరా - ఎం జి సింగ్ నిర్వహించే ఈ చిత్ర నిర్మాణం ఏప్రిల్ మాసాంతానికి ముగియగలదని దర్శకులు శ్రీ కె హేమాంబరధరరావు చెప్పారు నిర్మాత బి పురుషోత్తమరావు. తమిళ హాస్య నటుడు నాగేష్ ఇందులో గెస్ట్ ఆర్టిస్ట్ కనిపించుతారు

ఈ చిత్రంలో పద్మనాభం తన పాట తనే పాడారు. ఇది యుగళగీతం "నాపేరు రామదాసు, మా వూరు మదరాసు" అనేది ఎల్ ఆర్ ఈశ్వరితో కలిసి పాడారు. పద్మనాభం, గీతాంజలిలపై చిత్రీకరించుతారు.

శ్రీ విరల్ ప్రొడక్షన్స్ అండ్ కో

దర్శక, నిర్మాత శ్రీ బి విఠలాచార్య తన సంస్థ శ్రీ విఠల్ ప్రొడక్షన్స్ అండ్ కో బేనర్‌మీద మొదట "కీలుగుర్రం" చిత్రం తీయాలనుకున్నారు. ఇందులో కథానాయకుడికి ప్రాధాన్యత తక్కువటు అందుకని ఇపుడా చిత్రాన్ని విరమించుకొని సాహస కృత్యాలతో నిండిన వేరొక జానపద చిత్రం నిర్మించే ప్రయత్నాల్లో ఉన్నారు. స్క్రిప్ట్ తయారవుతున్నది ఎన్ టి రామారావు నాయకుడిగా నటించగలరనీ, మే నెలనుంచి సెట్స్‌పైకి వెళ్ళనున్నామని శ్రీ ఆచార్య ఇటీవల తెలియజేశారు

ప్రచండ భైరవి

జయభేరి పిక్చర్స్‌వారి జానపద చిత్రానికి "ప్రచండ భైరవి" అని నామకరణం చేశారు ఈ చిత్రానికి మాటలు, పాటలు ఆరుద్ర వ్రాశారు దర్శకత్వం సి ఎస్ రావు, కాంతారావు, రాజసులోచన, బాలయ్య ప్రధాన పాత్రధారులు.

ఛాయాదేవి

ఛాయాదేవి చక్కని నటి పాత్రపోషణలో మెళకువ, సులువులూ తెలిసిన నటి తీసుకున్న వేషం—గయ్యాళి స్వభావం గలదయినా, సాధు స్వభావం గలదయినా, బరువయిన దయినా శ్రద్ధ తీసుకొని పోషించుతుంది. నేర్పు కనపర్చుతుంది. ఇటీవల ఆమెను "పల్నాటి వీరకథ" చిత్రం సెట్స్ పైన రేఖాంబగా చూడటం తటస్థించినది ఆ షాట్‌లో ఆమె నటన చూశాక, యీ తరహా పాత్రల్లో ఆమె జీవించగల దనిపించింది.

ప్రమీలార్జునీయము చిత్రంలో ఛాయాదేవి పోషించిన పాత్ర పూర్తిగా కొత్తదనాన్ని సంతరించుకొన్నటువంటిది. స్త్రీ సామ్రాజ్యానికి సైన్యాధికారిణి కమాండింగ్ పవర్ గల ఈ వేషం ఒక మహిళ పోషించడం కష్టసాధ్యమే అయినా, ఛాయాదేవి అతి నేర్పుతో నిర్వహించి, రాణింపు తీసుకువచ్చినది ఈ చిత్రం చూసిన తర్వాత ప్రేక్షకులు ఆమెను కొనియాడుతా రనడంలో అత్యుక్తి లేదు.

సతీ సక్కుబాయి

సక్కుబాయి పూజామందిరం గదికి మధ్యగా ఉన్న రాటకు బిగించబడిఉన్నది సక్కు ఆమె అర చేతులు బొబ్బలెక్కిపోయి ఉన్నది భార్య పడుతున్న కష్టాలుచూసి విశ్వపతి హృదయం తరుక్కుపోతున్నది

"నావల్ల ఎన్ని బాధలు పడుతున్నావు సక్కూ!" అన్నాడు. గద్గద స్వరంతో విశ్వపతి—మంచి గంధంలో మందార పుష్పం ముంచి భార్య చేతులకు రాస్తూ

సక్కుబాయి మహాసాధ్వి. ఎంతటి కష్టాన్నయినా ఓర్చుకునే ఓపిక ఆమె కున్నది "ఆమాట అనకండిస్వామీ! మీ రెన్నడూ నాకు బాధ కలిగించరు. మీ మనసు నాకు తెలుసు"

"నీవంటి మహా ఇల్లాలు, వివేకవంతురాలు ఆ మాటనక ఏమంటుంది. మాతృదేవతమీద భక్తి త్రెంచుకోలేక పోతున్నాను నేనొక మనసులేని రాతినో, మొద్దునో అయితే బాగుండేది!"

"అలా అనకండిస్వామీ! మీ సహృదయమే వందు వెన్నెల్లై ఈ బాధలన్నీ మరపించి మనసు చల్లన చేస్తున్నది!" అన్నది సక్కు భర్త ప్రేమానురాగాలను తలచుకొంటూ.

"ఆ సహృదయమే వజ్రమై నన్ను నరికివేస్తున్నది సక్కూ. నీవు నన్ను పెళ్ళాడి ఈ మహాకాళి కోడలివి కాకపోతే, నీకీ కోడంటికమూ, క్రూరదండనలూ ఉండేవికావు.. తల్లిమాట కాదనలేక, నిరపరాధురాలివైన నిన్నాదుకోలేక— నేనెంత నరకయాతన పడుతున్నానో నాకు తెలుసు ధర్మాధర్మాలు తెలుసుకొనే మనస్సే లేకపోతే ఈ సమస్య ఏనాడో తేల్చివేసేవాడిని సక్కూ!" విశ్వపతి గొంతు మరింత గాద్గదికమయినది.

"మీరు విచారపడకండి స్వామీ! ఎంతవారికైనా కర్మశేషం అనుభవించక తప్పదు. నా కర్మ నశించగానే 'అత్తగారు అనుగ్రహించవచ్చు" భర్తకు తన బాధను తెలీనీకుండా దుఃఖాన్ని లోలోపలే అరికట్టుకుంటున్నది సక్కు

"ఆ ఆశ నా కిప్పుడు అంతరించింది సక్కూ. అగ్నికి ఆజ్యం తోడైనట్టు—గంగమ్మ తల్లి అమ్మను మరీ రెచ్చగొడుతుంది ఆమె ఈ ఇల్లు చేరింది మొదలు నీ ఆపదలకు అంతు కన్పించడంలేదు. కట్టుకున్నవాడి మనస్సు నొప్పించి, తన సంసార సుఖం గంగలో కలుపుకున్నట్టే—నే నీ సౌభాగ్యాన్ని, శాంతిని నిర్మూలం చేయాలని తోబుట్టిన నా బ్రతుకు దుఃఖమయం చేయాలని పీఠం వేసు కూర్చుంది" అన్నాడు విశ్వపతి

సక్కుబాయి భర్తను వారించుతూ, "నాపై

53 వ పేజీ చూడండి



'తోడూ—నీడా'లో రామారావు, జమున.

వ్యాసం: మోహన్‌కుమార్
ఫోటోలు: ప్రభాకర్

వర్ధమాన నటి శారద



"మంచిపాటలు వినడమన్నా..."

జీవితంలో ఒక్కోసారి అనుకోని సంఘటనలు కొన్ని జరిగిపోయి ఆశ్చర్యపరుస్తూ ఉంటవి అవి హృదయాలలో బలమయిన ముద్ర వేసుకోవడం కూడ కద్దు మంచి జరిగితే సంతోషంతో పొంగిపోవడం, కష్టం కలిగించేవి అయితే కుంగిపోవడం జరుగుతూ ఉంటుంది సాధారణంగా

ఈ రెండు అనుభూతులను లేత వయసులోనే పొందినది కుమారి శారద సినిమాలలో వేద్దామని మద్రాసు వస్తే, నాటకాలలో వేషాలు లభించడం—ఆ నాటకాలు ఆ అమ్మాయికి అనుకోనంత పేరు తెచ్చేసి పెట్టినపుడు 'నీటిలోనే ఇరుక్కుపోతే మరి తన లక్ష్యసాధన ఏమయ్యేట్టు?' అని దిగులు పడుతుండగా హఠాత్తుగా సినిమా అవకాశాలు జీవితంలో దొర్లిపోయిన క్షణాలు

ఆనందం వస్తే అరిందాలా నవ్వడం, బాధ కలిగినపుడు బరువుగా నవ్వుకోడం అప్పటి శారద నైజమయితే—వాటిని సమపాళ్లలో సమన్వయపరచుకోడం ఇప్పటి శారద స్వభావం ఇది సత్ప్రవర్తనతో నట జీవితంలో ఆమె నేర్చుకున్న పాఠం

ఇంతవరకు శారద వేసినవి ఎక్కువగా కామెడీ వేషాలే అయినా, బరువయిన విషాద భూమికలను పరిమితం నేర్పుతో పోషించగలదనేందుకు "మురళీకృష్ణ" చిత్రం ఒక అద్భుతమయిన ఉదాహరణ ఆ చిత్రం ఆర్థికంగా విజయవంతం కాకపోయినా, శారదలోని ప్రజ్ఞాప్రాభవాలను వెలికిచాటి చెప్పింది

ట్రాజెడీ, కామెడీలు రెండింటిలోను వైవిధ్యాన్ని సుస్పష్టంగా చూపుతూ నటించగల సమర్థత ఒక్క శారదకే ఉన్నదనడం అతిశయోక్తి కాదు అలాంటి ఆమెను గురించి తెలుసుకోవాలన్న జిజ్ఞాస పాఠకులలో ఉండడం సహజం

* * *

1945 జూన్ 12 న తెనాలిలో జన్మించినది కుమారి శారద ఊహ వచ్చిన తర్వాత చదువుకోవాలని మునిసిపల్ గర్ల్స్ హైస్కూల్లో చేరింది



"ఆనందం వస్తే..."

గాని, ఆచదువు ఆమె తండ్రి శ్రీ వెంకటేశ్వర రావు ఆశించినంత సవ్యంగా సాగలేదు తల్లి సత్యవతమ్మ గారికి నృత్యాలంటే మొదటినుంచీ మక్కువ.

ఆమె, కుమార్తెకు నృత్యాలు నేర్పించాలని, నాట్యధురీణ శ్రీ లంకసూర్యనారాయణగారి వద్ద ప్రవేశపెట్టారు శారద ఆయన వద్ద భరత నాట్యము అభ్యసిస్తూవుండేది, శ్రద్ధగా. నాట్యాల మీద మోజు పెరిగి, చదువు మీద శ్రద్ధ సన్నగిల్లింది అమ్మాయికి

శారద తన పదకొండో ఏట స్కూలు డ్రామాలో తొలిసారిగా వేషం వేసింది అది 'అన్నా చెల్లెలు' నాటకంలో చెల్లెలి పాత్ర ఉత్సాహంతో 'బాగా వేశావే బుజ్జీ' అని బుగ్గగిల్లిన స్నేహితురాళ్లూ, 'భేష్' అంటూ భుజం తట్టి ప్రోత్సహించిన ఉపాధ్యాయినులూ ఆమెకు వున్నారు

ఇది జరిగిన రెండేళ్లకు—అనగా శారద పదమూడవ సంవత్సరంలో ఆమెకు మద్రాసునుండి పిలుపు వచ్చింది స్వర్గీయ డాక్టర్ రాజారావుగారు అప్పుడు 'దేవుడు చేసిన మేలు' చిత్ర నిర్మాణం ఆరంభించే సన్నాహాలలో ఉన్నారు ఆ చిత్రంలో శారదచేత వేషం వేయించేందుకు ఆయన కబురంపించారు

ఈ విషయమై మద్రాసు వెళ్లడంమీద ఇంట్లో అనేక తర్జన భర్జనలు జరిగినవి. ఆమె తండ్రికీ విషయం సుతరామూ యిష్టంలేదు తల్లి ఏమయినా సరే వెళ్ళితీరాలన్నది ఆ ప్రయత్నం చూద్దామన్నది సరే, వాళ్లింత పట్టుబడుతున్నపుడు తను కాదనటం దేనికని మౌనం వహించారు వెంకటేశ్వరరావుగారు

మద్రాసువచ్చి తలి దండ్రులతో పదిహేను రోజులపాటు ఉన్నది శారద. సినిమా కంపెనీవారు పెట్టిన పరీక్షలన్నిటిలోను కృతార్థురాలయినది



కాని, అదృష్టం ఆమెకి కలసి రాలేదు. సినిమాలో వేషం లభ్యం కాకపోయేసరికి నిరుత్సాహపడ్డది. 'ఏం చేయడమా?' అనే ఆలోచన ఆమెను ఆవరించినది.

అప్పుడు శ్రీ నాగభూషణం 'రక్తకన్నీరు' నాటకం ఆంధ్రలో పెద్ద ఎత్తున ప్రదర్శనలిచ్చే సన్నాహాలలో ఉన్నారు ఆయన శారదను చూసి తమ నాటకంలో వేషం వేయమని అడిగారు. వచ్చిన అవకాశాన్ని కాదనడ మెందుకని ఒప్పుకున్నది ఆమె ఆ నాటకం ఆంధ్రలో దాదాపు నూటపాతిక ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది దానితో కుమారి శారదకు మంచి పేరు రావడమూ, మకాం మద్రాసుకు మార్చడమూ సంభవించినవి

ఓ శుభ ముహూర్తాన ప్రఖ్యాత దర్శకులు శ్రీ ఎల్ వి ప్రసాద్‌గారిని కలుసుకున్నది శారద. అంతకుముందు ఆయన ఆమె గురించి విని ఉన్నారు. చూసి, టెస్ట్ వేయించారు టెస్ట్‌లో సెలక్ట్ అయింది ప్రసాద్‌గారి సంస్థలో పర్మినెంట్ ఆర్టిస్టుగా బుక్ అయింది తొమ్మిది మాసాలు వారి కంపెనీలో శిక్షణ పొందింది అపుడు ప్రసాద్ గారు తెలుగులో చిత్రం తీయాలనుకున్నారు. ఏ కారణాలవల్లనో అప్పట్లో అది మానుకున్నారు.

దానితో శారద ఉత్సాహం సగం చచ్చిపోయింది ఓరోజు ప్రసాద్‌గారు శారదను అన్నపూర్ణాసంస్థ అధినేతలకు రికమెండ్ చేశారు. శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు తాము తీయబోయే చిత్రంలో వేషం ఇస్తామని చెప్పారు. కాని, ఈలోగా రఘురామ్ ఫిలిమ్స్‌వారు తమ 'తండ్రులు—కొడుకులు' చిత్రంలోకి శారదను తీసుకున్నారు

శారద మొదటిసారిగా మేకప్ వేసుకుని నటించిన చిత్రం 'తండ్రులు—కొడుకులు' అయినా ఆమెకు విశేషమయిన పేరు తెచ్చిపెట్టినది—రెండవ చిత్రం 'ఇద్దరు మిత్రులు' ఆమె నటనను మెచ్చుకుంటూ అనేక లేఖలు ప్రేక్షకుల నుంచి వచ్చినవి అవి శారదకు అంతులేని ఉత్సాహ, ప్రోత్సాహాలను కలిగించినవి ఆమె హృదయాన్ని ఆనంద ప్రపుల్లం చేసినవి

కవి ఆత్రేయ 'తిరపతి' అనె నాటకం రచించి, ఆయనే స్వయంగా దర్శకత్వం వహించుతున్నారు. అందులో శారదను వేషం వేయమన్నారు ఆమె పాల్గొన్నది ప్రముఖులు చాలామంది వచ్చారు, ఆ నాటక ప్రదర్శనం తిలకించేందుకు అందులో ప్రఖ్యాత తమిళ నటులు శ్రీ శివాజీ గణేశన్ కూడ ఉన్నారు

నాటకాంతాన 'బాగా చేశావమ్మాయ్!' అంటూ అభినందించి వెళ్ళిపోయారు శివాజీ శారద ఆయన దృష్టిని ఆకర్షించడంవల్ల—ఆ తర్వాత తమిళ చిత్రరంగంలో కూడ ఆమె స్థానం సంపాధించుకో గలిగింది తులసిమాడమ్, వాళ్కై వాళ్వదర్కే, కుంకుమం, అరుణగిరినాదర్ మొదలయిన తమిళ చిత్రాలలో నటించింది తమిళ ప్రేక్షకుల నుంచి కూడ ఆమె చిత్రాల ద్వారా ప్రశంసలనందుకున్నది వారి అభిమానాన్ని చూరగొన్నది.

అటుపిమ్మట శారద ఎదురీత, ఆత్మబంధువు,

"సమపాళ్లలో సమన్వయం ..."

వర్ధమాన నటి

వాల్మీకి, మురళీకృష్ణ, తోబుట్టువులు, దాగుడుమూతలు మొదలయిన చిత్రాలెన్నిటిలోనో నటించింది ఆంధ్ర ప్రేక్షకుల విశేష ఆదరాభిమానాలు అంది పుచ్చుకున్నది చక్కని నటిగా ఇటు పరిశ్రమలోను, అటు ప్రేక్షకులలోను ఖ్యాతిని బడసినది

'మురళీకృష్ణ' చిత్రంలోను, 'దాగుడుమూతలు' చిత్రంలోను శారద చక్కని ప్రజ్ఞను కనపరిచే అవకాశమున్న పాత్రలు వాటి పోషణలో ఎంతో శ్రద్ధ తీసుకుని, ఆ పాత్రలకు న్యాయం చేకూర్చినది

ఇపుడు శారద సహాయ భూమికలు ధరించుతున్నది ముఖ్యమయిన వేషాలయినా పోషించి మెప్పించగలదు ఆ శక్తి సామర్థ్యాలు ఆమెలో ఉన్నవి కనుకనే శ్రీనిలయం పిక్చర్స్‌వారు తమ "శ్రీమతి" చిత్రంలో ఆమెకు కథానాయిక వేషం ఇచ్చారు ప్రస్తుతం ఇంకా ఆమె, చందమామా వారి "దొరికితే దొంగలు", రాజ రాజేశ్వరీ ఫిలిం కంపెనీవారి "చదువుకున్న భార్య, "రాజ్యం ప్రొడక్షన్స్‌వారి "శకుంతల" చిత్రాలలో నటించుచున్నది

గత సంవత్సరం గుంటూరులో జరిగిన ఏ ఐ సి సి మహాసభల్లో నటులు శ్రీ జగ్గయ్య రచించి, నటించిన 'రక్తతర్పణ' నాటికలో 'మూని' పాత్ర ధరించినది కుమారి శారద అక్కడి నాయకుల మెప్పుకోళ్లను కూడా పొందినది

నటనలో అనుభవంగలవారికీ, అందచందాల్లో మిన్నఅయిన వారికీ చిత్రసీమలో అగ్రస్థానం ఉంటుందంటారు ఆ సూత్రం శారదపట్ల అంత నిజం కాదేమోననిపిస్తుంది ఆలోచిస్తే అందమయిన మొహం, విశాలమయిన ఫాలభాగం, సౌందర్యం వెదజల్లే, నల్లటి సోగకళ్ళు, కొసదేలిన నాసిక, గులాబిరేకుల్లా ఉన్నితంగా ఉన్నట్లుండే పెదవులు, తీర్చిదిద్దినట్లుండే అవయవ సౌష్టవం గల శారదకు, నటనలో ప్రజ్ఞను సంతరించుకున్న శారదకు ఇవాళ పరిశ్రమలో మంచి అవకాశాలు లభించడం లేదెందుచేత? ఇది పెద్దలు ఆలోచించదగిన ప్రశ్న

తీరిక దొరికినపుడల్లా నటనలో కొత్త రీతులను సాధించేందుకు యత్నిస్తుంది పిల్లలతో ఆడుకోవడమన్నా, పుస్తకాలు పత్రికలు చదవడమన్నా, మంచి పాటలు వినడమన్నా శారద సరదాలు చూడవచ్చిన వారిని ఆదరంతో ఎలుకరించుతుంది మర్యాద చేస్తుంది ఆడంబరం, అహం లేని కొద్దిమంది తారల్లో కుమారి శారద కూడా ఉన్నది

—

కన్నడ చిత్రాలలో నటించేందుకు ఆమెకు అవకాశాలువచ్చినవిగాని, రాని భాషతో కుస్తీ ఎందుకని వాటిని నిరాకరించినది తెలుగు, తమిళ, మళయాళ, ఆంగ్ల భాషలు శారదకు తెలుసు తెలుగు చిత్రాలతోపాటు ఇపుడొక మళయాళ చిత్రంలోనూ నటించుచున్నది, ఆమె. శ్రీనిలయంవారి 'శ్రీమతి' చిత్రం కుమారి శారద భవిష్యత్తుకు చక్కటి బాట ఏరుస్తుందనడంలో సందేహం లేదు. ★

న్యూఢిల్లీ లేఖ

7 వ పేజీ తరువాయి

ఈ నాటి పార్టీలోల్లాగా పీళ్లెన్నడూ బాహాటంగా గుద్దులాడుకోలేదు

దాదాపు రెండు దశాబ్దాల క్రితం పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్ గారల మధ్య ఉండే సంబంధాలను గురించి కూడా రెండు మాటలు చెప్పుకోవచ్చును కాంగ్రెసు పార్టీకి సర్దార్‌కి పటేల్ అధిపతి, అప్పినూ! ఆ రోజుల్లో నెహ్రూ ఇంకా "కొత్త"గానే వుండేవాడు ఇంతలో శ్రీ నెహ్రూ ప్రధాని అయారు అయినా సర్దార్‌కి కేంద్రమంత్రివర్గంలో ఎక్కువ పలుకుబడి ఉంది అంతమాత్రాన వాళ్లిద్దరూ ఎన్నడూ కీచులాడుకోలేదు

యు పి రాజకీయాలకొస్తే, రఫీ వర్గానికి, గుప్తా వర్గానికి—ఆ ఇంటిమీద కాకి ఈయింటిమీద వాలనంతగా—భేదాభిప్రాయాలు ఉన్నాయి. ఇంతలో సి బి గుప్తాగారికి కామరాజ పథకంక్రింద స్వస్తి చెప్పటం ఒరిగింది అయినా శ్రీ గుప్తా, తన ఇష్టంమీదనే శ్రీమతి కృపలానీని ముఖ్యమంత్రి పదవికి ఎన్నిక చేయించారు

పంజాబ్ కథ వేరు ముఖ్యమంత్రి కైరాన్ అవినీతి చర్యలను ప్రతిఘటిస్తూ, కొందరు కాంగ్రెసువాదులే ముందుకు వచ్చారు ఇంతలో కేంద్రంలో శ్రీ నెహ్రూ మద్దతు కైరాన్‌కు లభించింది ఇందువల్ల ప్రయోజనం అంటూ ఏమీ లేకపోగా వేరొకవైపు కైరాన్ వ్యతిరేకులకు బలం కూడగట్టుకోటానికి అవకాశం వచ్చింది. చివరకు బలాబలాలను ప్రదర్శించుకొనే రెండు వర్గాలు పంజాబ్ కాంగ్రెసులో తయారయ్యాయి

మొత్తంమీద, కేంద్రంలో పరిపాలనా వైఫల్యం వల్లనే కాంగ్రెసులో ఈనాడు ఇన్ని ముఠాలు తయారయ్యాయి. కాని, ఆ రోజుల్లో నెహ్రూగారి మీద గౌరవం ఉండబట్టే—మొరార్జీగ్రూపులనీ, మీనన్ గ్రూపులనీ ఏవీ బయటికి రాలేదు కాని, ఈనాడు ఆ ముఠాలన్నీ బయటికి వచ్చాయి అందరితోబాటు నెహ్రూగారి సోదరి శ్రీమతి విజయలక్ష్మీపండిట్‌కూడా బయటికి వచ్చారు ఆమె లోక్‌సభలో చేసిన ఉపన్యాసానికి హర్షధ్వానాలు మిన్నుముట్టాయి ఆ మర్నాడు పత్రికల్లో మొదటి పేజీలనిండా శ్రీమతి విజయలక్ష్మీగారే కనిపించరు

ఆమధ్య హిందీ అల్లర్లు వచ్చినా, శ్రీమతి పండిట్ లోక్‌సభలో సైతం హిందీలోనే మాట్లాడటం మానేయలేదు అదే దృక్పథంనుంచి ఆలోచిస్తే మద్రాసులో చెలరేగిన హిందీ అల్లర్లను సరిపెట్టటానికి వెళ్ళిన ఒకే ఒక హిందీ ఉత్తరాది మనిషి శ్రీమతి ఇందిరా గాంధీ వీళ్లిద్దరి మధ్యనే ఇంతటి వైవిధ్యం ఉన్నది

మొరార్జీదేశాయ్, జగ్జీవనరాం గారలతోబాటే శ్రీమతి పండిట్ లోక్‌సభలో కూర్చుంటారు. ఒకానొక పార్టీ సభలో శ్రీమతి పండిట్ మాట్లాడుతూ, తాను గత 40 సంవత్సరాలుగా పార్టీకి సేవ చేస్తున్నామన్నారు అందుకు సమాధానంగా కొందరు పెద్దలు మాట్లాడుతూ శ్రీమతి పండిట్ తన కష్టను వెళ్లబుచ్చుకోవలసింది పార్టీతోనేగాని, లోక్‌సభతో కాదన్నారు

తనపట్ల అందరూ నిర్లక్ష్యభావం వహించి ఉన్నారని శ్రీమతి పండిట్ అనుకుంటున్నారు మూడు వందల సభ్యులలో తానూ ఒకర్తెనని ఆమె భావం. ఆమెకు అదే సరయిన స్థానం అని మరికొందరి భావం

కాని, ఈనాటి పరిస్థితులు అందరూ అనుకొనేటంత ప్రశాంతంగాలేవు శ్రీమతి పండిట్ తన తండ్రి అయిన శ్రీ మోతీలాల్ నెహ్రూ ఉదాహరణల్నే అనుసరించినట్లు కనిపిస్తుంది. ఒకప్పుడు "కౌన్సిల్ ఎంట్రీ" సమస్యమీద మహాత్మాగాంధీమీద ధ్వజం ఎత్తినది శ్రీ మోతీలాల్ నెహ్రూకదా! ఆయన మరికొన్నాళ్లకు 'స్వరాజ్' అనే పార్టీని కూడా స్థాపించారట! ఆరోజుల్లో పరిస్థితులు వేరు. పండిట్ మోతీలాల్, గాంధీగారలు ఆనాడు దేశంలోకెల్లా పెద్ద తలలు, అందరి చేత గౌరవింపబడినవారు కాని ఈనాటి విజయలక్ష్మిని, మరో వరలక్ష్మిని వాళ్లతో పోల్చటం సాహసమేనేమో!

కాంగ్రెసు పెద్ద తలలన్నీ ఎన్నడో మాయమయ్యాయి ఎటొచ్చీ, క్రమశిక్షణ పేరిట అక్కడక్కడ మాత్రం మందలింపులు కొనసాగుతున్నాయి బాహాటంగా ఎదురయే తిరుగుబాటులను అణచేందుకే ఈ మందలింపులు కూడా!

ఈనాడు కాంగ్రెసు ఈమాత్రం అయినా ఉండగలిగిందంటే కారణం ప్రజలే ఇంకా చెప్పాలంటే వోటరే! తిరుగుబాటు చేసిన వానికి అసలు నామరూపాలుండవనే భయంతో కొందరు ఆ సాహసం చేయలేదు. కాని, ఈనాడు ఆ 'అప్రథా' కూడా తొలగిపోయింది అలాంటి వాదాన్ని కేరళ ప్రయోగాత్మకంగా ప్రతిఘటించింది కాంగ్రెసు తిరుగుబాటుదారులకు కేరళలో విజయం లభించింది. అంటే భవిష్యత్తులో రానున్న తిరుగుబాటులకు కేరళ తగిన పునాదులను వేసిందన్నమాట!

కాంగ్రెసుతో బాటు ప్రభుత్వాన్ని ప్రజలలో ఐక్యతను పటిష్ఠంగా వుంచవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే గాని, మరొకరిది గాదు. ఆ బాధ్యతా నిర్వహణలో లోపం జరిగితే కాంగ్రెసు సంస్థతో బాటు దేశంకూడా చిన్నాభిన్నమై పోతుంది? ఎక్కడికి పోతుందో? ఏ గట్టున తేలుతుందో...?


—శ్రీ కృష్ణ ★

కల అభిమానంతో తమరలా భావిస్తున్నారు" అన్నది

"కాదు నా మాట అక్షరాలా నిజం నక్కూ. ఈవేళే ప్రయాణమై వెళ్ళి, బావకాళ్ళు కడుపూ పట్టుకొని తీసుకువస్తాను. ఈ గంగానమ్మను సాగనంపుతాను. అంతవరకూ నాకు మనశ్శాంతి లేదు నక్కూ, వస్తాను" అంటూ విశ్వపతిలేచి, వడి వడిగా వాలువేపు నడక సాగించాడు.

—కరుణ రసం చిప్పిల్లే ఈ సన్నివేశం చిన్ని బ్రదర్స్‌వారి "సతీ నక్కుబాయి" చిత్రంలోనిది. నక్కుబాయిగా అంజలీదేవి, విశ్వపతిగా యస్. వి రంగారావు నటించుతున్నారు యోగిగా గుమ్మడి, శ్రీ కృష్ణునిగా కాంతారావు, అత్తగారుగా సూర్య కాంతం, నక్కుబాయి ఆడబడుచు గంగమ్మగా గిరిజ, ఆమె భర్తగా రేలంగి ఈ చిత్రంలో పాల్గొం టున్నారు.

ఈచిత్రానికి ఉగాదిరోజున ఉదయం 9—30 గం లకు వీనస్ స్టూడియోలో ప్రారంభం జరి గింది ముహూర్తపు షాట్‌లో నక్కుబాయి పాత్ర ధారిణి శ్రీమతి అంజలీదేవి నటించారు. శ్రీ కాకర్ల



'దేవత'లో పద్మనాభం.

వెంకటేశ్వరరావు (వాణీ ఫిలిమ్స్), కెమెరా స్విచ్ ఆన్ చేయగా, వేదాంతం రాఘవయ్య క్లాప్ కొట్టారు. ఇందులో నటించుతున్న ముఖ్య నటీ నటులంతా ప్రారంభానికి హాజరయినారు.

సముద్రాల రాఘవాచార్య రచన చేసిన ఈ చిత్రానికి ఆదినారాయణరావు సంగీతం సమకూర్చు తున్నారు. ఇంతవరకు నాలుగు పాటలు రికార్డు చేశారు. వాటిలో రెండు చిత్రీకరించారు కూడ నృత్యాలు : వెంపటి సత్యం, కళ వాలి, కెమెరా కమల్ ఘోష్, దర్శకత్వం వేదాంతం రాఘవయ్య నిర్మాత : పి చిన్నారావు.

పరమానందయ్య శిష్యులు

శ్రీదేవి ప్రొడక్షన్స్‌వారి 'పరమానందయ్యశిష్యులు' చిత్రం ఏప్రిల్ నెలాఖరునుంచి సెట్స్‌కు వెళ్ల నున్నది. ఇంతవరకు యస్. టి రామారావు, నాగయ్య, ముక్కామల, పద్మనాభం, చలం, కె. ఆర్. విజయ, ఎల్. విజయలక్ష్మి, ఎన్నుకోబడినారు. శివునిగా కె. సత్యనారాయణ గెస్ట్ ఆర్టిస్ట్‌గా నటించుతారు. రచన : సదాశివబ్రహ్మం, సంగీతం :

చిత్రలహరి

48 వ పేజీ తరువాయి

ఘంటసాల, నృత్యాలు : వెంపటి సత్యం, ఆర్ట్ : వాలి, దర్శకత్వం : సి. పుల్లయ్య నిర్వహించే ఈ చిత్రానికి నిర్మాత : తోట సుబ్బారావు.

వాసవీ ఫిలిమ్స్

శివభక్తుడైన తిన్నడికథని ఆధారం చేసుకొని వాసవి ఫిలిమ్స్ వారు చిత్రం నిర్మించే యోచ నలో ఉన్నారు పాలగుమ్మి పద్మరాజు ఈ చిత్ర కథ, సంభాషణలు రూపొందించారు. ఇంతవరకు రెండు గీతాలు వ్రాశారు సంగీత దర్శకుడు పెండ్యాల వాటికి వరుసలు వేస్తున్నారు. శ్రీ జి రామినీడు దర్శకత్వం వహించుతున్న ఈ చిత్రానికి నిర్మాత కె. వెంకటేశ్వరరావు నటీ నటుల ఎన్నిక పూర్తి చేసుకొని మే నెలనుంచి సెట్స్‌కు వెళ్లగలరని తెలు స్తున్నది.


—మోహన్ కుమార్ ★

పెప్సోడెంట్ యొక్క ఇరియమ్ ప్లస్

మీ పళ్లను శుభ్రపరచి
మెరిసేలా తెల్లగా చేస్తుంది




ఎలాగో చూడండి : పెప్సోడెంట్‌లో మాత్రమే అద్భుతమైన నురుగును యిచ్చే శాస్త్రపద్ధతిలో తయారైన ఇరియమ్ ప్లస్ చేర్చబడినది. ఈ అద్భుతమైన నురుగు సమృద్ధిగా కలిగి మీ నోటిలో అన్ని మూలలకు చేరి పళ్లను శుభ్రముగా, చల్లగా, పెప్పర్‌మింట్ రుచితో ఉంచుతుంది. అంతేకాదు, మీ పళ్లను మెరిసేలా తెల్లగా చేయుటకు ఇరియమ్ ప్లస్‌కు తెల్లదనమునిచ్చే ప్రత్యేకమైన శక్తికూడ ఉంది.



హిందూస్తాన్ లీవర్
లిమిటెడ్ వారి
ఒక విశిష్టమైన తయారు

భారీయెత్తున దేశరక్షణకు
ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి అవసరం




రైల్వేలు ఉత్కృష్ట జాతీయ
వ్యవస్థగా విలసిల్లుతున్నవి;
ఇక ముందు కూడా
అట్లే విలసిల్ల గలవు.

—జవహర్‌లాల్ నెహ్రూ



3,000 కోట్ల రూపాయలను మించిన మూలధనంతో, సాలీనా 630 కోట్ల రూపాయలకు పైబడిన రాబడితో, భారత రైల్వేలు దేశం యొక్క జాతీయం చేయబడిన పెద్ద వ్యవస్థగా ఉంటూ, 12 లక్షల 70 వేల మంది స్త్రీ పురుషులకు ఉపాధి చూపుతున్నవి.

57,000 కిలో మీటర్ల మేర దేశంలో నలుమూలలా వ్యాపించి, అవి, ప్రపంచంలో ఒకే యాజమాన్యం క్రిందగల పెద్ద రైలు రవాణా వ్యవస్థలలో రెండవ స్థానం ఆక్రమించుకొని ఉన్నవి. అల్లి బిల్లిగా అల్లుకొన్న బ్రహ్మాండమైన ఈ రైలు మార్గాలపై ప్రతిదినం 50 లక్షల మంది ప్రయాణీకులు ప్రయాణం చేస్తున్నారు, దినుసైన 5 లక్షల మెట్రిక్ టన్నుల వరకు రవాణా అవుతున్నది. ఇతోధిక సౌభాగ్యవంతమైన భావి భారత దేశానికి అభిముఖంగా సాగే మన యాత్రలో, దేశం యొక్క జీవనాడులైన భారత రైల్వేలు అగ్రగాములుగా ఉన్నవి




[జాతికి 112 సంవత్సరాల సేవ]

భారత రైల్వేలు

వ్యక్తులను సేవించి,
జాతి నిర్మాణం చేస్తున్నవి.

IRF a.J TEL.65



ఆధునిక వైద్య రసాయనాలతోబాటు
వేప రసాన్నికూడా
కలిగిన ఒకేఒక టూత్ పేస్టు!

ఇందువల్ల మీ నోరు ఎప్పుడూ తాజాగా వుంటుంది; చిగుళ్లు ఎల్లవేళలా ఆరోగ్యకరంగా వుంటాయి; దంతాలూ తెల్లగా కాంతివంతంగా మెరుస్తాయి;
'నీమ్' ఉపయోగిస్తే, దంతక్షయం నివారింప బడుతుంది. ఎలాంటి క్రిములూ చేరవు! దుర్వాసనకు తావు వుండదు!!

నీమ్ టూత్ పేస్ట్

ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్

CNC-1-TEL

'ఆంధ్రసచిత్ర వారపత్రిక'లో ప్రచురణకు ఇండియన్ ఇంక్ తో వేసిన కార్టూనులు మాత్రమే పంపాలి. సాధారణంగా 4" × 2", 4" × 4" చిత్రాలు పత్రికలో పడుతూ ఉంటాయి. సం॥

పుస్తకములు

5 పుస్తకముల పెట్టె రు. 3–50.

(1) కొక్కోకశాస్త్రం (2) సుహాగ్రాత్ (3) చుంబన పద్ధతులు, (4) 84 ఆసనములు, (5) రహస్యఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/–. పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.


SULEKHA BOOK DEPOT
(55-APW) Beat No. 13, ALIGARH

పాదాలలో ఆనెలు

పాదాలలో ఆనెలు, కండలుపెరిగి, వేళ్ళుపాతుకుపోయి పాదములు నేలపై బెట్టలేక రాళ్ళుతగిలిన త్రుళ్లిపడు వారు పైపూతగావాడిన వేళ్లతోసహా మాయంచేయగల సంజీవి. వెల పోస్టు ఖర్చులతో రు. 5–50న.పై.

కొక్కోకము చిత్రపటములు గలది.	రు. 1–50
దాంపత్య రహస్యములు ...	రు. 3–00
తెలుగు హిందీ స్వయంశిక్ష	రు. 4–50
తెలుగు–ఆంగ్ల భాషాబోధిని	రు. 5–00

పోస్టు ఖర్చులు ప్రత్యేకము.
ప్రభ అండ్ కో.
3, మలయపెరుమాళ్ వీధి, మద్రాసు–1.



అన్నిచోట్ల దొరకును

(ఓరియంటల్ కాస్మెటిక్సు ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు)

ited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6&7 Thambuchetty Stree
Madras-1. Phone: 29766 & 23713. Chief Editor S. Sambhu Prasad.



"సింగపూర్ సి. ఐ. డి." లో బి. సరోజాదేవి.

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.